RNI/APTEL2017/77041

# HUMAN RIGHTS
## MAGAZINE

## MANAVAHAKKULA PARIRAKSHANA

సంపుటి : 7 సంచిక : 12 డిసెంబర్ 2024 ఎడిటర్ : తాళ్ళూరి ప్రసన్న కుమార్ పేజీలు 40 వెల : 10/-

HUMAN RIGHTS PROTECTION COUNCIL OF INDIA


HUMAN RIGHTS



LIFE BOOK OF WORLD RECORDS

# హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

శుభాకాంక్షలు



ఆంధ్రరాష్ట్ర ప్రజల అభ్యున్నతిని కాంక్షించి ప్రజలకు మేలు చేయాలన్న కోరికతో రాష్ట్ర ప్రజల కొరకు వారి వారి హృదయాలలో చోటు సంపాదించి, ప్రజల మన్ననలు పొంది నూతనంగా రాష్ట్ర రాజకీయాలలో ప్రజల బాధలను తెలుసుకుని ప్రజలతో మమేకమై ప్రజల మనిషిగా గుర్తింపు పొంది, ఆంధ్రరాష్ట్ర **డిప్యూటీ సి.ఎం.** పదవీ చేపట్టి ఆంధ్ర ప్రజల అభిమాన నటుడు, అభిమాన నాయకులు

**శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్** గార్కి

క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**తాళ్లూరి ప్రసన్న కుమార్,** నేషనల్ చైర్మన్

హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మరియు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు

హ్యూమన్ రైట్స్ మానవ హక్కుల పరిరక్షణ (మాసపత్రిక)



గత 8 సం.రాలుగా మా సంస్థను, మా పత్రికను ఎంతో అభిమానించి ఆదరిస్తూ మాకు సహకరిస్తున్న మా శ్రేయోభిలాషులకు, స్నేహితులకు అభిమానులకు మా ప్రియ పాఠకులకు ఇవే

మా క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు

హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా
హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్
హ్యూమన్ రైట్స్ మానవహక్కుల సంరక్షణ (మాసపత్రిక)
A.P. & T.S. సభ్యులు

**తాళ్లూరి ప్రసన్న కుమార్,** నేషనల్ చైర్మన్
హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మరియు
హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు
హ్యూమన్ రైట్స్ మానవ హక్కుల పరిరక్షణ (మాసపత్రిక)




# హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

శుభాకాంక్షలు




ఆంధ్ర రాష్ట్ర ప్రజల మన్ననలు పొంది, ప్రజల నాయకునిగా గుర్తింపు పొంది నిత్యము ప్రజలలో మమేకమై, రాష్ట్ర ప్రజా ప్రయోజనాలను కాపాడుటకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల కష్టాలను తెలుసుకొనుటకు పాదయాత్ర చేసి ఆంధ్రరాష్ట్ర ప్రజల అభిమాన నాయకునిగా గుర్తింపు పొంది ఆంధ్రరాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన **శ్రీ నారా లోకేష్** గార్కి


క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు

www.hrpcotindia.org

# ప్రైవేటు ఆస్తులన్నింటిపై ప్రభుత్వానికి హక్కు లేదు..?

**హ్యూమన్ రైట్స్,ఢిల్లీ,కాకినాడ,2024 :** ప్రభుత్వం ప్రైవేటు ఆస్తుల్ని స్వాధీనం చేసుకునే విషయంలో సుప్రీంకోర్టు చరిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది. ప్రైవేటు యాజమాన్యంలో ఉన్న అన్ని ఆస్తులనూ ఉమ్మడి ప్రయోజనం కోసం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవడానికి వీల్లేదని తేల్చిచెప్పింది.సుప్రీంకోర్టు.ప్రైవేటు ఆస్తులన్నింటిపై ప్రభుత్వానికి హక్కులేదు. సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఉమ్మడి ప్రయోజనాల కోసమంటూ స్వాధీనం చేసుకోవడానికి వీల్లేదు. 8:1మెజార్టీతో తీర్పు ఇచ్చిన ధర్మాసనం. వ్యతిరేక తీర్పు ఇచ్చిన జస్టిస్ ధులియా. రాజ్యాంగం ఆర్టికల్ 39ని వివరించడంలో గత న్యాయమూర్తులు విఫలం అయ్యారు. 1977 నాటి కేసులో జస్టిస్ అయ్యర్ వ్యాఖ్యానం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం: సిజేఐ.

ప్రభుత్వ ప్రైవేటు ఆస్తుల్ని స్వాధీనం చేసుకునే విషయంలో సుప్రీంకోర్టు చరిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది. ప్రైవేటు యాజమాన్యంలో ఉన్న అన్ని ఆస్తులనూ ఉమ్మడి ప్రయోజనం కోసం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 8:1 మెజారిటీతో ఈ మేరకు తీర్పు ఇచ్చింది. గతంలో దేశంలో సర్వం ప్రభుత్వం కింద ఉండాలనే ఆర్థిక పిడివాదాలు ఉండేవని ధర్మాసనం పేర్కొంది. కానీ,దేశ ఆర్థిక వ్యవస్థ చాలా పరివర్తన చెందిందని ఆ తరహా సిద్ధాంతం ఇప్పటి కాలానికి సరిపోదని వ్యాఖ్యానించింది. 1977లో రంగనాథరెడ్డి వర్సెస్ కర్ణాటక కేసులో ఆర్టికల్ 39(బి) ప్రకారం ప్రైవేటు యాజమాన్యంలోని ఆస్తులన్నీ సామాజిక ఆస్తుల కింద సేకరించే అధికారం ప్రభుత్వాలకు లేదంటూ 4:3 మెజారిటీతో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. అయితే నాటి ధర్మాసనంలో సభ్యుడైన జస్టిస్ వీఆర్ కృష్ణ అయ్యర్ మాత్రం వ్యతిరేక తీర్పు ఇచ్చారు. ప్రభుత్వ,ప్రైవేటు ఆస్తులన్నింటినీ ప్రజల సంక్షేమం,ప్రయోజనాల కోసం స్వాధీనం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని చెప్పారు. అయితే 1982,1997ల్లో సంజీవ్ కోక్, మఫత్‌లాల్ ఇండస్ట్రీస్ కేసులను విచారించిన సుప్రీం రాజ్యాంగ ధర్మాసనాలు జస్టిస్ అయ్యర్ అభిప్రాయాలపై ఆధారపడి తీర్పులు ఇచ్చాయి. ఈ నేపథ్యంలో అన్ని ప్రైవేటు ఆస్తులను ఉమ్మడి ప్రయోజనాల కోసం స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంటుందా..? అనే అంశంపై 9 మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది. తాజా ధర్మాసనంలో సిజేఐ జస్టిస్ చంద్రచూడ్‌తో పాటు న్యాయమూర్తులు హృషికేశ్‌రాయ్,బీవీ నాగరత్న,సుధాన్షు ధులియా, జేబీ పార్థీవాలా, మనోజ్‌మిశ్రా,రాజేశ్ బిందాల్, సతీష్‌చంద్ర శర్మ,ఏజీమాన్‌హలు ఉన్నారు. జస్టిస్ సుధాన్షు ధులియా మాత్రం ఈ తీర్పును వ్యతిరేకించారు. జస్టిస్ బీవీ నాగరత్న మెజారిటీ సభ్యుల తీర్పును పాక్షికంగా వ్యతిరేకించారు. అదే సమయంలో జస్టిస్ కృష్ణ అయ్యర్‌పై సీజేఐ చేసిన వ్యాఖ్యల పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. జస్టిస్ ధులియా కూడా సీజేఐ వ్యాఖ్యాలు సరికాదని చెప్పారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(బి) ప్రకారం ..ప్రైవేటు వ్యక్తుల ఆస్తులను సమాజ వనరులుగా పరిగణించవచ్చా..? అన్న కీలక కేసుపై కొద్ది నెలల క్రితం సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఏ ప్రైవేటు ఆస్తి సమాజ వనరు కాదు. అన్ని ప్రైవేటు ఆస్తులూ సమాజ వనరులే. ఈ రెండూ విధానాలూ పరస్పరం భిన్నమైనవి. వీటిపై ప్రస్తుత పరిస్థితులు, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమకాలీన వ్యాఖ్యానం చేయాల్సిన అవసరం ఉంది అని అభిప్రాయపడింది. 1950ల్లో భారతదేశాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు వ్యాఖ్యానం చేయకూడదు. అప్పుడు ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటు జరుగుతుంది. ఇప్పుడు ప్రభుత్వ పెట్టుబడులను ఉపసంహరిస్తున్నారు. ప్రైవేటు పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఈ మార్పులకు అనుగుణంగా న్యాయస్థానం వ్యాఖ్యలు ఉండాలి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలి. అని ధర్మాసనం పేర్కొంది. తాజాగా ఈ వ్యాఖ్యలను పునరద్ఘాటిస్తూ తీర్పు వెలువరించింది. ఈ కేసు ఆర్టికల్ 31(సి)కి సంబంధించినదని ప్రభుత్వ విధానాల అమలు కోసం చేసే చట్టాలకు ఇది రక్షణ కల్పిస్తుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఆర్టికల్ 31(సి) రక్షణ పరిధిలోకి ఆర్టికల్39(బి) నిర్దేశిస్తోంది. అయితే ఆర్టికల్39(బి)లో పేర్కొన్నట్లుగా సామాజిక ఆస్తులంటే ప్రైవేటు యాజమాన్యంలోనివి కూడానా..? అంటే సిద్ధాంతపరంగా అవుననే సమాధానమే వస్తుందని సీజేఐ పేర్కొన్నారు.కానీ ఈ విషయాన్ని వివరించడంలో జస్టిస్ అయ్యర్ విఫలమయ్యారు. ప్రైవేటు ఆస్తులపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని చెప్పే మొండి ఆర్థిక సిద్ధాంతమే రాజ్యాంగ బద్ధ ప్రభుత్వానికి ఆధారమని జస్టిస్ కృష్ణ అయ్యర్ పేర్కొనడం సరికాదని జస్టిస్ చంద్రచూడ్ చెప్పారు. ఆయన సిద్ధాంతం రాజ్యాంగ విశాల స్ఫూర్తికి విరుద్ధం హానికరమని వ్యాఖ్యానించారు. వ్యక్తులకు చెందిన ప్రతి ఆస్తిని సామాజిక ఆస్తిగా పరిగణించకూడదని..ప్రజప్రయోజనాలకు అవసరమైన దాన్ని మాత్రమే సేకరించాలని స్పష్టం చేశారు. ఆర్టికల్ 39(బి)ని పరిస్థితులకు అనుగుణంగా వినియోగించుకోవాలన్నారు. తమ ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడాన్ని సవాలు చేస్తూ మహారాష్ట్రకు చెందిన ప్రాపర్టీస్ ఓనర్స్ అసోసియేషన్(పిఓఏ) 1992లో పిటిషన్ దాఖలు చేసింది. సీజేఐ వ్యాఖ్యలు అవాంఛనీయం...! : ప్రైవేటు ఆస్తుల విషయంలో సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం తీర్పుతో జస్టిస్ బీవీ నాగరత్న పాక్షికంగా విభేదించారు.అయితే జస్టిస్ అయ్యర్‌పై సీజేఐ వ్యాఖ్యలు సరికాదన్నారు. ఈ మేరకు ఆమె విడిగా రాసిన 130 పేజీల తీర్పులో పలు వ్యాఖ్యలు చేశారు. నాటి 1977లో పరిస్థితులకు అనుగుణంగా జస్టిస్ అయ్యర్ ప్రభుత్వ విధానాలకు విస్తృత ప్రాధాన్యమిచ్చి, ప్రైవేటు ఆస్తుల సేకరణపై ప్రభుత్వానికి హక్కు ఉంటుందని తీర్పు ఇచ్చారని గుర్తు చేశారు. ఆయన మానవతావాది అని, క్రిమినల్ జస్టిస్‌లో చేపట్టిన సంస్కరణలు ఎనలేనివని తెలిపారు. బెయిల్ అనేది నిబంధన.జైలు అనేది మినహాయింపు అనేది జస్టిస్ అయ్యర్ చేసిన వ్యాఖ్య అని దాన్ని ఇప్పటికీ సుప్రీంకోర్టు జడ్జిలు అనుసరిస్తున్నారని గుర్తు చేశారు. ఆయన ఆర్థిక సిద్ధాంతం రాజ్యాంగ విశాల స్ఫూర్తికి హానికరమన్న సీజేఐ వ్యాఖ్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలు 1991 నుంచి మారినంత మాత్రాన అంతకుముందున్న సుప్రీం జడ్జిలు రాజ్యాంగ స్ఫూర్తికి హాని కలిగించారని నిందించడం సరికాదని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు.




**శ్రీ వి. డేవిడ్ కళ్యాణ్ రాజ్**

డిస్ట్రిక్ట్ చైర్మన్, వైఎస్ఆర్ కడప

అన్నమయ్య జిల్లా, ఆం.ప్ర.

హెచ్.ఆర్.పి.సి.ఐ.

ఎడిటోరియల్....

## రాజకీయ ముసుగులో పిల్లలు భవిష్యత్ అంధకారం

# అధికారులకు చేతకాకపోతే హాస్టల్స్ మూసేయండి..!

రాజకీయ ముసుగులో పిల్లల భవిష్యత్ అంధకారంగా మారపోతుంది. కారణం నేటి ప్రభుత్వ పెద్దల దృష్టికి,అధికారుల దృష్టికి ఈ సమాచారంను వెళ్ళనీయడం లేదు. హాస్టల్స్‌లో పిల్లల పరిస్థితి బహుభయంకరంగా మారి పోయింది. సరైన ఆహారం పెట్టడం లేదు. ఆడపిల్లలకైతే నెలసరి వచ్చిన వారికి కనీస సదుపాయాలు కల్పించకపోగా వాటిని అమ్ముకుంటున్నారు. హాస్టల్స్‌లో అనేక మంది బాలికలు చనిపోతున్నారు. వందలాదిమంది అనారోగ్యం పాలౌతున్నారు. దీనిని అరికట్టే నాదుడు ఈ తెలుగు రాష్ట్రాలలో లేరు. ఈ విషయాలు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు హాస్టల్స్‌లో పిల్లల పరిస్థితిని చూడడానికి వెళ్ళినప్పుడు భయంకర మైన నిజాలు భయటపడ్డాయి. చాలా దారుణంగా పిల్లలను కొట్టడం,భయభ్రాంతులను చేయడం.తల్లితండ్రులు వస్తే కనీసం వారితో 10 నిమిషాలు మాట్లాడే పరిస్థితిని గాని వారిని కనీసం ముద్దు పెట్టుకోవడానికి, కౌగిలించుకోవడానికి కూడా సమయం ఇవ్వకుండా పంపించేయడం.పురుగుల అన్నం పెడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన మెను ఏనాడు అమలు చేయకపోవడం, బాత్‌రూంలు శుభ్రంగా ఉంచకపోవడం,వాటిని పిల్లలతో కడిగించడం,కొట్టడం ఇదెక్కడి నరకం...? ఇందు కోసమా ప్రభుత్వాలు పిల్లలను హాస్టల్స్‌లో చేర్చుకోవడం.చదువుకోవడానికి అవకాశం లేకనే కదా పేదరికంలో ఉండి చదువుకోవాలని హాస్టల్స్ చేరుతున్నారు. ఇంటి దగ్గర పేదరికం. హాస్టల్స్‌లో నరకం ఇది ఏమి న్యాయం. ఇలాగేనా పిల్లలకు చదువు చెప్పడం. పెట్టింది తినడం,నోరుమూసుకుని ఉండడం తప్ప గత్యంతరం లేని పరిస్థితిలో మన తెలుగు రాష్ట్రలలో హాస్టల్లోఉన్న బాలబాలికల దుస్థితి. దీనికి కారణం రాజకీయ నాయకులే. వీళ్ళు తప్పును తప్పుగా పరిగణించకుండా చూడకుండా దానిని సరిచేయాల్సింది పోయి సర్ది చెప్పి పంపిస్తే ఇక పిల్లల భవిష్యత్ అంధకారం కాకపోతే మరి ఏమిటి..? ఇలా ఎందుకు జరుగుతుంది..? పదవులు తీసుకున్న వారు తమ రాజకీయ మనుగడ దెబ్బతింటుందని ఈ ఆకృత్యాలను కప్పిపుచ్చుతున్నారు. ఈ విషయాలు బయటకు వస్తే పదవులు తీసుకుని బాధ్యతను విస్మరిస్తున్నారని ప్రభుత్వ పెద్దలు గుర్తిస్తారని వీటిని కనుమరుగు చేస్తున్నారు. ఇదంతా డిప్యూటీ సి.ఎం.పవన్ కళ్యాణ్ హెచ్చరించిన తరువాత కూడా హాస్టల్స్ నిర్వహిస్తున్న వారిలో మార్పు రాలేదు అంటే అవినీతి ఎంత ఎలా వేళ్ళూతన్నుకున్నాయో అర్థం అవుతుంది. ఇదంతా ఎక్కడ జరుగుతుంది అనుకుంటున్నారా...?ఎస్.సి.,ఎస్.టి,.బి.సి., వికలాంగుల హాస్టల్స్‌ల్లో ఈ బాగోతం అంతా జరుగుతుంది. పిల్లల పరిస్థితి అధ్వానంగా ఉంది. పట్టించుకునే వారు లేరు. ప్రభుత్వ నియంత్రణ లేదు. ఏ అధికారిలో నిజాయితీ లేదు. ఇక విజిలెన్స్, రెవెన్యూ అధికారులు మత్తు నిద్రపోతున్నారు. పేరుకు అధికారులే కానీ ప్రతీ నెల వారికి రావలసిన లంచం ఇస్తే దేనినైనా మాఫీ చేసేస్తారు. ఎవరినైనా వదిలేస్తారు..! వీరికి రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి. వీటికా పలుకుబడిని ఉపయోగించడం..? ప్రశ్నించినవారి నోళ్ళు మూసేయడం లేదా కేసులు పెట్టిస్తామని బెదిరించడం.. ఇదేనా..? న్యాయం...?ఇదేనా స్వచ్ఛమైన పరిపాలన...? మన పిల్లలైతే ఒక్కటి. పరాయి పిల్లలు అయితే ఒకటా..? ఇది మన తెలుగు రాష్ట్రాల హాస్టల్‌ల దుస్థితి. ఆంధ్రప్రదేశ్‌లో నైతే మరీ దారుణం పిల్లలు చనిపోతున్న పట్టించుకోరు, పిల్లలకు ఇన్‌ఫెక్షన్ వచ్చిందన్న పట్టించుకోరు,ప్రశ్నిస్తే మా హాస్టల్‌ల్లో ఏ పిల్ల అయినా చనిపోయిందా..? చనిపోయిన తరువాత రండి అని అక్కడ ఉన్న స్టాఫ్ రౌడియిజం చేస్తున్నారు. అంటే పిల్లలు చనిపోయేవరకు పట్టించుకోకూడదా..?చనిపోయిన పిల్లలను తిరిగి బ్రతికించగలరా..?ఎంత భరితెగించి ఉద్యోగాలు చేస్తున్నారు..? వీరి ధైర్యం ఎవరు..? రాజకీయ నాయకులు,అధికారులు కాక మరి ఎవరు..? ఎవర్ని మనం ప్రశ్నించాలి..? మరి వీరిని ఎవరు ఆరికడతారు...?ఎవరు ప్రశ్నిస్తారు...? వీరిపై ఎవరు చర్యలు తీసుకుంటారు..? ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరవాలి..ప్రభుత్వ పెద్దలు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రతీ హాస్టల్‌పై నిత్యము మోనటరింగ్ చేసే విధంగా ఒక విజిలెన్సు కమిటిని ప్రభుత్వం వెంటనే నియమించాలి. తప్పు చేసినవారిని, తమ బాధ్యతను సరిగా నిర్వర్తించని వారిని వెంటనే ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలి. ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటే మిగిలినవారు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తారు. నేటి బాలలే రేపటి పౌరులు పేరుకు అనడం కాదు. వారి భవిష్యత్ అంధకారం కాకుండా చూచినప్పుడు ఆ పేరు సార్థకం అవుతుంది.



**తాళ్ళూరి ప్రసన్నకుమార్**
నేషనల్ చైర్మన్
హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్
కౌన్సిల్ ఆఫ్ ఇండియా
ఎడిటర్ & పబ్లిషర్

# వీలునామా అంటే ఏమిటి..?
## ఆస్తిలో ఆడపిల్లకు హక్కు ఉంటుందా...!

**హ్యూమన్ రైట్స్,డిశంబర్,కాకినాడ,2024:** –వీలునామా అనగా ఒక వ్యక్తి తన తదనంతరం తన ఆస్తిపాస్తుల బదిలీ విషయాలకు సంబంధించి చేసే చట్టపరమైన పత్రము. భవిష్యత్ జీవితం సాఫీగా సాగాలనే ఉద్యేశ్యంతో ప్రతీ ఒక్కరు తాము సంపాదించిన దాంట్లో కొంత దాచుకుంటారు. అలా దాచుకున్న మొత్తాన్ని స్తిరాస్థీ,చరాస్తీ రూపంలో కొంత మొత్తాన్ని జాగ్రత్తపరచడం మనం చూస్తుంటాం. అయితే అలా దాచుకున్న మొత్తాన్ని లేదా ఆస్తులను తమ తదనంతరం తమ కిష్టమైన వారికి చెందేలా తమ అభిప్రాయాన్ని రాసి భద్రపరచుకునే సాధనమే వీలునామా. దీనిని రిజిస్ట్రారు కార్యాలయములో నమోదు చేయవలసిన అవసరం లేదు. నమోదు చేసిన స్టాంపు పన్ను లేదు. దీనిని రహస్యంగా వుంచి నమోదుచేయాలనుకున్నప్పుడు మూతపెట్టిన కవరులో వుంచి నమోదు చేయవచ్చు. వ్రాసే వ్యక్తులు యుక్త వయస్సు (మెజారిటీ తీరిన) వారై వుండాలి. వారి మానసిక స్థితి సరిగా వుండాలి. వీలునామా రాయడానికి తెల్లకాగితం వాడితే సరిపోతుంది. ఇద్దరు సాక్షులు సంతకం చేయాలి. వీలునామా ప్రతి పేజీపై వ్రాయించే వ్యక్తి సంతకం చేయాలి. 2005 హిందూ వారసత్వ సవరణ చట్టం 56 చట్టంలోని లోసుగులు తొలగించి పూర్వీకుల ఆస్తిలో కూడ మగవారితో సమానంగా పుట్టుకతోనే కోపార్సినరి హక్కు కల్పించింది. ఏవిధంగా కుమారునికి హక్కులు వస్తాయో,అదే విధంగా ఆడపిల్లలకి కూడ హక్కులు వస్తాయని నిస్పష్టంగా పేర్కొంది. హక్కులతోపాటు బాధ్యతలు కూడ వుంటాయని చెప్పింది. అలాగే వ్యవసాయ భూములలో కూడ హక్కులు యిచ్చింది. పుట్టినింటి నివాస గృహంలో తన వాటా తన యిష్టప్రకారం తీసుకోవచ్చని కూడ హక్కు యిచ్చింది. ఈ చట్ట ప్రకారం ఏ హక్కులు ఆడపిల్లకి వచ్చేయో,ఆ హక్కులు ఆమెకి సంపూర్ణహక్కు అని వీలునామా ద్వారా తన ఆస్తిని వేరొకరికి యివ్వడానికి లేక అమ్ముకోవడానికి గాని ఆమెకి పూర్తి హక్కులు వున్నాయని ఉద్ఘాటించింది. ఇంతకు ముందు ఒక్క స్త్రీ ధనం మీద అంటే వివాహ సమయంలో పుట్టింటి అత్తింటి వారు బహుమతిగా యిచ్చే వస్తువులు కొద్దిపాటి ఆస్తుల మీద హక్కు కలిగిన ఆడపిల్ల ఈనాడు అటు పూర్వీకుల ఆస్తీలో సోదరులతో సమానమైన కోపార్సినది హక్కు,ఇటు తండ్రి వాటాలో లేక స్వార్జితంలో వీలునామా లేని ఎడల సమాన వాటా పొందే హక్కు పొందింది. ఈ వచ్చిన ఆస్తిహక్కు ఆ ఆడపిల్ల సర్వతోముఖాభివృద్ధికి సాధికారతకి తోడ్పడుతుందని ఆశిద్ధాం.



**వి. సుబ్రహ్మణ్యం**
నేషనల్ వైస్ చైర్మన్
అడ్మిన్

# న్యాయదేవతకు కళ్ళు వచ్చాయ్..ఎలా..? ఎందుకు...?

**హ్యూమన్ రైట్స్,కాకినాడ,డిశంబర్,2024 :–** న్యాయదేవత కళ్లకు గంతలు తొలగాయ్. అవును మీరు చదువుతుంది నిజమే. ఇన్నాళ్లూ భారతదేశంలో న్యాయదేవత విగ్రహం కళ్లకు గంతలు ఉండేవి. ఇకపై న్యాయదేవత కళ్లకు గంతలు ఉండకూడదని దేశ అత్యున్నత ధర్మాసనమైన సుప్రీం కోర్టు నిర్ణయించింది. ఆ నిర్ణయానికి అనుగుణంగా..సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ఆదేశాలతో సుప్రీంకోర్టులో కొత్తగా న్యాయదేవత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అత్యున్నత ధర్మాసనంలో ఏర్పాటు చేసిన న్యాయదేవత విగ్రహం కళ్లకు గంతలు లేకపోవడంతో ఈ అంశం వార్తల్లో నిలిచింది. అంతేకాదు. ఇన్నాళ్ళూ న్యాయదేవత రెండు చేతుల్లో కుడి చేతిలో న్యాయానికి ప్రతిబింబంగా నిలిచే త్రాసు, ఎడమ చేతిలో ఖడ్గం ఉండేవి. సుప్రీంకోర్టులో కొత్తగా ఏర్పాటు చేసిన న్యాయదేవత విగ్రహం ఎడమచేతిలో ఖడ్గానికి బదులుగా రాజ్యాంగం ఉండటం గమనార్హం. సుప్రీంకోర్టులోని జడ్జిల లైబ్రరీలో ఈ విగ్రహాన్ని ఉంచారు. న్యాయం గుడ్డిది కాదని చట్టానికి కళ్ళున్నాయని బలమైన సంకేతమిచ్చే ఉద్దేశంతోనే న్యాయదేవత విగ్రహంలో సుప్రీంకోర్టు ఈ మార్పులు చేర్పులు చేసింది. అయితే ఇన్నాళ్ళూ న్యాయదేవత విగ్రహం కళ్లకు గంతలు కట్టడం చేతిలో ఖడ్గం ఉంచడం వెనక కారణం లేకపోలేదు. చట్టం ముందు అందరూ సమానమే. న్యాయస్థానం డబ్బు,అధికారం..ఇతర హోదాను చూడదు. అనే సందేశమిచ్చేందుకే న్యాయదేవత విగ్రహం కళ్లకు గంతలు కడతారు. ఇక చేతిలో ఉంచే ఖడ్గం విషయానికొస్తే అన్యాయాన్ని న్యాయదేవత చీల్చిచెండాడుతుందని సంకేతం ఇచ్చేందుకు ఇలా న్యాయదేవత విగ్రహం చేతిలో ఖడ్గాన్ని ఉంచారు. ఇంత గొప్ప అర్థం ఉన్నప్పుడు మరి న్యాయదేవత విగ్రహంలో మార్పులు ఎందుకు చేశారనే సందేహం కలగడం సహజం. బ్రిటీష్ ఛాయల నుంచి భారతదేశ న్యాయ వ్యవస్థ బయటపడాలనే ఉద్దేశ్యంతో పాటు చట్టం గుడ్డిది కాదని, రెండు కళ్ళు తెరిచి అందరినీ సమానంగానే చూస్తుందని చాటి చెప్పే ఉద్ధేశ్యంతో జస్టిస్ చంద్రచూడ్ ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయించినట్టు సమాచారం.

**శ్రీ పి. ఆంజనేయులు**
రీజనల్ చైర్మన్
పబ్లిక్ రిలేషన్స్ సెల్
ఎ.పి. & టి.ఎస్.



# మానవ హక్కులు అంటే ఏమిటి..?

పుట్టిన ప్రతి మనిషి, ప్రతి జీవీ కూడా పుట్టుకతో కొన్ని హక్కులను కలిగి ఉంటాడు. ఆ హక్కులను ఎవరూ కూడా ఉల్లంఘించ వీలు లేదు. కానీ,చాల సంవత్సరాల పాటు , మనిషికి, మనిషి బానిసగా బ్రతుకుతూ వచ్చాడు. బలవంతులు బలహీనులను, తమ చెప్పు చేతలలో ఉంచుకుంటూ, వారి హక్కులను కాలరాసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు... ఆ ప్రక్రియ ఇంతింతై వటుడింతై.. అన్నట్లుగా విత్తనం మొక్కై,చెట్టై,కాలంతో పాటు మహా వృక్షమై,బలవంతుడికి, అధికారం ఉన్నవాడికి బలహీనుడు, పేదవాడు బానిసగా, బ్రతికే పరిస్థితిని తెచ్చింది. ఈ పరిస్థితి,వ్యక్తుల మధ్య నుంచి, దేశాల మధ్య కూడా వ్యాపించి, బలవంతమైన దేశం, బలహీన దేశాలను, రాజ్యాలను ఆక్రమించి, వారిని తమ గుప్పిట్లో పెట్టుకొని, దేశ సంపదను దోచుకునే విష సంస్కృతికి నాంది పలికింది. ఈ క్రమంలో యూరోప్ దేశాలైన ఫ్రాన్స్,బ్రిటన్,స్పెయిన్,పోర్చుగీస్ దేశాలు శక్తివంతమైన దేశాలుగా ఎదిగాయి. ఈ ఆధిపత్య పోరులో మిగతా దేశాలు నిలదొక్కుకోలేకపోయాయి. కానీ బ్రిటిష్ సామ్రాజ్యం రవి అస్తమించని సామ్రాజ్యాంగా విస్తరించింది. ఆ యా రాజ్యాల, రాజుల వ్యక్తిగత అజెండాలతో కొన్ని దేశాలు ప్రతిఘటించాయి. ఈ క్రమంలో రెండు ప్రపంచ యుద్ధాలు కూడా చరిత్రలో చోటు చేసుకున్నాయి. ప్రపంచంలోని దేశాల మధ్య ఐక్యతకు,స్వతంత్రను కాపాడటానికి ఐక్య రాజ్య సమితి ఆవిర్భవించింది. అయితే 17వ శతాబ్దం నుండి 19వ శతాబ్దం వరకు చోటు చేసుకున్న అనేక పరిణామాలను దృష్టిలో పెట్టుకొని, ఐక్యరాజ్య సమితి మానవహక్కుల గురించిన కొన్ని మార్గదర్శకాలకు విడుదల చేసింది. ఆ క్రమంలో సార్వత్రిక మానవ హక్కుల గురించిన కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. ఆ క్రమంలో సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన (యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్‌రైట్స్-యూడీహెచ్‌ఆర్)ను 1948 డిసెంబరు 10న ప్రకటించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం డిశంబర్10 అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంగా జరుపుకొంటారు. ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు చెందిన, చట్టపరమైన అంశాల్లో,సాంస్కృతిక వ్యవహారాల్లో వేర్వేరు నేపథ్యాలున్న ప్రతినిధులు కలిసి ఈ మానవహక్కులు రూపొందించారు. ఈ ముసాయిదా కమిటీకి అమెరికా మాజీ అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి.రూజ్వెల్ట్ భార్య ఎలీనర్ రూజ్వెల్ట్ సారథ్యం వహించారు. ప్రపంచంలో అన్ని దేశాల ప్రజలం దరికీ ఆదర్శనీయమైన ఒక ఉమ్మడి ప్రమాణంగా 1948 డిశంబర్ 10న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ ఈ తీర్మానాన్ని ఆమోదించింది. అన్ని దేశాలు పరిరక్షించుకోవాల్సిన ప్రాథమిక మానవహక్కులను తొలిసారిగా ఈ ప్రతినిధుల బృందం నిర్దేశించారు. ఈ తీర్మానంలో ముఖ్యంగా, ప్రపంచంలోని అందరూ మానవులు లింగ,వర్ణ,ప్రాంత,కుల, మత, వర్ణ వివక్ష లేకుండా సమానమే. అనే విషయాన్ని ధృవీకరించారు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత మరియు హోలోకాస్ట్ సంఘటనల తరువాత మానవహక్కుల ఉద్యమానికి తెరలేపిన అనేక చారిత్రక సంఘటనలు, 1948లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ద్వారా పారిస్‌లో మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనను స్వీకరించడంలో ప్రముఖ పాత్ర వహించాయి. ప్రజలకు సార్వత్రిక మానవహక్కుల యొక్క ఆధునిక భావన లేదు. మానవహక్కుల గురించిన అవగాహన కూడా లేదు. కానీ సహజ హక్కుల భావన మధ్యయుగ సహజ న్యాయ సంప్రదాయంలో భాగంగా కనిపించింది. అమెరికన్ విప్లవం మరియు ఫ్రెంచ్ విప్లవం యొక్క రాజకీయ ప్రసంగాల ద్వారా ఉత్తేజితులైన బాధితులు, హక్కుల పోరాటం ప్రారంభించారు. ఇవే పునాదిగా ఆధునిక మానవ హక్కుల వాదనలు 20వ శతాబ్దం మధ్య కాలంలో ఉద్భవించాయి. బహుశా బానిసత్వం,హింస,మారణహోమం మరియు యుద్ధ నేరాలకు ప్రతిస్పందనగా, స్వాభావిక మానవ దుర్బలత్వాన్ని రూపుమాపేందుకు తీసుకున్న నిర్ణయమే అంతర్జాతీయ మానవహక్కుల ప్రకటన. మానవ హక్కులు, అదనంగా రాజ్యాంగం హామీ ఇచ్చే హక్కులు మరియు స్వేచ్ఛ మనిషి మనుగడకు ఎంతో అవసరం వీటిని మానవహక్కులు లేదా ప్రాథమిక హక్కులు అని కూడా పిలుస్తారు. రాజ్యాంగంచే సంప్రాప్తించిన ప్రాథమిక హక్కులు మరియు స్వేచ్ఛలను కలిగి ఉండటం అనేది రాజ్యాంగం ద్వారా దేశంలోని అత్యున్నత చట్టంగా ప్రత్యేకంగా ఆయా దేశాల సామాజిక పరిస్థితులను ప్రతిబింబిస్తాయి మరియు సమాజంలో మార్పులకు ప్రతిస్పందనగా, వారి భద్రతా చట్టాలు మారుతూ ఉంటాయి.


**శ్రీ అల్లు అప్పలరాజు**

నేషనల్ డైరెక్టర్

హెచ్.ఆర్.పి.సి.ఐ.




# హ్యూమన్ రైట్స్ ప్రతినిధులను అధికారులు భయపెడుతున్నారా...?

# టోల్ ఫ్రీకి ఫిర్యాదు చేయండి...!



**శ్రీ సుమన్ చంద్ర**
చైర్మన్ : విశాఖపట్నం
హెచ్.ఆర్.పి.సి.ఐ.

హ్యూమన్ రైట్స్,డిశంబర్,కాకినాడ,2024 :-హ్యూమన్ రైట్స్ అనేవి ప్రతి పౌరునికి భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కు. ఇది దేశ పౌరుడి గౌరవం. దీనిని ఉల్లంఘించే అధికారం ఏ అధికారికి లేదు. దేశంలో ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించాలని భారత రాజ్యాంగం హక్కులను కల్పించింది. దీనిని ప్రతి పౌరుడు ముఖ్యంగా ప్రభుత్వంచే నియమింపబడిన ప్రజా సేవకులు హక్కులకు భంగం కలుగుకుండ చూడాల్సిన బాధ్యత వారిదే. ఈ క్రమంలో కొంతమంది అధికారులు వారు చేస్తున్న అన్యాయం,అక్రమాలు బయటపడకుండా ఉండాలని మానవహక్కుల ప్రతినిధులు ప్రశ్నించినప్పుడు వారిని ప్రశ్నించకుండా వారి అక్రమాలు బయటపడిపోతాయనే భయంతో హక్కులను కాపాడాల్సిన అధికారులే తిరిగి హక్కుల ఉల్లంఘనకు అధ్యంపోస్తూ హక్కుల ఉల్లంఘన జరిగింది. న్యాయం చేయమని అడిగినందుకు మానవహక్కుల ప్రతినిధులను అనేక విధాలుగా వారికున్న అధికారంతో భయపెట్టి,కేసులు పెడతాము. జైలుకు పంపిస్తాను,15 రూపాయలు ఇస్తే ఇటువంటి కార్డులు వస్తాయి. అని తప్పించుకునే కార్యక్రమాలు నేడు తెలుగు రాష్ట్రాల అధికారులలో ఎక్కువగా కనబడుతుంది. ఇది కేవలం వారు చేస్తున్న అక్రమాల బాగోతం భయటపడకుండా ఉండాలని ఈ ప్రయత్నం ఇటువంటి వారికి బుద్ధిచెప్పడానికి **హ్యూమన్ రైట్స్ మానవహక్కుల పరిరక్షణ పత్రిక** వేదికైంది. **హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా** సభ్యులు ఎవరికైనా ఇటువంటి పరిస్థితి ఎదురైతే వెంటనే ఆ అధికారి పేరు, ఆ అధికారి హోదా, మీరు వెళ్ళినప్పుడు ఏ విషయంలో ఆ అధికారి స్పందించిన విధానం మొత్తం వివరాలు ఆ అధికారి ఫోటోతో సహా పత్రికా కార్యలయానికి పంపించండి. వాటిని ప్రచురించి పై అధికారులకు, మంత్రులకు,సి.ఎం.కు వాళ్ళు మానవహక్కుల ప్రతినిధులపై చేస్తున్న మాటల దాడులు,తప్పుడు ఆరోపణలు,కేసులు పెడతామని భయభ్రంతులకు గురిచేస్తున్న అధికారుల చర్యలను పత్రికా ముఖంగా పై అధికారులకు తెలియపరుస్తాము. వారిపై ప్రభుత్వం మరియు హ్యూమన్ రైట్స్ కమిషన్ తగు చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పత్రిక యాజమాన్యం, హ్యూమన్ రైట్స్ సంస్థ నాయకులు కృషిచేస్తారు. ఈ విషయాలను మానవహక్కుల ప్రతినిధులు మౌనం పాటిస్తే ఇదే ఆసరాగా తీసుకుని ప్రజలకు చేయవలసిన న్యాయాన్ని అధికారులు తప్పిపోతారు. దీనివల్ల ఒక అధికారి చేసిన తప్పు వల్ల మొత్తం అధికారులందరిపై ఆ ముద్రపడుతుంది. కాబట్టి ఎప్పటికప్పుడు వీటిపై పూర్తి స్థాయిలో ప్రజలకు మేలు చేసే అధికారులకు హ్యూమన్ రైట్స్ సంస్థ,పత్రిక బాసటగా నిలుస్తుంది. కానీ ప్రజలకు అన్యాయం చేసే అధికారులను ఎండగడుతుంది.

## బాలల హక్కుల పరిరక్షణ ప్రభుత్వానిదే :అప్పారావు

**హ్యూమన్ రైట్స్,రాజమండ్రి,డిశంబర్,2024:-** బాలల హక్కుల పరిరక్షణ ప్రభుత్వానిదే అని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా,స్టేట్ వైస్ చైర్మన్ ఎం.అప్పారావు అన్నారు. రాజమండ్రిలో ఆనాథపిల్లల శరణాలయాలను పరిశీలించిన హెచ్ఆర్పిసిఐ న్యాయ విభాగ ఛైర్మన్ అహ్మద్ అలీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎక్కడైన బాలల వేదింపులకు గురైన, ఏదైనా ఆపద వస్తే వారిని కాపాడేందుకు ప్రభుత్వ యంత్రాంగంతోపాటు మా సంస్థ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పనిచేస్తుందన్నారు. కాకినాడ జిల్లా మహిళాభివృద్ధి సంస్థ కుడా బాలల రక్షణకు అన్నిరకాల చర్యలు తీసుకొవడానికి,టోల్ ఫ్రీ ఏర్పాటుచేసింది. ఎవరైనా ఆపదలో ఉంటే టోల్ఫ్రీ నంబర్ 1098కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.లేదా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా టోల్ ఫ్రీ నెంబర్ 9505554666కి తెలియజేయవచ్చున్నారు. నేటి బాలలే రేపటి పౌరులని వారిని ప్రతీ తల్లితండ్రులు తమ పిల్లలకు సమాజం పట్ల అవగాహన, దేశభక్తిని పెంపొందించే విధంగా ప్రొత్సహించి, మన దేశ సంస్కృతి,సాంప్రదాయాలను చిన్ననాటి నుంచి అలవాటు చేస్తే వారు పెద్దవారైయ్యక దేశం కోసం,దేశ ప్రజల కోసం, దేశాభివృద్ధికి తోడ్పడతారని పేర్కొన్నారు.



**శ్రీ ఎం. అప్పారావు**
స్టేట్ వైస్ చైర్మన్,
హెచ్.ఆర్.పి.సి.ఐ.

## యా అనొద్దు..ఇది కాఫీ షాపు కాదు లాయర్‌పై సీజేఐ ఆగ్రహం

**హ్యూమన్ రైట్స్,ఢిల్లీ,డిశంబర్,2024:-** సుప్రీంకోర్టులో ఒక కేసు విచారణ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ఓ న్యాయవాదిపై అగ్రహం వ్యక్తం చేశారు. సదరు న్యాయవాది వాదనలు వినిపించే క్రమంలో పదేపదే యా అంటుండటంపై సీజేఐ విస్మయం వ్యక్తం చేశారు. యా అనేది గౌరవప్రదమైన పదం కాదని ఆ న్యాయవాదికి సీజేఐ సూచించారు. మీరు కేఫ్‌లో లేరు. కోర్టు రూంలో ఉన్నారు. పదాలను జాగ్రత్తగా వాడండి. యా అనే పదం అంటే నాకు,మా న్యాయమూర్తుల బెంచ్‌కు అలర్జీ. అలాంటి పదాలు వాడేందుకు మిమ్మల్ని మేం అనుమతించం. అని సీజేఐ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు.

# న్యాయ సేవా సంస్థల ద్వారా ఉచితంగా న్యాయాన్ని ఎక్కడ-ఎవరు-ఎలా..పొందుకోవచ్చు..!

**హ్యూమన్ రైట్స్,కాకినాడ,డిశంబర్,2024 :-** న్యాయస్థానాలలో కేసు దాఖలు చేయుటకు లేదా తన మీద మోపబడిన కేసులో ప్రతివాదనలు చేయుటకు ఉచిత న్యాయ సలహాలు సహాయం లభిస్తుంది. అందుకు బాధితులు సమీపంలోని న్యాయసేవా కేంద్రాన్ని సంప్రదించి న్యాయం పొందే ప్రయత్నం చేయాలి. అలాగే సమాచార హక్కు చట్టం కింద సమాచారం అందుకోలేని వారు సమాచారం అందుకున్న వారిలో తప్పుడు సమాచారం అందుకున్న వారు కూడా న్యాయ సహాయం పొందవచ్చు. సమాచారం హక్కు చట్టం కింద హైకోర్టు,సుప్రీంకోర్టు ఎటువంటి ఖర్చులేకుండా ఇక్కడ పేర్కొన్న నిబంధనల ప్రకారం అర్హులైన వారు ఉచిత న్యాయ సహాయం రాజ్యాంగంలోని అధికరణం 14,20,21,39ఏ ప్రకారం ఎవరైనా మొదటిసారి అరెస్టు కాబడిన మేజిస్ట్రేట్ ముందు హాజరు అయినప్పటి నుండి విచారణలో సమయంలోనూ, సందర్భంలోనూ న్యాయ సహాయం అందించటం అనేది ప్రభుత్వంపై రాజ్యాంగము అప్పగించిన బాధ్యత. ఈ బాధ్యత నుండి ప్రభుత్వం తప్పించుకోవడానికి ప్రయత్నం చేయకూడదు. క్రిమినల్ ప్రోసిజన్ కోడ్ ప్రకారం 1973లో నిబంధన 304,సివిల్ ప్రోసిజర్ కోడ్ 1908లోని 33 రూల్ 17 ప్రకారం ఎవరైనా వ్యక్తి తనకు సంబంధించిన కేసును వాదించుకోవడానికి న్యాయవాది నియమించుకోలేని నిస్సహాయ వ్యక్తుల కోసం,నిస్సహాయ స్థితిలో ఉన్నవారిని, సంవత్సరానికి 50 వేల రూపాయల ఆదాయం లేనివారికి కోర్టు ఫీజు మినహాయింపు ఉంటుంది. అందుకు వారు గౌరవనీయులైన ప్రధాన న్యాయమూర్తి హైకోర్టు ఆంధ్రప్రదేశ్ లేదా తెలంగాణ అని కానీ గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి సుప్రీంకోర్టు న్యూఢిల్లీ వారికి తన లేఖల ద్వారా విన్నవించుకోవడం ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు. ప్రభుత్వం నుండి ఉచితంగా న్యాయ సహాయం పొందడానికి ఈ క్రింది వారు అర్హులు..:1.సంవత్సరాదాయం 50వేల రూపాయలు దాటని వ్యక్తులు. 2.షెడ్యూల్ కులాలు,షెడ్యూల్డ్ జాతులు చెందిన వ్యక్తులు. 3.స్త్రీలు,పిల్లలు,4.వికలాంగులు,5.వెట్టిచాకిరి కోసం అమ్ముడు పోయిన వారు,6.పరిశ్రమల్లో కార్మికులు,7.సామూహిక వైపరీత్యాలు,కుల,మత,హింస,వరదలు,కరువు,భూకంపం,పారిశ్రామిక ప్రమాదాలలో చిక్కిన బాధితులు,8.ప్రోటెక్టివ్ గృహాలలో మహిళలు పిల్లలు మానసిక వైద్య ఆలయాలలోని రోగులు వైద్యాలయాలు, 9.నిర్బంధంలో ఉన్న వ్యక్తులు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటయిన న్యాయ సేవా కమిటీలు తాలూకా,మండల పాత జిల్లాల ప్రకారం చిరునామాలు..?1.కృష్ణాజిల్లా :- విజయవాడ,మచిలీపట్నం,నూజివీడు, గుడివాడ, తిరువూరు,2. అనంతపురం జిల్లా:-కదిరి,హిందూపూర్, ధర్మవరం,తాడిపత్రి, రాయదుర్గం,గుత్తి,. 3.చిత్తూరు జిల్లా :- తిరుపతి,మదనపల్లి, కాళహస్తి, పీలేరు, కుప్పం,. 4.కడప జిల్లా:-రాజంపేట,రాయచోటి, ప్రొద్దుటూరు, 5.తూర్పుగోదావరి జిల్లా:- కాకినాడ,అమలాపురం, పెద్దాపురం,రామచంద్రపురం,పిఠాపురం, రాజోలు,తుని, 6.పశ్చిమగోదావరి జిల్లా :-తణుకు,కొవ్వూరు, చింతలపూడి,తాడేపల్లి గూడెం,భీమవరం, నర్సాపురం,.7.గుంటూరు జిల్లా :- బాపట్ల,తెనాలి, నరసరావుపేట, చిలకలూరి పేట, సత్తెనపల్లి, మాచర్ల, గురజాల, వినుకొండ,.8.కర్నూలు జిల్లా :- ఆత్మకూరు, నంద్యాల నందికొట్కూరు,బనగానపల్లె, పత్తికొండ, ఆదోని,.9.నెల్లూరు జిల్లా :- కొవ్వూరు,



**బి. రవిచంద్రన్**
స్టేట్ వైస్ చైర్మన్, హ్యూమన్ రైట్స్ అవేర్‌నెస్ కమిటీ, ఆంధ్రప్రదేశ్

కావలి వెంకటగిరి,గూడూరు,ఆత్మకూరు, 10.ప్రకాశం జిల్లా :- అద్దంకి, చీరాల,కందుకూరు,మార్కాపురం, పర్చూరు,గిద్దలూరు. 11.శ్రీకాకుళం జిల్లా :- సోంపేట,రాజాం,టెక్కలి. 12.విశాఖపట్నం జిల్లా:- అనకాపల్లి,చోడవరం,ఎలమంచిలి, నర్సీ పట్నం, 13.విజయనగరం జిల్లా :-పార్వతీపురం, సాలూరు, శృంగవరపు కోట,బొబ్బిలి.తెలంగాణ రాష్ట్ర లోక్ అదాలత్ నిర్వాహక పాత మండల తాలూకా కేంద్రాలు :-1.అదిలాబాద్ జిల్లా :- ఆసిఫాబాద్,నిర్మల్, సిర్పూర్,మంచిర్యాల, .2.కరీంనగర్ జిల్లా:- జగిత్యాల,పెద్దపల్లి,హుజురాబాద్, సిరిసిల్ల,మంథని,3.ఖమ్మం జిల్లా:- కొత్తగూడెం,సత్తుపల్లి,మధిర, 4.మహబూబ్‌నగర్ జిల్లా :- గద్వాల్, వనపర్తి,నాగర్ కర్నూల్, కొల్లాపూర్,జడ్చర్ల,కొడంగల్,షాద్నగర్,5.మెదక్ జిల్లా :- సిద్ధిపేట,జహీరాబాద్, నారాయణఖేడ్, గజ్వేల్, దుబ్బాక, 6.నల్లగొండ జిల్లా :- మిర్యాలగూడ,సూర్యాపేట, భువనగిరి, దేవరకొండ, 7.నిజామాబాద్ జిల్లా :-బోధన్,ఆర్మూర్, కామారెడ్డి, బాన్సువాడ, 8.రంగారెడ్డి జిల్లా:-పరిగి,మేడ్చల్,వికారాబాద్, 9.వరంగల్ జిల్లా :- జనగామ,మహబూబాబాద్,నర్సంపేట,పరకాల ,ములుగు,. జిల్లా న్యాయ సేవా సంస్థలు:-ప్రతీ జిల్లా కోర్టులోనూ జిల్లా జడ్జి ద్వారా పర్సనల్‌గా ఈ సంస్థలు స్థాపించబడినవి.హైదరాబాద్ నగరంలో ..సిటి సివిల్ కోర్టు :-చీఫ్ జడ్జి సిటీ సివిల్ కోర్ట్ న్యాయ సేవా సంస్థలకు, మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి,మెట్రోపాలిటన్ న్యాయ సేవా సంస్థకు చైర్‌పర్సన్లు. రాష్ట్ర న్యాయ సేవా సంస్థ మరియు హైకోర్టు న్యాయసేవ కమిటీ న్యాయ సేవ సదన్ పురాని హవేలీ సివిల్ కోర్టు సముదాయం హైదరాబాద్ 500066. సుప్రీంకోర్టు న్యాయ సేవ కమిటీ సభ కార్యదర్శి 109 పోస్ట్ ఆఫీస్ వింగ్ సుప్రీంకోర్టు అవరణ కొత్త ఢిల్లీ 110001, జాతీయ న్యాయ సేవా సంస్థ:- సభ్య కార్యదర్శి 12.11జామ్‌నగర్ హౌస్,షాజహాన్ రోడ్డు,కొత్త ఢిల్లీ 110011, సంవత్సర ఆదాయం 50 వేల నుండి లక్షా 20వేల మధ్యలో ఉన్న వారైతే మెంబర్ సెక్రటరీ,సుప్రీంకోర్టు మిగ్ లీగల్ ఎయిడ్‌కమిటీ 109 లాయరు ఛాంబర్స్ ఎస్‌ఎస్సీ కాంపౌండ్ **(మిగిలినది తరువాయి పేజీలో)**

# అలహాబాద్ హైకోర్టు - వైవాహిక జీవితంలో లైంగిక సంబంధాల నిరాకరణపై విడాకుల విషయంలో తీర్పు

**హ్యూమన్ రైట్స్,అలహాబాద్,డిశంబర్,2024 :** అలహాబాద్ హైకోర్టు ఒక కీలక తీర్పును ఇచ్చింది. దాంపత్య జీవితంలో లైంగిక సంబంధాల నిరాకరణ విడాకులకు చెల్లుబాటు అయ్యే కారణంగా పరిగణించబడాలంటే,ఆ లైంగిక నిరాకరణ దీర్ఘకాలంగా నిరంతరం జరిగిందని నిరూపించాలి. భార్యభర్తల మధ్య వ్యక్తిగత సంబంధాలు,ముఖ్యంగా శారీరక సాన్నిహిత్యం విషయంలో తీర్పు చెప్పడం న్యాయపరిధిలోకి రాదని,ఈ అంశంపై ఎలాంటి చట్టపరమైన ప్రమాణాలు నిర్దేశించలేమని కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో భర్త తన భార్య మత ప్రభావంతో లైంగిక సాన్నిహిత్యాన్ని నిరాకరించిందని చెప్పి విడాకులు కోరాడు. అయితే ఇద్దరు పిల్లలు కలిగి ఉండటం వంటి సాక్ష్యాలు వారి మధ్య ఆరోగ్యకరమైన సంబంధం ఉన్నట్లు సూచిస్తున్నాయని కోర్టు గమనించింది.నిరంతర సాన్నిహిత్య నిరాకరణకు తగిన ఆధారాలు లేనప్పుడు,ఈ కారణంతో విడాకులు ఇవ్వడానికి ఎలాంటి ఆధారం లేదని తేల్చింది.అంతేకాకుండా,పునరుద్ధరించలేని వివాహ విచ్ఛిన్నం అనేది హిందూ చట్టం ప్రకారం విడాకులకు చట్టబద్ధమైన కారణంగా గుర్తించబడలేదని కోర్టు పేర్కొంది. ఈ తీర్పు ద్వారా,దీర్ఘకాలిక లైంగిక సాన్నిహిత్య నిరాకరణ ఆధారంగా విడాకులు కోరేటప్పుడు బలమైన సాక్ష్యాధారాలు అవసరమని స్పష్టమవుతోంది.

## నగదు భిక్షాటన నిలిపివేయాలి : కేంద్రం

**హ్యూమన్ రైట్స్,ఢిల్లీ,డిశంబర్,2024 :** ఈరోజు నుంచి బిచ్చగాళ్ళకు నగదు ఇవ్వడం నిలిపివేయాలని కేంద్రం ఆదేశించింది. బెగ్గర్స్ ఫ్రీ భారత్ ఉద్యమం బెంగుళూరు హుడా నుంచి ప్రారంభించింది. ఇప్పుడు ఇది జాతీయ ఉద్యమం మరియు దేశం మొత్తానికి వేగంగా అభివృద్ధి వ్యాప్తిస్తోంది. బిచ్చగాళ్లకు (ఆహారం+నీరు+బట్టలు) ఇవ్వండి. కానీ ఒక్కరూపాయి కుడా నగదు రూపంలో ఇవ్వకూడదు. బెంగుళూరు,ముంబాయి, పూణే,హైదరాబాద్‌లో ఎలాంటి బిచ్చగాడికైనా నగదు ఇవ్వకుండా భిన్నమైన ఉద్యమం మొదలైంది. ఈ ఉద్యమం సరైనదే. ఎవరైనా (ఆడ,మగ,వృద్ధ,వికలాంగ,పిల్లలు)అడుక్కుంటే డబ్బుకు బదులుగా (ఆహారం+నీరు) ఇస్తాం,కానీ వారు ఈ రోజు నుండి డబ్బు కోసం అడుక్కోరు, ఫలితంగా అంతర్జాతీయ,జాతీయ స్థాయిలో రాష్ట్రస్థాయిలో,బిచ్చగాళ్ల ముఠాలు విడిపోతాయి మరియు పిల్లల అపహరణ దానంతటదే ఆగిపోతుంది. ప్రారంభించండి ఈ వార్తను 10మందికి తెలియజేయండి.అమలు చేయండి. దయచేసి బిచ్చగాడికి ఒక్క రూపాయి కూడా ఇవ్వకండి. మీకు సహాయం చేయాలనిపిస్తే కారులో,మీ వెహికల్‌ల్లో బిస్కెట్లు,ఆహారపదార్థాలు పెట్టుకొండి. కానీ నగదు చెల్లించవద్దు. మీరు ఈ ప్రచారాన్ని అంగీకరిస్తే ఈ ఆలోచనను మీ మిత్రులందరికి తెలియజేయండి. మన పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమంను ఒక ఉద్యమంగా ప్రజలలోనికి తీసుకుని వెళ్ళండి.

**శ్రీ వెంకట గిరీష్ కుమార్**
ఎ.పి. స్టేట్ వైస్ చైర్మన్
హెచ్.ఆర్.పి.సి.ఐ.



## న్యాయ సేవా సంస్థల ద్వారా ఉచితంగా న్యాయాన్ని ఎక్కడ-ఎవరు-ఎలా..పొందుకోవచ్చు..!

**(ముందు పేజీ తరువాయి)** తిలక్ కుమార్ కొత్త ఢిల్లీ 100001. శాశ్వత లోక్ అదాలత్ ఉన్న ప్రాంతాలు - పరిష్కరించబడే కేసులు :- శాశ్వత లోక్ అదాలత్‌లను హైదరాబాద్,కరీంనగర్, గుంటూరు, విశాఖపట్నం,చిత్తూరు,కడప,లో ఏర్పాటు చేయడం జరుగుతుంది. (ఆంధ్రప్రదేశ్ రాజపత్రం నెంబరు 668,తేది 23-11-2006).

లోక్ అదాలత్ లో పరిష్కరించబడే కేసులు:- 1.పెళ్లి సంబంధం మీద కేసులు ,2.మోటారు వాహనాల ప్రమాదాల కేసులు,3.రాజీకి వీలైన నేర పూర్వకమైన కేసులు,4.కార్మిక వివాదాలు,5.బ్యాంకు వసూలు కేసులు,6.మొబైల్ సెల్యులర్ కంపెనీలతో వివాదాలు,7.భూసేకరణ కేసులు,8.పించన్ కేసులు, పనివారల నష్టపరిహారం వ్యవహారాలు,9.వినియోగదారుల కేసులు, 10.గృహ నిర్మాణం మరియు మురికివాడల పరిష్కారం కేసులు. హైదరాబాద్ లోక్ అదాలత్ చిరునామా.:- మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు, మూడవ అంతస్తు, నాంపల్లి. పెన్షనర్ల శాశ్వత లోక్ అదాలత్‌లు:- 4-5-958. 959,రెండవ అంతస్తు సుల్తాన్ బజార్,హైదరాబాద్ -500095. అకౌంటెంట్స్ జనరల్ ఆఫీస్ సహాయ కేంద్రం -040-23231212. ఈ లోక్‌అదాలత్ రోడ్డు,రవాణా నీటి సరఫరా,విద్యుత్,పోస్టల్,పారిశుద్ధ్యం,వైద్యం,విడాకులు,టెలిఫోన్,భీమా,బ్యాంకులు,ఇతర ఆర్థిక సంస్థల సేవా వివాదాలపై లోక్ అదాలత్‌లో దరఖాస్తులు దాఖలు చేసి సత్వర న్యాయం పొందవచ్చు విచారణ కోసం దరఖాస్తులు తెలుగులో రాసుకోవచ్చు. న్యాయస్థానాలలో పరిష్కరమయ్యే కేసులపై ఎక్కడ అపీల్ చేయడానికి వీలులేదు. ఈ అదాలత్‌లు ఇచ్చే అవార్డు ఉత్తర్వులు అన్ని తెలుగులోనే నిర్వహిస్తారు. 10 లక్షల రూపాల లోపు వివాదం సమస్యలపై కేసులను ఇందులో పేర్కొన్న సంస్థలు సంబంధిత శాఖలో గతంలో పనిచేసిన లేదా అనుభవం ఉన్న వ్యక్తితోపాటు మరో సభ్యుడు జిల్లా జడ్జి స్థాయి న్యాయమూర్తి సభ్యులుగా ఉంటారు. కేసును దాఖలు చేయడానికి ఎలాంటి రుసుము చెల్లించనక్కరలేదు.

# మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన యూనివర్శల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆవిర్భావం

మానవహక్కుల సార్వత్రిక ప్రకటన (యుడిహెచ్ఆర్)ను ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1948లో స్వీకరించింది. ఇది పాక్షికంగా రెండవ ప్రపంచ యుద్ధం యొక్క దురాగతాల కారణంగా జరిగింది. యుడిహెచ్ఆర్ అనేది నిర్దిష్ట నిర్ణయం కాకపోయినా, దానిని ప్రస్తుతం జాతీయ మరియు ఇతర న్యాయసభల ద్వారా తగిన పరిస్థితులలో అంతర్జాతీయ సంప్రదాయ చట్టంగా బలపడిందని కొందరు భావిస్తారు. యుడిహెచ్ఆర్ సభ్యదేశాలను ఎన్నో మానవ ,పౌర ఆర్థిక మరియు సామాజిక హక్కులకు ప్రోత్సాహం ఇవ్వమని కోరుతుంది. ఈ హక్కులను "స్వేచ్ఛ, న్యాయం మరియు శాంతిని ప్రపంచంలో స్థాపించే పునాది"లో భాగంగా చెబుతుంది. ప్రభుత్వం మరియు పత్రికారంగం కలిసి హక్కులు - కర్తవ్యం ద్వైదీభావం నమూనాను అనుసరించి పౌరులపై తమ హక్కులతోపాటు కర్తవ్యాలను అమలు చేసే ప్రవర్తనను పరిమితం చేసే దిశగా ఏర్పడిన మొట్టమొదటి అంతర్జాతీయ చట్టబద్ధమైన ప్రయత్నమే ఈ ప్రకటన. యుడిహెచ్ఆర్ నిర్మాణం 1947లో అంతర్జాతీయ హక్కుల బిల్లు గురించి చర్చించిన మాజీ ప్రథమ మహిళ ఎలెయనార్ రూజ్వెల్ట్ అధ్యక్షతన ఏర్పడిన మానవ హక్కుల కమిషన్ సభ్యులచే జరిగింది. కమిషన్ సభ్యులు వెనువెంటనే సదరు హక్కుల బిల్లు రూపం, మరియు దాని అవశ్యకత, లేదా ఎలా అమలు చేయాలన్న విషయాలపై అంగీకారం తెలుపపోయినా....ఈ కమిషన్ అటుపై యుడిహెచ్ఆర్ నిర్మాణం మరియు అనుబంధ ఒడంబడికలు రూపొందించసాగింది. ఈ రూపకల్పన పూర్తి కాకముందే యుడిహెచ్ఆర్ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇందులో ప్రకటన యొక్క నిబంధనలు పీఠిక యొక్క సాధారణ నియమాలను అనుసరించి నిర్మించబడ్డాయి. గౌరవం,స్వేచ్ఛ,సమానత్వం మరియు సౌభ్రాతృత్వం యొక్క మౌలిక సూత్రాలు సైతం మొదటి రెండు నిబంధనలలో ఉండేలా, అటుపై వ్యక్తుల హక్కులు, వ్యక్తులకు పరస్పర సంబంధంతో ఉండే హక్కులు. ఆధ్యాత్మిక, ప్రజా మరియు ఆర్థిక,సామాజిక మరియు సాంస్కృతిక హక్కులు వరుసగా వచ్చేలా డిజైన్ చేయబడింది. కాస్సిన్ అభిప్రాయం ప్రకారం ఈ చివరి మూడు నిబంధనలు హక్కులను అవి పొందవలసిన పరిమితులు, కర్తవ్యాలు మరియు సామాజిక మరియు రాజకీయ క్రమంలో చెబుతాయి. పీఠిక యొక్క మూడవ నిబంధనలో చెప్పిన విధంగా ఏదో ఒక మాధ్యమం ద్వారా యుడిహెచ్ఆర్లోని హక్కులను చట్టబద్దంగా అమలు చేయాలని, హాంఫ్రి మరియు కాస్సిన్ ప్రయత్నించారు.

యుడిహెచ్ఆర్ లో కొంతభాగం అన్ని ఖండాలు మరియు అన్ని ప్రధాన మతాల ప్రతినిధులతో కూడిన మానవ హక్కులపై అంతర్జాతీయ నిపుణుల సమితిచే, మరియు మహాత్మగాంధీ వంటి నాయకులను సంప్రదించి పరిశోధన తరువాత వ్రాయబడింది. పౌర,రాజకీయ,ఆర్థిక,సామాజిక మరియు సాంస్కృతిక హక్కుల చేర్పు అన్ని మానవ హక్కులూ అవిభాజ్యమని మరియు చెప్పబడిన విభిన్న రకాల హక్కులు అనివార్యంగా పరస్పరం సంబంధం కలిగి ఉంటాయన్న భావన వలన సంభవించింది. ఈ విధానాన్ని అప్పుడు ఏ సభ్య రాష్ట్రాలూ వ్యతిరేకించలేదు.. ఈ ప్రకటనను ఏకగ్రీవంగా బైలోరష్యన్ ఎస్.ఎస్.ఆర్. జెకోస్లోవేకియా, పోలాండ్,సౌది అరేబియా, ఉక్రేనియాన్ ఎస్ఎస్ఆర్,దక్షిణాఫ్రికా యూనియన్,యుఎస్ఎస్ఆర్,యూగోస్లేవియాలు ఆమోదించాయి. కానీ ఈ విధానం అనంతరం యుడిహెచ్ఆర్ గణనీయమైన సవాళ్ళను ఎదుర్కొంది. ఆర్థిక హక్కుల కన్నా మానవహక్కులు ప్రాథమికమైనవా.? అన్న చర్చ ఇప్పటికీ ఆ సవాళ్ళలో భాగంగా కొనసాగుతూ ఉంది. ఆర్థిక హక్కులు సిద్ధాంతపరంగా లేదా ఆర్థిక సిద్ధాంతాలలో గుర్తింపు పొందాలనేది కూడా చర్చలో చోటు చేసుకుంటుంది. ఆర్థిక హక్కులు అనేవి నిర్బంధ విధులకు సంబంధించిన విషయాలా..? మరియు అటువంటి హక్కులపై ఏకాభిప్రాయం లేకపోవడం వలన రాజకీయ పౌర హక్కుల ప్రాబల్యం సన్నగిల్లుతుందా..? అన్నది చర్చంచబడింది. సాంఘీక ఆర్థిక విధానాలను స్వీకరించడం లేదా అమలు చేయడం కొరకు కావలసిన మాధ్యమాలు పౌర-రాజకీయ హక్కులకు అవసరమైన మాధ్యమాల కన్నా భిన్నమైనవని అందరూ అంగీకరించి స్పష్టంగా గుర్తించారు.



**శ్రీ బి.శివకుమార్**
**నేషనల్ డైరెక్టర్,**
**హెచ్.ఆర్.పి.సి.ఐ.**


## లుక్ అవుట్ సర్క్యులర్ అంటే ఏమిటి..?

**హ్యూమన్ రైట్స్,కాకినాడ,డిశంబర్,2024:-**లుక్ అవుట్ సర్క్యులర్ అంటే ఎవరైనా పోలీసు వారికి వారికి వాన్టెడ్ లిస్ట్లో ఉన్నా గాని లేదా మిస్సింగ్ కేసులో ఉన్న వారి కోసం గాని ప్రభుత్వ పోలీసు యంత్రాంగం అనుమతితో ఏదైతే పేపరు రూపంలో భారతదేశం మొత్తం అన్ని రాష్ట్రాలలోని పోలీసు వారికి జారి చేసి అట్టి వ్యక్తికి సంబంధించిన వివరాలను పంపిస్తారు. ఈ ప్రక్రియ ముఖ్యంగా ఎయిర్పోర్టు ఇమిగ్రేషన్ ఆథారిటిస్కి పంపించి సదరు నిందితుడు దేశం విడిచిపెట్టి వెళ్ళకుండా వెతకమని లుక్ అవుట్ సర్క్యూలర్ లేదా లుక్ అవుట్ నోటీస్ జారీ చేస్తారు. దీనినే లుక్ అవుట్ సర్క్యులర్ అంటారు.

# మైనర్ బాలుడిని అమెరికాలో నివసిస్తున్న తండ్రికి అప్పగించాలని ఎ.పి.హైకోర్టు ఆదేశం

**హ్యూమన్ రైట్స్,విజయవాడ,డిశంబర్,2024 :** మైనర్ బాలుడిని అమెరికాలో నివసిస్తున్న తండ్రికి అప్పగించాలని ఎ.పి. హైకోర్టు ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నాలుగున్నర సంవత్సరాల మైనర్ బాలుడి కస్టడిపై తీర్పు ఇచ్చింది. అమెరికాలో నివసిస్తున్న తన తండ్రి చేతుల్లో పిల్లాడి సంక్షేమానికి ఉత్తమంగా ఉపయోగపడుతుందని నిర్ణయించింది. బాలుడి తల్లిదండ్రుల వివాహం 2010 డిశంబర్‌లో విజయవాడలో జరిగింది. తండ్రి అమెరికా పౌరుడు మరియు సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్‌గా పని చేస్తున్నాడు. జూలై 2022 వరకు తన భార్యతో కలిసి చికాగోలో నివసించారు. ఆ తరువాత వారు డల్లాస్కు వెళ్ళారు. తల్లి కూడా గ్రీన్ కార్డుతో యుఎస్‌లో శాశ్వత నివాసి. 2019 మేలో జన్మించిన వారి కుమారుడు అమెరికా పౌరసత్వం కలిగినవాడు. అమెరికాలో మంచి పాఠశాలలో చేరాడు. 2023 ఫిబ్రవరిలో,వైవాహిక విభేదాల కారణంగా తల్లి బిడ్డతో భారతదేశానికి తిరగి వచ్చి తన తల్లిదండ్రులతో కలిసి జీవించడం ప్రారంభించింది. శారీరక,మానసిక కృరత్వాన్ని పేర్కొంటూ తండ్రి విడాకులకు దరఖాస్తు చేశారు. దీనికి ప్రతిస్పందనగా, తల్లి అతనిపై సెక్షన్ 498ఎ,506తోపాటు పీనల్ కోడ్ 1860లోని సెక్షన్ 34 మరియు వరకట్న నిషేధ చట్టం 1961లోని సెక్షన్ 3 మరియు 4 కింద క్రిమినల్ చర్యలను ప్రారంభించింది. 2023 ఆగస్టులో యుఎస్‌కు తిరిగి వచ్చినప్పుడు తల్లి తమ మైనర్ బిడ్డను విడిపెట్టిందని, ఆ బిడ్డను భారతదేశంలోని తన వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణలో ఉంచిందని తండ్రి వాదించాడు. తాతామామలు పిల్లల ఆరోగ్యం,విద్యా అవసరాలను తగినంతగా చూసుకోలేకపోతున్నారని, జీవన పరిస్థితులు పరిశుభ్రమైనవి,తగినవి కావని ఆయన వాదించారు. కోర్టు యొక్క విశ్లేషణ మరియు నిర్ణయం కస్టడి కేసులో ప్రాథమిక పరిశీలన తల్లిదండ్రుల హక్కుల కంటే పిల్లల సంక్షేమం అని హైకోర్టు నొక్కి చెప్పింది. పిల్లలు విదేశాల నుండి భారతదేశానికి స్థానభ్రంశం చెందిన సందర్భాలల్లో వారు భారతీయ పరిస్థితులకు అలవాటు పడకపోతే మరియు వారు తిరిగి రావడం వల్ల ఎటువంటి హాని జరగకపోతే పిల్లలను వారి స్వదేశానికి తిరిగి పంపించడానికి కోర్టు తరచుగా అనుకూలంగా ఉంటుంది. యుఎస్‌లో పిల్లల పెంపకం మరియు దాని పర్యావరణానికి అతను అనుగుణంగా ఉన్నందున యుఎస్‌లో తన తండ్రితో కలిసి అతని సంక్షేమానికి ఉత్తమంగా ఉపయోగపడుతుందని కోర్టు కనుగొంది. పెండింగ్లో ఉన్న విడాకుల ప్రొసీడింగ్సు కోర్టు గుర్తించింది. మరియు ఆ ప్రొసీడింగ్స్ సమయంలో కస్టడీ సమస్య కూడా పరిష్కరంచబడుతుందని పేర్కొంది. అయితే తుది నిర్ణయం తీసుకునే వరకు తండ్రికి కస్టడీకి మంజూరు చేయబడి పిల్లవాడిని తిరిగి యుఎస్‌కు తీసుకెళ్ళడానికి అనుమతి ఇవ్వబడింది.అక్కడ అతను మంచి పాఠశాలలో చేరాడు. తల్లి కోసం ఏర్పాట్లు తల్లి మరియు బిడ్డ మధ్య వారపు ఆన్లైన్ పరస్పర చర్యలను తండ్రి సులభతరం చేయాలని అలాగే తన కొడుకుతో ఒకవారం గడపడానికి ప్రతి ఆరు నెలలకు ఒకసారి తల్లిని యుఎస్ఎ సందర్శించడానికి అనుమతించాలని కోర్టు ఆదేశించింది. ఈ సందర్శనల కోసం ప్రయాణం మరియు సంబంధిత ఖర్చులను భరించాలని తండ్రిని ఆదేశించారు. ఈ ఏర్పాట్లు విడాకుల చర్యల ఫలితానికి లోబడి ఉంటాయి. విడాకుల ప్రక్రియను వేగంగా నిర్వహించడం విడాకుల కేసు మరియు సంబంధిత పిటిషన్లను వేగవంతం చేయాలని హైకోర్టు ట్రయల్ కోర్టును ఆదేశించింది. ఒక సంవత్సరంలోపు పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కస్టడీ వివాదాలతో ముఖ్యంగా అంతర్జాతీయ మరియు సాంస్కృతిక సర్ధుబాట్లు జరిగినప్పుడు పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడంలో న్యాయస్థానం యొక్క నిబద్ధతను ఈ తీర్పు నొక్కి చెబుతుంది. ఈ నిర్ణయం పిల్లల విద్యా మరియు ఆరోగ్య అవసరాలను తీర్చేలా చేస్తుంది. అదే సమయంలో తన కొడుకుతో సంబంధాన్ని కొనసాగించే తల్లి హక్కును కూడా పరిరక్షిస్తుంది. అని తీర్పునిచ్చింది.

**శ్రీ కె. శ్రీనివాస్**
**నేషనల్ కన్వీనర్**
**హెచ్.ఆర్.పి.సి.ఐ.**



## రాత్రి 10 దాటితే మహిళలు పోలీస్ వాహనాలను వాడుకోవచ్చు...?

**హ్యూమన్ రైట్స్,కాకినాడ,డిశంబర్,2024:** –రాత్రి 10గంటల నుంచి ఉదయం 6గంటల మధ్య ఒంటరిగా ఉన్న మహిళ ఇంటికి వెళ్ళేందుకు వాహనం దొరకని పక్షంలో పోలీసు హెల్ప్‌లైన్ నంబర్‌ను (1091)సంప్రదించవచ్చని పోలీసులు ఉచిత ప్రయాణ పథకాన్ని స్త్రీల కోరకు ప్రారంభించారు. వాహనాన్ని అభ్యర్థించవచ్చు మరియు వారు 24×7 గంటలు పని చేస్తారు. కంట్రోల్ రూమ్ వాహనం లేదా సమీపంలోని పిసిఆర్ వాహనం లేదా ఎస్‌హెచ్‌ఓ వాహనం వారిని సురక్షితంగా గమ్యస్థానానికి తీసుకెళ్తాయి. ఇది పూర్తి ఉచితంగా చేయబడుతుంది.మీకు తెలిసిన ప్రతి ఒక్కరికి ఈ సందేశాన్ని తెలియజేయండి. మీ భార్య,కుమార్తెలు, సోదరీమణులు,తల్లులు, స్నేహితులు మరియు మీకు తెలిసిన మహిళలందరికి ఈ నెంబర్‌ను పంపించండి. మొబైల్‌లో సేవ్ చేయమని చెప్పండి. గమనిక:–అత్యవసర పరిస్థితుల్లో మహిళలు ఖాళీ సందేశం లేదా మిస్డ్‌కాల్ ఇస్తే తద్వారా పోలీసులు మీ లోకేషన్‌ను కనుగొని మీకు సహాయం చేయగలుగుతారు. ఈ సర్వీస్ భారతదేశమంతటా వర్తిస్తుంది.

# సైబర్ నేరగాళ్ళు మీ డబ్బులు దోచుకున్నారా..?
# ఎవరికి,ఎలా ఫిర్యాదు చేయాలి..?

**హ్యూమన్ రైట్స్,ఢిల్లీ,డిశంబర్, 2024 :**కంప్యూటర్, ల్యాప్‌ట్యాప్, ట్యాబ్లెట్, మొబైల్ ఫోన్ వంటి ఎలక్ట్రానిక్ డివైజ్‌లతో చట్టవిరుద్ధంగా పాల్పడే చర్యలను ఆన్‌లైన్ మోసాలు అంటారు. వీటిని చేయడం చట్టప్రకారం నేరం. ప్రస్తుత కాలంలో సైబర్ కేటుగాళ్ళు క్రెడిట్‌కార్డు, బ్యాంకు ఎకౌంట్ హ్యాకింగ్,ఫిషింగ్,విషింగ్ స్కామ్‌లకు పాల్పడి ప్రజల డబ్బును కొల్లగొడుతున్నారు. ఇలా సైబర్ దాడికి గురైనప్పుడు భారత ఐటీ చట్ట ప్రకారం,దేశంలోని ఏ సైబర్ సెల్‌లోనైనా ఫిర్యాదు చేయవచ్చు. 1.డెబిట్,క్రెడిట్ కార్డు మోసానికి గురైతే ఇలా చేయండి. సైబర్ నేరగాళ్ళ బ్యాంకింగ్,డెబిట్,క్రెడిట్ కార్డు వివరాలను తస్కరించి మోసపూరిత లావాదేవీల ద్వారా డబ్బును కాజేస్తుంటారు. ఫిషింగ లింక్స్,హ్యాకింగ్ వంటి మార్గాల్లో ఇలాంటి మోసాలకు పాల్పడతుంటారు. ఒకవేళ ఈ తరహ బ్యాంకింగ్ మోసాల బారిన మీరు పడితే, పోలీసులకు ఫిర్యాదు చేయడానికంటే ముందు మీ డెబిట్,క్రెడిట్ కార్డును బ్లాక్ చేయాలి. ఆ తరువాత మీ బ్యాంకుకు సమాచారం అందించాలి. బ్యాంకు కస్టమర్ కేర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి. తరువాత పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. 2.వీటిని సిద్దంగా ఉంచుకోవాలి.:- మీరు సైబర్ క్రైమ్ సెల్‌కు ఫిర్యాదు చేసే ముందు, మీ వద్ద అన్ని సపోర్టింగ్ డాక్యుమెంట్స్ ఉండేలా చూసుకోవాలి. గత ఆరు నెలల మీ బ్యాంకు స్టేట్‌మెంట్లు,ఎస్ఎంఎస్‌లు సైబర్ ఫ్రాడ్స్ మీకు పంపిన స్పామ్‌లింకులు, లావాదేవీకి సంబంధించిన వివరాలు సిద్దంగా ఉంచుకుని, ఆ తరువాతే ఫిర్యాదు చేయాలి. అలాగే ఐడికార్డు,అడ్రస్ ప్రూఫ్‌ను కూడా అందజేయాల్సి ఉంటుంది. ఈ విధంగా తగు పత్రాలతో సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలి. 3.ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ ఫిర్యాదు ఎవరైనా ఆన్‌లైన్ మోసానికి గురైతే భారత ఐటీ చట్టం ప్రకారం,దేశంలోని ఏ సైబర్ క్రైమ్ సెల్ కైనా ఫిర్యాదు చేయవచ్చు. అలాగే https://cybercrime.gov.in/ వెబ్‌సైట్ ద్వారా కంప్లైంట్ చేయవచ్చు. 155260 నవంబర్‌కు ఫోన్‌చేసి ఆన్‌లైన్ మోసానికి సంబంధించిన ఫిర్యాదు చేయవచ్చు. అయితే ఈ నంబరు పని దినాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే పనిచేస్తుంది. 4.పోలీస్ కంప్లైంట్ ఆన్‌లైన్ మోసానికి గురైనవారు దేశంలోని ఏసైబర్ సెల్‌లో అయినా ఫిర్యాదు చేయవచ్చు. అందుకు వీలుకాకపోతే సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలి. కచ్చితంగా ఎఫ్ఐఆర్ ఫైల్ అయ్యేటట్లు చూసుకోవాలి. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోతే,నగర కమిషనర్ లేదా జ్యూడిషియల్ మేజిస్ట్రేట్‌ను సంప్రదించాలి. ఈ విషయాలు గుర్తించుకోండి..:- ఆన్‌లైన్ మోసానికి సంబంధించిన ఫిర్యాదు లెటర్‌ను సైబర్ క్రైమ్ సెల్ హెడ్‌కు పంపాల్సి ఉంటుంది. అందులో మీ పేరు, చిరునామా,ఈ-మెయిల్ ఐడీ,ఫోన్ నంబరు వంటి వ్యక్తిగత వివరాలను పొందుపర్చాలి. ఆన్‌లైన్ మోసానికి సంబంధించిన నిర్థిష్ట రుజువులను పత్రాలను సమర్పించాలి. అవే మీ కేసుకు తగిన సాక్ష్యాధారాలుగా ఉపయోగపడతాయి. 72 గంటల్లోగా ఫిర్యాదు చేయాలి...:- కస్టమర్ లేదా బ్యాంక్ ప్రమేయం లేకుండా,మాల్‌వేర్ సైట్‌లు,పబ్లిక్ వైఫై,ఏటీఎం స్కామర్ల వంటి థర్డ్ పార్టీల కారణంగా ఆన్‌లైన్ మోసం జరిగితే 72 గంటల్లోగా బ్యాంకుకు ఫిర్యాదు చేయాలి. అప్పుడే మీకు పరిహారం అందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మోసం జరిగినట్టు గుర్తించిన వెంటనే మీరు బ్యాంకు,సైబర్ క్రైమ్ సెల్‌కు ఫిర్యాదు చేయడం తప్పనిసరి. ఆలస్యం చేస్తే మీరే నష్టపోయే ప్రమాదం ఉంటుంది. ఓ కొలిక్కిరాదు.



**శ్రీ బి. శ్రీకృష్ణ**
సౌత్ ఇండియా చైర్మన్
హెచ్.ఆర్.పి.సి.ఐ.

## భారత ప్రభుత్వం పిల్లల హక్కులపై ఒప్పందంపై ఆమోదం..?

హ్యూమన్ రైట్స్,శ్రీకాకుళం,డిసెంబర్,2024 :భారత ప్రభుత్వం పిల్లల హక్కులపై ఒప్పందాన్ని2-12-1992న ఆమోదించింది. ఐక్యరాజ్యసమితి చైల్డ్ రైట్స్ కన్వెన్షన్(సి.ఆర్.సి.)గా పేర్కొనబడే ఒక ఒప్పందం ఆమోదించింది. ఇందులో పేర్కొన్న బాలల హక్కుల గురించి ప్రత్యేకంగా ప్రచారం చేయడానికి నవంబర్20వ తేదిన 'సి.ఆర్.సి.డే'గా జరుపుతున్నాయి. దాదాపు ప్రపంచ దేశాలన్ని ఈ చారిత్రాత్మక ఒప్పందం నిర్ధేశించిన నియమాలను ప్రమాణాలను పాటిస్తామని అంగీకరించాయి. దీని ప్రకారం18 ఏళ్ళలోపు బాల బాలికల సంరక్షణ,పోషణ ప్రతి ఒక్కరి బాధ్యత. ముఖ్యంగా ప్రభుత్వాల ప్రాధాన్యతా అంశం. బాలల శ్రమను దోచుకోవడం,బాల్యాన్ని నలిపి వేయడం ప్రపంచమంతటా జరుగుతోంది. కాబట్టే బాలల హక్కులపట్ల పెద్దలను చైతన్య పరచాల్సిన అవసరం వచ్చింది. భారత ప్రభుత్వం1992 డిసెంబర్ 2న పిల్లల హక్కులపై ఒప్పందాన్ని ఆమోదించింది.

# రైలులో అత్యవసర సాయం - కంప్లైంట్ కొరకు

## ప్రయాణికులకు అందుబాటులో టోల్ ఫ్రీ నెంబర్లు సమాచారం అందిస్తే అందుబాటులో సేవలు

**హ్యూమన్ రైట్స్,కాకినాడ, డిసెంబర్, 2024 :-** రైలు ప్రయాణం సురక్షితం కానుంది. మహిళలు, చిన్నారులు,వృద్ధులు, రోగబాధితులు ఎవరికైన సమస్య ఎదురైనా క్రమంలో వెంటనే రైల్వేశాఖకు సంబంధించిన నెంబర్లను సంప్రదించండి.

**ఫోన్ చేస్తే సేవలు:-** ఫోన్ చేసి సమస్యను వివరిస్తే తరువాత స్టేషన్‌లో సేవలు అందుతాయి. సుదూరప్రాంతాల పర్యటనకు వెళ్ళేవారికి కూడా రైల్వేశాఖ నెంబర్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.

**అత్యవసర సేవల కోసం 1072 :-** రైలు ప్రమాదాలు సంభవించిన సమయంలో 1072కు ఫోన్ చేయవచ్చు. ఈ నెంబర్‌కు ఫోన్ చేసిన వెంటనే సమీపంలోని రైల్వే పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని సహాయం చేస్తారు.

**అస్వస్థతకు గురైతే 138 :-** రైలులో ఆరోగ్య సమస్యలు వస్తే 138కు ఫోన్ చేస్తే వెసులుబాటును కల్పిస్తారు. మనం ప్రయాణిస్తున్న రైలు ఏ రకమైన వైద్య సహాయం కావాలని వివరాలు తెలిపితే చాలు వెంటనే టిసిలకు సమాచారం అందిస్తారు. ఆ తరువాత స్టేషన్‌లో వైద్యులు అందుబాటులో ఉంటారు. రైలుకు తరువాత స్టేషన్ నిలుపుదల (స్టాపింగ్)లేకున్నా వైద్యసేవలు అందించేందుకు రైలు నిలుపుతారు.

**బోగీల శుభ్రతకు 58888 :-** మన ప్రయాణించిన రైలు బోగీలో అపరిశుభ్రంగా ఉంటే 58888 నెంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. ఇలా చేస్తే వెంటనే రైల్వే సిబ్బంది బోగీలను శుభ్రపరచి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చుతారు.

**చిన్న పిల్లల కోసం 1098 :-** చిన్నారులకు సంబంధించిన వైద్య సేవలు అందించేందుకు రైల్వే శాఖ 1098 ఫోన్ నెంబర్‌ను అందుబాటులో ఉంచారు. ఈ నెంబర్‌కు ఫోన్ చేసి సాయం పొందవచ్చు.

**182తో దొంగలకు ఆటకట్టు :-** రైలులో దొంగలు,పోకిరీల ఆగడాలను అడ్డుకొని వారిని ఆట కట్టించేందుకు రైల్వేశాఖ 182 నెంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. మనం ప్రయాణిస్తున్న బోగీ వివరాలు తెలిపితే తరువాత స్టేషన్‌కు రైలు చేరుకొగానే రైల్వే పోలీసులు సిద్దంగా ఉంటారు. ఫిర్యాదులు మేరకు చర్యలు చేపడతారు.

**మహిళల కోసం 1091:-** రైలులో ప్రయాణించే మహిళల కోసం ప్రత్యేకంగా 1091ఫోన్ నెంబర్ ఏర్పాటు చేశారు.రైలు ప్రయాణంలో ఎటువంటి సమస్య వచ్చిన ఈ నెంబర్‌కు ఫోన్ చేయ్యడం వలన వెంటనే రైల్వే అధికారులు స్పందించి సమస్య పరిష్కరిస్తారు.

**రిజర్వేషన్ సమాచారం కోసం 139:-** మనం తీసుకున్న టికెట్ సంఖ్యను(పిఎన్ఆర్‌ను) జతచేసి 139కు ఎస్ఎంఎస్‌ను పంపిస్తే మనకు కావలసిన వివరాలు వెంటనే అందుతాయి.

**రైల్వే సిబ్బందిపై ఫిర్యాదుకు 155210:-** రైల్వే ప్రయాణికుల కోసం దక్షిణ మధ్యరైల్వే మరో సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రయాణికులతో రైల్వే ఉద్యోగులు,సిబ్బంది ఎవరైనా అనైతిక ప్రవర్తన దురుసుతనం, అసభ్యకరంగా మాట్లాడడం,అవినీతికి పాల్పడటం లాంటివి చేస్తే వెంటనే 155210 అనే టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయ్యలి అని తెలిపింది. టికెట్ బుకింగ్ కార్యాలయాలు, రైల్వేలో తనిఖీ అధికారులు ఐఆర్‌సిటిసి ఉద్యోగులు ఇలా రైల్వేతో సంబంధం ఉన్నవారిపై ఫిర్యాదు చేయవచ్చు.



**నీలం సుషన్ దేవ్‌కుమార్**
స్టేట్ చైర్మన్ క్రిష్టియన్ మైనార్టీస్ సెల్

### వాహనదారుల కొరకు హమ్‌సఫర్ పాలసీ ప్రారంభం:కేంద్రం

**హ్యూమన్ రైట్స్,ఢిల్లీ,డిశంబర్,2024:-** జాతీయ రహదారుల వెంబడి వాహనదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టిసారించిన కేంద్రప్రభుత్వం కీలక విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో పరిశుభ్రమైన టాయిలెట్లు,బేబీ కేర్ రూమ్‌లతోపాటు మరిన్ని సౌలభ్యాలు కల్పిస్తూ హమ్‌సఫర్ పాలసీని ఆవిష్కరించింది. కేంద్ర రాష్ట్ర రవాణా, రహదారులశాఖ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ పాలసీని ప్రారంభించారు. హమ్‌సఫర్ పాలసీ ప్రారంభం సందర్భంగా నితిన్ గడ్కరీ మాట్లాడుతూ హమ్‌సఫర్ బ్రాండ్ దేశ హైవే నెట్‌వర్క్‌లో ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందిస్తుందని అన్నారు.ప్రయాణికులు,డ్రైవర్లకు అత్యంత భద్రత కల్పిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జాతీయ రహదారుల వెంబడి సౌకర్యాలకు పర్యాయపదంగా మారుతుందని ఆయన అన్నారు. జాతీయ రహదారుల వెంబడి నాణ్యమైన, ప్రామాణికమైన సేవలను అందించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. హైవే నెట్‌వర్క అంతటా అత్యున్నత స్థాయి సౌకర్యాలను అందించేందుకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. అందరికీ వేగవంతమైన చక్కటి అనుభూతితో నిరంతరాయ ప్రయాణాలను అందించడానికి కేంద్రం సంసిద్ధంగా ఉందన్నారు. సౌకర్యాలు చూద్దాం:-హమ్‌సఫర్ పాలసీలో భాగంగా జాతీయ రహదారుల వెంబడి క్లీన్ టాయిలెట్‌లు, బేబీకేర్ రూమ్‌లు,దివ్యాంగులకు వీల్‌ఛైర్లు,ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు,పార్కింగ్ స్థలాలు, ఇంధన ఫిల్లింగ్ కేంద్రాల్లో డార్మిటరీ సేవలు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఈ విధానం హైవే వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటుందని కేంద్రం పేర్కొంది. వాహనదారులకు సురక్షితమైన ఆనందదాయకమైన అనుభూతిని అందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తుంది. మరోవైపు ఈ విధానం వ్యవస్థాపకులకు సాధికారత అందిస్తుందని ఉద్యోగాల సృష్టి జీవనోపాధిని మెరుగుపరచడంలో తోడ్పాటు నిస్తుందని కేంద్రం భావిస్తోంది.

# కొన్ని ముఖ్యమైన సెక్షన్లు తెలుసుకుందాం...

IPC సెక్షన్: 166 A ప్రకారం....: ఏదైనా సందర్భంలో మీరు ఫిర్యాదు నమోదు చేయడానికి పోలీసు స్టేషన్‌కి వెళ్లినప్పుడు ఏ పోలీసు అధికారి మీ పిర్యాదు నమోదు చేయడానికి నిరాకరించాలేరు...అతను అలాచేస్తే పై అధికారి పిర్యాదు చేయవచ్చు నేరం రుజువు అయితే కనీసం 6 నెలలు నుండి 1 సంవత్సరం వరకు జైలు శిక్ష లేదా ఉద్యోగం తొలగింపు సమస్యలు ఏదుర్కోవచ్చు...

CRPC సెక్షన్: 154 ప్రకారం....: FIR కాఫీని ఫిర్యాదు దారునికి పోలీసులు ఉచితంగా ఇవ్వాలి....సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అన్ని FIRలను పట్టణ ప్రాంతంలో 24 గంటలలోపు మరియు గ్రామీణ ప్రాంతంలో 72 గంటలలోపు Online లో అప్ లోడ్ చేయాలి....

CRPC సెక్షన్: 160 ప్రకారం....:నోటి మాటల ద్వారా కాని ఫోన్ ద్వారా కాని విచారణనలో భాగంగా పోలీసు స్టేషన్‌కు రమ్మని హెచ్చరిస్తే లేదా భయపెడితే లేదా బలవంతం పెట్టిన, పోలీసు స్టేషన్‌కు రావాలి అని అన్నా.., నోటీసులు ఇవ్వనిది పోలీసు స్టేషన్‌కు వెళ్ళవలసిన అవసరం లేదు.... లేదా న్యాయవాది సలహ తీసుకొని వెళ్ళండి...

IPC సెక్షన్: 33 / సెక్షన్: 331 ప్రకారం....:నేరం ఒప్పుకొమని కొట్టడం కాని నేరం ఎలా చేశావో చెప్పమని కొట్టడం కాని చెస్తే సంబంధిత వ్యక్తిని మేజిస్ట్రేట్ ముందార హాజరు పరచిన్నప్పుడు పోలీసులు కొట్టిన్నారు అని మేజిస్ట్రేట్ గారికి తెలియజేసినప్పుడు మెడికల్ పరీక్ష అనంతరం నిజమని తేలితే సంబంధిత పోలీసు అధికారుల మీద కేసు నమోదు చేయడం జరుగుతుంది...

IPC సెక్షన్: 330/ప్రకారం....:పోలీసులు కొట్టినప్పుడు గాయాలు అయితే 10 సంవత్సరాలు శిక్ష మరియు కేసు నమోదు చేయడం జరుగుతుంది...

CRPC సెక్షన్: 161 (3) ప్రకారం....:స్టేట్మెంట్ లోని సాక్షులు వెల్లడించిన విషయాలు పోలీసులకు ప్రధానమైన సాక్ష్యంగా పరగనించబడవు..ఈ సెక్షన్ క్రింద పోలీసులకు ఒక వ్యక్తి ఏ కారణంగానైన అబ్దపు సంగతులు చెప్పిన అతనిపై ఏటువంటి కేసు నమోదు చేయడానికి వీలు లేదు...కాని కోర్టులో దురుద్దేశ్యంతో తప్పుడు సాక్ష్యం చెప్పబడిన తప్పుడు సాక్ష్యంగా రుజువు అయిన వేరొకరిపై క్రిమినల్ చర్యలకు కారకులు అయితే మాత్రం తప్పుడు సాక్ష్యం చెప్పినవారు శిక్ష నుండి తప్పించుకోలేరు.... IPC,U/S: 96,97,98 ప్రకారం...:ముఖ్యంగా ప్రతి వ్యక్తికి తనను తను కాపాడుకోవాలనే స్పృహ ఎప్పటికీ ఉంటుంది..తనను తాను కాపాడుకోవడానికి (ఆత్మ రక్షణ) కోసం చేసే చర్య తీవ్రంగా పరగనించబడవు అని చట్టం స్పష్టంగా తెలియజేస్తుంది...

Police Act: 1861 సెక్షన్: 22 ప్రకారం....:ఏ పోలీసు అధికారి అయిన యూనిఫాంలో ఉన్నలేకున్నా డ్యూటీ చేయాల్సిందే,అంటే ఆ పోలీస్ అధికారికి ఎవరైనా కంప్లైంట్ చేసినప్పుడు... తను డ్యూటీలో లెనాని/ మీకు ఏలాంటి సహయం చేయలేను అని బాధితులకు చెప్పకూడదు...

## పోలీసులు ఈ సెక్షన్‌కు విరుద్ధంగా ప్రవర్తించడం చట్టరీత్య నేరం...

క్రిమినల్ కోడ్, సెక్షన్: 46 ప్రకారం...:6 గంటల తర్వాత మరియు ఉదయం 6 గంటల ముందు, భారత పోలీసులు ఎంత తీవ్రమైన నేరం చేసిన ఏ మహిళను అయిన అరెస్టు చేయలేరు...పోలీసు అలా చేస్తే అరెస్టు చేసిన పోలీసు అధికారిపై ఫిర్యాదు చేయవచ్చు... ఇది పోలీసు అధికారి ఉద్యోగానికి హనికల్గించవచ్చు...

IPC సెక్షన్: 498: ప్రకారం....:ఒక మహిళ యెక్క భర్త లేదా ఆమె బంధువులు, ఆమెకు హింసకు గురిచేస్తే నిజమని కోర్టు విచారణలో తెలిస్తే 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు జరిమాని పడవచ్చు....IPC సెక్షన్: 498 ప్రకారం....:భార్య, భర్త మీద తప్పుడు కేసు పెట్టిన కోర్టు విచారణ అనంతరం కోర్టులో కేసు కొట్టివేయబడితే భర్త విడాకులు కోరవచ్చు.... 1) Cruetity. 2) Mentalillness. క్రింద విడాకులు మంజూరు చేయాలని సుప్రీంకోర్టు Civil Appeal No.8871/2019. SLP(Civil) 1981/2019. పేర్కొన్నది.....

భారత శిక్షాస్మృతి, సెక్షన్: 506 ప్రకారం....:ఏ వ్యక్తి అయిన క్రిమినల్ బెదిరింపులకు పాల్పడినా నేరానికి 2 సంవత్సరాలు జైలుశిక్ష లేదా జరిమాన లేదా రెండు విధించబడాతాయి....

సెక్షన్: 420 ప్రకారం....:డబ్బు మోసం, బప్పందాని ఉల్లంఘించడం, మోసం చేసే ఉద్దేశ్యంతో ఏదైనా విలువైన పత్రాని ఫోర్జరీ సంతకాలు చేయడం లేదా వ్యక్తికి నష్టం కల్గించడం చేస్తే నమోదు చేయవచ్చు...ఈ విభాగం క్రింద 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు జరిమానా ఉంటుంది.



**శ్రీ డి. విజయకుమార్**

నేషనల్ వర్కింగ్ కమిటీ చైర్మన్

హెచ్.ఆర్.పి.సి.ఐ.

# మానవ హక్కుల పరిరక్షణ చట్టం 1993-నిర్వచనాలు...!

ప్రాథమిక (ప్రిలిమినరీ)

**1. సంగ్రహ నామము, పరిధి, ప్రారంభం!**

1. ఈ చట్టాన్ని మానవ హక్కుల పరిరక్షణ చట్టం,1993 అంటారు.

2. ఈ చట్టాన్ని భారతదేశానికంతటికీ వర్తిస్తుంది. జమ్మూకాశ్మీర్ రాష్ట్రానికి వర్తించే రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్‌ని లిస్ట్ 1 లేక లిస్ట్ 2 లో పేర్కొన్న విషయాలన్నింటికి కూడా ఈ చట్టం వర్తిస్తుంది.

3. ఈ చట్టాన్ని భారతదేశ పార్లమెంట్ తయారు చేసింది. ఈ చట్టాన్ని జనవరి 8–1994రోజున తయారు చేశారు. సెప్టెంబర్ 28–1993 రోజు నుంచి అమల్లోకి వచ్చేట్టుగా ఈ చట్టాన్ని తయారు చేశారు.

**2. నిర్వచనాలు :**

**అధ్యక్షులు అంటే ఎవరు (1బి)**

జాతీయ కమిషన్ అధ్యక్షులను (ఛైర్‌పర్సన్) లేక రాష్ట్ర కమిషన్ అధ్యక్షులను వాటికి వర్తించినంత వరకు వాటి అధ్యక్షులు అంటారు.

**కమిషన్ అంటే ఏమిటి (1సి)**

ఈ చట్టంలోని సె.3 ప్రకారం ఏర్పాటు చేయబడిన కమిషన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ అంటారు.

**మానవ హక్కులంటే ఏమిటి (1డి)**

భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పొందుపరచి అబయమీయబడిన వ్యక్తి జీవితం, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం గౌరవం లేక యింకా అంతర్జాతీయ ఒప్పందాలలో పొందు పరచి భారతదేశ కోర్టులలో అమలు పరిచే అవకాశం వున్న ఈ హక్కులన్నీ మానవహక్కులే.

**మానవ హక్కులంటే –** వ్యక్తి జీవితం, స్వాతంత్ర్యం, సమానత్వం గౌరవం భారత రాజ్యాంగంచే అభయం ఈయబడి, అంతర్జాతీయంగా పొందుపరచబడి, ఒప్పందాలలో భారతదేశ కోర్టులలో అమలుపరిచే అవకాశం వున్న హక్కులు.

**మానవ హక్కుల కోర్టులంటే ఏమిటి (1ఇ)**

ఈ చట్టంలోని సె.30 ప్రకారం ఏర్పాటు చెయబడిన కోర్టులని మానవ హక్కుల కోర్టులంటారు.

**మైనారిటీ జాతీయ కమిషన్ అంటే ఏమిటి (1హెచ్)**

మైనారిటీ జాతీయ కమిషన్ చట్టం, 1992లోని సె.3 ప్రకారం ఏర్పాటైన సంస్థని మైనారిటీ జాతీయ కమిషన్ అంటారు.

**షెడ్యూల్డ్ కులాల, జాతుల జాతీయ కమిషన్ అంటే ఏమిటి (1ఐ)**

రాజ్యాంగంలోని అర్టికల్ 338లో పేర్కొన్న కమిషన్ షెడ్యూల్డు కులాల, జాతుల జాతీయ కమిషన్ అని అర్థం.

**మహిళా జాతీయ కమిషన్ అంటే ఏమిటి (1జె)**

మహిళా జాతీయ కమిషన్ చట్టం, 1990లోని సె.3 ప్రకారం ఏర్పాటు చేయబడిన మహిళా జాతీయ కమిషన్ అని అర్థం.

**రాష్ట్ర కమిషన్ అంటే ఏమిటి (1 ఎన్)**

ఈ చట్టంలోని సె.21 ప్రకారం ఏర్పాటు చేయబడి కమిషన్ని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ అంటారు.

**శ్రీ పి. సందీప్**
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఛైర్మన్
హెచ్.ఆర్.పి.సి.ఐ.



# పోలీసులు ఫోన్ చేస్తే తీసుకోవలసిన చర్యలు

అరెస్ట్ చేసిన తరువాత పోలీస్ వారికి ప్రజలను కొట్టే అధికారం లేదు. ఒకవేళ మిమ్మల్ని కొడితే పోలీస్ ఆక్ట్ 1861సెక్షన్ 29 ప్రకారం ఆ పోలీస్ అధికారికి 3నెలల జైలుశిక్ష లేదా జరిమానా లేదా జరిమానా మరియు శిక్ష వేయవచ్చు. అరెస్ట్ చేసిన క్షణం నుండి కోర్ట్‌లో ప్రవేశపెట్టేదాకా మీ పూర్తి బాధ్యత రక్షణ ఒకవేళ మీకు ఏమి జరిగిన పూర్తి బాధ్యత పోలీస్ వారిదే అందుకే అరెస్ట్ చేసే సమయంలోనే మెమో ఆప్ అరెస్ట్(పేపర్) వ్రాయించాలి. సిఆర్‌పిసి సెక్షన్ 41బి,సి,డి ప్రకారం మీద రాయమని అడగాలి ఎలా అంటే నేను పలానా పోలీస్ అధికారిని పలానా వ్యక్తిని పలానా నేరం కింద అరెస్ట్ జరుగుతుంది ఆ సమయంలో అరెస్ట్ చేయబడిన వ్యక్తి ఆరోగ్య పరిస్థితి అతనికి ఎమైనా స్వల్ప లేదా తీవ్ర గాయాలు ఉన్నాయా అతని దగ్గర వుండే వస్తువులు మొత్తం పేపర్‌లో రాసి అతని బంధువులు లేదా శ్రేయోభిలాషులు లేదా సమాజంలో మంచి పేరు ఉన్న వ్యక్తి సంతకం,అరెస్ట్ చేసే పోలీస్ అధికారి సంతకం, అరెస్ట్ చేసిన వ్యక్తి యొక్క సంతకం కూడా ఖచ్చితంగా పేపర్‌లో రాయాలి దీన్నే మేమో అప్ అరెస్ట్ అంటారు. అరెస్ట్ చేసిన 24 గంటలోపే మెజిస్ట్రేట్ లేదా కోర్టులో ఖచ్చితంగా ప్రవేశపెట్టాలి. ఏ పోలీసు అయినా మిమ్మల్ని స్టేషన్‌కి రండి అని ఫోన్ చేస్తే ముందు ఆ అధికారిని ఇలా అడగండి సిఆర్‌పిసి సెక్షన్ 169,170,50,ల ప్రకారం నోటీసులు సర్వ్ చేయమని వినయంగా కోరుచున్నాను అని చెప్పండి. లేదా వారు ఫోన్ చేసిన మొబైల్ నంబర్‌కు మెసేజ్ చెయ్యండి. వివిధ హైకోర్టులలో అరెస్టు సమయంలో సంబంధిత పోలీసు అదికారులు కొట్టడం జరిగింది. వారి మీద రిట్స్ వేయడం జరిగింది. వివిధ కోర్టులు శిక్ష వేయడం జరిగింది.



**శ్రీ బాలరాజు గౌడ్**
స్టేట్ వైస్ చైర్మన్, తెలంగాణా
హెచ్.ఆర్.పి.సి.ఐ.

# అధికారుల పాటించాల్సి నియమావళి ఐ.రా.స

హ్యూమన్ రైట్స్,కాకినాడ,డిసెంబర్,2024:- శాసనాన్ని అమలుచేసే అధికారుల కోసం ఐక్యరాజ్యసమితి జారీ చేసిన ప్రవర్తనా నియమావళి.

ఆర్టికల్:-1, చట్ట వ్యతిరేకమైన చర్యలకి వ్యతిరేకంగా అందరు వ్యక్తులను కాపాడడానికి శాసనాలని అమలు చేసే అధికారుల ఎప్పుడూ సన్నద్ధులై చట్టం నిర్ధేశించిన తమ విధులని నిర్వర్తించి, సేవలని అందించాలి. ఈ విధులని నిర్వర్తించే క్రమంలో అధికారులు వృత్తిపరం గా అత్యున్నత నైపుణాన్ని ప్రదర్శించాలి.

ఆర్టికల్ :-2, తమ విధులని నిర్వర్తించే క్రమంలో వ్యక్తుల గౌరవాన్ని, మానవ హక్కులని శాసనాన్ని అమలు చేసే అధికారులు రక్షించాలి.

ఆర్టికల్ :-3,అవసరమైనప్పుడు అధికారుల బలాన్ని ఉపయోగించ వచ్చు. కానీ అది విధులని నిర్వర్తించడానికి అవసరమైన మేరకే ఉపయోగించాలి.

ఆర్టికల్ :-4, రహస్య విషయాలను రహస్యంగానే వుంచాలి విధులపరంగా గానీ న్యాయపరంగాగానీ అవసరమైనప్పుడు మాత్రమే బహిర్గతపరచాలి.

ఆర్టికల్ :-5, ఏ వ్యక్తిని కూడా అవమానవీయ చర్యలకు గురి చెయ్యకూడదు. ఏ అధికారి ప్రోత్సహించకూడదు. ఉపేక్షించకూడదు.

ఆర్టికల్ :-6 తమ అధీనంలో వున్న వ్యక్తుల ఆరోగ్యానికి పూర్తి రక్షణని శాసనాలని అమలు చేసే అధికారాలు కల్పించాలి. అవసరమైనప్పుడు చర్యలని వెంటనే చేపట్టాలి.

ఆర్టికల్:-7,శాసనం అమలు చేసే అధికారుల ఎలాంటి అవినీతికి పాల్పడకూడదు. అలాంటి చర్యలని వాళ్ళు వ్యతిరేకించాలి.

ఆర్టికల్ :-8, అమలులోవున్న శాసనాలని ఈ ప్రవర్తనా నియమావళి అధికారుల గౌరవించాలి. వీటి ఉల్లంగనలని సమర్ధవంతంగా వాళ్ళ శక్తి మేరకు ఎదుర్కొవాలి. ఈ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగిందని గానీ, జరుగుతోందనిగానీ ఎవరైనా అధికారికి సహేతుకంగా అన్పిస్తే ఆ విషయాన్ని వెంటనే పై అధికారులకి తెలియజేయాలి. అవసరమైన సందర్భాలలో అధికారం వున్న ఇతర అధికారులకి తెలియజేయ్యాలి.

**శ్రీ ఎస్. జాన్ మార్క్**
స్టేట్ వైస్ చైర్మన్, తెలంగాణా
హెచ్.ఆర్.పి.సి.ఐ.



# మానవహక్కుల జాతీయ కమీషన్ ఏర్పాటు?

**మానవహక్కులు అంటే రాజ్యాంగం ద్వారా పూచీ ఇవ్వబడిన, లేదా అంతర్జాతీయ ఒడంబడికలో ఇమిడి వుండి భారతీయ న్యాయస్థానాల ద్వారా అమలు చేయబడు జీవితానికి స్వేచ్ఛకు, సమానతకు,వ్యక్తిగత గౌరవానికి సంబంధించిన హక్కులు.వీటిని పరిరక్షించుటే కమీషన్ ముఖ్య ఉద్దేశ్యం.**

(1) ఈ చట్టము కింద అప్పగింపబడిన విధులను నిర్వహించ డానికి, ప్రదత్తం కాబడిన అధికారములను అమలు చేయుటకు మానవహక్కుల జాతీయ కమీషను అను పేరిట ఒక కమీషనును కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది. ఇటువంటి కమీషనులో సర్వోన్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా ఉండిన వ్యక్తి అధ్యక్షుడిగా నియమింపబడతారు.

(2) సభ్యులుగా :-సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా ఉన్న లేదా ఉండిన వ్యక్తి సభ్యుడిగాను, ప్రధాన న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న లేదా ఉండిన వ్యక్తి సభ్యుడిగాను, మానవహక్కులకు సంబంధించిన పరిజ్ఞానం వున్న లేదా వీటికి సంబంధించిన వ్యవహారికానుభవం వున్న వ్యక్తుల నుండి నియమింపబడిన ఇద్దరు వ్యక్తులు సభ్యులుగా ఉంటారు.

(3) సెక్షన్(బి) నుండి (జె) వరకున్న క్లాజులలోని విధులను అమలుపరచడానికి అల్పసంఖ్యాక వర్గ జాతీయ కమీషను అధ్యక్షుడు,

(షెడ్యూల్డు కులాల జాతీయ కమీషన్,షెడ్యూల్డు తెగల జాతీయ కమీషన్) మహిళల జాతీయ కమీషను అధ్యక్షులు ఈ కమీషనులో సభ్యులుగా భావింపబడతారు.

(4) కమీషను అప్పగించిన అధికారాలు అమలుచేయడానికి, విధులను నిర్వహించడానికి ప్రధాన కార్యనిర్వహణాధికారిగా ఒక ఉన్నత కార్యదర్శి ఈ కమీషనుకు వుంటారు. (సెక్షన్ 40-బి కింద న్యాయ విధులను తప్ప నియమావళిని చేసే అధికారం) సందర్భాన్ని బట్టి కమీషన్ లేదా అధ్యక్షుడు దానిని ప్రాతినిధ్యం ఇవ్వవచ్చు.

(5) కమీషను ప్రధాన కార్యస్థానం ఢిల్లీలో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వము యొక్క పూర్వానుమతితో కమీషను దేశంలోని ఇతర ప్రదేశములలో కూడా ఆఫీసులను ఏర్పాటుచేస్తుంది.

అధ్యక్షుని మరియు సభ్యులు నియామకం:- అధ్యక్షుడు (సభ్యులు) రాష్ట్రపతి చేవ్రాలు, ముద్ర కింద జారీ చేయబడిన అధిపత్రం ద్వారా రాష్ట్రపతిచే నియమింపబడతారు. ఈ సెక్షన్ క్రింద.(1)ప్రధానమంత్రి -అధ్యక్షుడిగా,(2)లోక్‌సభ అధ్యక్షుడు - సభ్యుడిగా,(3)భారత ప్రభుత్వ గృహమంత్రిత్వశాఖకున్న మంత్రి - సభ్యుడిగా,(4)లోక్‌సభలో ప్రతిపక్షనాయకుడు -సభ్యుడిగా,(5) కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్‌లో ప్రతిపక్ష నాయకుడు -సభ్యుడిగా,(6)కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్‌లో ఉపాధ్యక్షుడు -సభ్యుడిగా ఉన్న కమిటీచే సిఫారసు చేయబడిన తరువాతనే ప్రతి నియామకము చేయబడుతుంది.

అయితే మరింకా భారత ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించిన మీదటనే తప్ప సర్వోన్నత న్యాయస్థానము యొక్క న్యాయమూర్తిని లేదా ఉన్నత న్యాయస్థానము యొక్క న్యాయమూర్తిని సభ్యునిగా నియమించరాదు.

(2)కేవలము (ఉపసెక్షన్ (1)లో మొదటి సదుపాయం మేరకు కమిటీలో ఏ సభ్యుడి స్థానం ఖాళీ అయితే) అధ్యక్షుడి లేదా ఏ సభ్యుడి నియామకమయినా చెల్లుబాటు అవుతుంది.



**శ్రీ ఎన్.ఎన్. ప్రసాద్**
స్టేట్ ఎడ్యుకేషనల్ వైస్ చైర్మన్
హెచ్.ఆర్.పి.సి.ఐ.

## హ్యూమన్ రైట్స్ పేరు చెప్పి మిమ్ముల్ని ఇబ్బంది పెడుతున్నారా...? టోల్‌ఫ్రీకి ఫిర్యాదు చేయండి...!

హ్యూమన్ రైట్స్,హైదరాబాద్,డిశంబర్,2024 :- హ్యూమన్ రైట్స్ ప్రతినిధులని ఎవరైనా మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారా...? అయితే వెంటనే హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా టోల్‌ఫ్రీ నెంబర్‌కు **9505554666** నెంబర్‌కు ఫిర్యాదు చేయండి. ఆ వివరాలను ఒక కాగితంపై వ్రాసి లిఖితపూర్వకంగా మీరు ఫిర్యాదును ప్రతీ జిల్లాలో ఉన్న హెచ్‌ఆర్‌పిసిఐ ఛైర్మన్‌లకు అందించండి. వారు మీకు సహాయం చేస్తారు. దానిపై లీగల్ కమిటి సభ్యులు వాటిని పరిశీలించి వెంటనే నేషనల్ ఛైర్మన్ ఆదేశాల మేరకు హెచ్‌ఆర్‌సి కమిషన్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి వెంటనే న్యాయం జరిగేలా సంస్థ కృషిచేస్తుంది. అంతే కాకుండా వారి వివరాలను పత్రికాముఖంగా వారిపై కథనాలను ప్రచురపరుస్తాము. వాటిని నిరోధించే క్రమంలో హ్యూమన్ రైట్స్ పత్రిక సహాయపడుతుంది.

# ఇంజక్షన్ ఆర్డర్ అంటే ఏమిటి..? దానిలో రకాలు..?

హ్యూమన్ రైట్స్,డిశంబర్,కాకినాడ,2024 :- ఇంజక్షన్ ఆర్డర్ అనే నిషేధ ఉత్తర్వు(ఆజ్ఞ) పదాన్ని తరుచు వింటుంటాం సివిల్ తగదాల్లో ఇంజక్షన్ ఆర్డర్ చాలా ముఖ్యమైనది. ఆస్తి అమ్మకాన్ని కొనుగోలుకు మరియు ఆక్రమణను నిషేదిస్తుంది. ఇంజక్షన్ ఆర్డరును తెలుగులో నిషేధ ఉత్తర్వు అని పిలుస్తారు. కోర్టు ఇచ్చిన నిషేధ ఉత్తర్వును దిక్కరిస్తే (ఉల్లంగిస్తే) జైలు శిక్ష లేక జరిమానా లేక రెండు కూడా విధించవచ్చు. **ఇంజక్షన్ అంటే ఏమిటి..?** ఆస్తి మీది అయి ఉండి ఇతరులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేయుచున్న లేక మీ ఆస్తిని ఇతరులు మాది అని అమ్మడానికి ప్రయత్నం చేయుచున్న లేక మీ ఆస్తిని మీరు అమ్మకపోయిన ఇతరులు కొనడానికి ప్రయత్నం చేయుచున్న లేక మీ ఆస్తిని ఇతరులు నా ఆస్తి అని మీతో గొడవలు చేయుచున్న కోర్టును ఆశ్రయించి అమ్మడాన్ని గాని కొనడాన్ని ఆక్రమణకు గానీ నిషేదిస్తూ తాత్కలిక నిషేద ఉత్తర్వులు పొందవచ్చు. మీ పొరుగువారు ప్రతీరోజు అర్ధరాత్రి బిగ్గరగా సంగీతాన్ని వాయిస్తూ మీకు ఇబ్బంది పెడుతున్న సందర్భంలో మీరు పరిస్థితిలో జోక్యం చేసుకోవాలని న్యాయమూర్తిని అడగడానికి కోర్టుకు వెళ్లడానికి ప్రయత్నించవచ్చు. మరియు సమస్యాత్మకమైన రీతిలో ప్రవర్తించకుండా అప్రియమైన పార్టీని బలవంతం చేయవచ్చు. అలా చేయడానికి మీరు ఒక ఉత్తర్వును దాఖలు చేస్తారు. నిషేధం అనేది న్యాయస్థానం విధించే చట్టపరమైన పరిష్కారం సరళంగా చెప్పాలంటే ఒక ఉత్తర్వు అంటే ఒక నిర్దిష్ట చర్యకు పార్టీలలో ఒకడు ఏదో ఒకటి చేయ్యాలి.లేదా ఏదైన చేయకుండా ఉండాలి. కోర్టు తన నిర్ణయం తీసుకున్న తర్వాత పార్టీలు ఈ తీర్పుకి కట్టుబడి ఉండాలి. పార్టీ నిషేధాన్ని పాటించడంలో విఫలమైతే కఠినమైన ద్రవ్య జరిమానాలు మరియు కొన్ని సంధర్భాలలో జైలు శిక్షలు కూడా ఉండవచ్చు. అవసరాలు చాలా న్యాయపరిధులలో కోర్టు నిషేదాన్ని మంజూరు చేయ్యకపోతే వారు కోలుకోలేని గాయం కలిగిస్తారని నిరూపించగలిగితే తప్ప నిషేదాన్ని మంజూరు చేయ్యరు. కోలుకోలేని గాయం అంటే ఒక పార్టీకి కలిగే హని చాలా ఘోరంగా ఉంది అందువల్ల ద్రవ్య లేక ఇతర రకాల చెల్లింపులు పరిస్థితులను ఎదుర్కొవడానికి తగిన ప్రతిఫలం కాదు. అదనంగా ఇతర పరిహారం అందుబాటులో లేదని పార్టీ చూపించాలి. అంతేకాకుండ పార్టీ పార్టీల ప్రయోజనాలను కోర్టు సమతుల్యం చేస్తే బెలన్స్ నిషేధాన్ని కోర్టు పార్టీకి అనుకూలంగా ఉంటుంది. **వివిధ రకాల ఇంజక్షన్ ఆర్డర్స్..:**ప్రాధమిక నిషేధం తాత్కలిక నిరోధక ఉత్తర్వు మరియు శాశ్వత నిషేధం ప్రాధమిక నిషేధం అనేది విచారణకు ముందు పార్టీకి ఇవ్వబడుతుంది. పూర్తి విచారణ ఇంకా జరగనందున న్యాయస్థానాలు సాధారణంగా ఈ రకమైన నిషేధాన్ని జారీ చేయడానికి ఇష్టపడవు తప్పా ఇది ఖచ్చితంగా అవసరం. మరియు ప్రాధమిక నిషేదం లేకుండా గొప్ప నష్టం జరగవచ్చు. మరోరకమైన నిషేదాన్ని తాత్కలిక నిరోధక క్రమం అంటారు. ఈ రకమైన నిషేధం సమయం మరియు పరిధిలో చాలా పరిమితం తాత్కలిక నిషేధం ఉత్తర్వు యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే ప్రాధమిక నిషేధాన్ని మంజూరు చేయ్యాలా వద్దా అని నిర్ణయించడానికి ఈ విషయాన్ని సమీక్షించడానికి కోర్టుకు సమయం ఇవ్వడం మరోవైపు ఈ విషయానికి సంబంధించి విచారణ తర్వాత శాశ్వత నిషేధం ఇవ్వబడుతుంది. ప్రాధమిక నిషేధం - తాత్కలిక నిరోధక ఉత్తర్వు : తర్వాత శాశ్వత నిషేధాన్ని జారీచేయవచ్చు. శాశ్వత నిషేధం మంజూరు చేయబడితే పార్టీ చర్యను ఆపివేయాలి. లేదా శాశ్వతంగా ఒక నిర్దిష్ట మార్గంలో పనిచేయడం ప్రారంభించాలి. పరిష్కారం వరకు ఆస్తిని రక్షించడం ఈ పరిష్కారం చివరి వరకు ఈ ఆస్తి మొత్తాన్ని ట్రాక్ చేయడం ముఖ్యం ఇది కష్టం ముఖ్యంగా ఆస్తులు రెండు పేర్లలో లేకపోతే మీ మాజీ భాగస్వామి కోర్టు యొక్క ఉత్తర్వులను చుట్టు ముట్టడానికి మీ ఆస్తిని దాచడానికి అమ్మడానికి లేదా ఇవ్వడానికి ప్రయత్నించవచ్చు. మీ ఆస్తిని రక్షించడానికి మీరు చేయగలిగేవి ఉన్నాయి. ఉదా:- మినహాయింపు నిషేదాన్ని పొందడం ద్వారా షరతులు ల్యాండ్ టైటిల్స్ ,కార్యాలయాల్లో మీ ఆస్తిపై చట్టపరమైన నోటీసు మినహాయింపు మీకు ఆ ఆస్తిపై ఆశక్తి ఉందని హెచ్చరిక ప్రజలకు చెబుతుంది. ఇంజక్షన్ ఆర్డర్ తొలగించబడే వరకు ఆస్తిని అమ్మలేరు. కొనలేరు. ఈ విధానం ఎల్లప్పుడు సాధ్యం కాకపోవచ్చు. మీకు భూమిపై ఆశక్తి ఉందని ల్యాండ్ టైటిల్స్ కార్యాలయంలో రిజిస్ట్రార్‌ను తప్పక చూపించాలి. న్యాయస్థానం ఉత్తర్వు అనేది ఎవరైన కొన్ని పనులు చెయ్యకుండా ఆపుతుంది. ఆస్తులను విక్రయించకుండా నిరోధించడానికి కోర్టు నుండి నిషేధాన్ని పొందడం సాధ్యం అవుతుంది. మీ మాజీ భాగస్వామికి మీ ఉమ్మడి ఆస్తులలో భాగమైన ఆస్తులను అమ్మడం,బదిలి చేయడం లేదా ఇవ్వడం అని మీరు విశ్వసిస్తే మీరు వెంటనే చర్య తీసుకొవాలి.



**శ్రీ జి. హనుమంతరావు**
డిస్ట్రిక్ చైర్మన్, నెల్లూరు
హెచ్.ఆర్.పి.సి.ఐ.

## జిల్లా కలెక్టర్‌కు మీ సమస్యలపై ఎలా ఫిర్యాదు చేయాలి..?

**హ్యూమన్ రైట్స్,కాకినాడ,డిశంబర్,2024:-మీ ఫిర్యాదును వివరంగా వివరిస్తూ ఒక లేఖ వ్రాయండి. జిల్లా కలెక్టరేట్ చిరునామాను పేర్కొంటూ కవర్ను పంపింది. ఈ లేఖను ఖచ్చితంగా కలెక్టర్ చూస్తారు. వీలైనంత త్వరగా కలెక్టర్ తన సంతకాన్ని లేఖపై ఎండార్స్ చేసి తదుపరి చర్యల కోసం ప్రత్యేక విభాగానికి పంపిస్తారు. తర్వాత లేఖకు పంపిణీ రిజిస్టర్(డిఆర్) ఎంట్రీ లభిస్తుంది.**

# న్యాయ సేవా సంస్థలు-2



**ఉచిత ఫోన్ నం. 1800-4252-999.**

**సుప్రీంకోర్టు న్యాయసేవా కమిటీ :** సభ్య కార్యదర్శి, 109, లాయర్స్ ఛాంబర్స్, పోస్టాఫీస్ వింగ్, సుప్రీంకోర్టు ఆవరణ, కొత్తఢిల్లీ - 110 001, ఫోన్ : 011-23388313, 2381257.

**జాతీయ న్యాయ సేవా సంస్థ :** సభ్య కార్యదర్శి, 12,11, జామ్‌నగర్ హౌస్, షాజహాన్ రోడ్, కొత్తఢిల్లీ-110 011, ఫోన్ 011-23386176, 23382778, ఫాక్స్ : 011-23382121, పోస్ట్‌బాక్స్ నెం. 5426, పోస్ట్ బాగ్ నెం. 2.

**సంవత్సరాదాయం 50,000 నుండి 1,20,000 మధ్యనున్న వారు :**

Member secretary, Supreme Court, MIG Legal Aid Committee, 109, Lawyers Chambers, S.C. Compound, Tilak Marg, N.D`1.

**లోక్ అదాలత్‌లలో పరిష్కరింపబడే కేసులు:**

పెళ్ళిసంబంధమైన కేసులు,
మోటారు వాహనాల ప్రమాదాల కేసులు,
సివిల్ కేసులు,
రాజీకి వైన నేరపూర్వకమైన కేసులు,
కార్మిక వివాదాలు,
బ్యాంకు వసూలు కేసులు,
మొబైల్ సెల్యూలర్ కంపెనీలతో వివాదాలు,
భూసేకరణ కేసులు,
ఫించను కేసులు,
పనివారల నష్టపరిహార వ్యవహారాలు,
వినియోగదారుల కేసులు,
గృహనిర్మాణం మరియు మురికి వాడల పరిష్కార కేసులు,

**శాశ్వత లోక్ అదాలత్‌లు :** హైదరాబాదు, కరీంనగర్, గుంటూరు, విశాఖపట్టణం, చిత్తూరు, కడపలలో ఏర్పాటు చేస్తున్నారు.

హైదరాబాదులో మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు (నాంపల్లి), మూడో అంతస్తు, 94409-01039, 23442499.

(ఆం.ప్ర రాజపత్రం నెం. 668, తేది 23.11.2006)

ఫాం.నం. III ఉచితంగా లభిస్తాయి.

రోడ్డు, రవాణా, నీటి సరఫరా, పోస్టల్, విద్యుత్తు, పారిశుద్ధ్యం, వైర్యం విడాకులు, టెలిఫోన్, బీమా, బ్యాంకులు, తదితర ఆర్థిక సంస్థల సేవా వివాదాలపై ఈ అదాలత్‌ల్లో న్యాయం పొందవచ్చు. ఇక్కడ పరిష్కారమయ్యే కేసులపై ఎక్కడా అప్పీలు చేయడానికి వీల్లేదు రు.10 లక్షల లోపు వివాదమున్న సమస్యలపై కేసులను ఈ అదాలత్‌లు పరిష్కరిస్తాయి. ఇందులో సంబంధింత శాఖలో గతంలో పనిచేసిన, లేదా అనుభవం ఉన్న వ్యక్తితోపాటు మరో సభ్యుడు, జిల్లా జడ్జి స్థాయి న్యాయమూర్తి సభ్యులుగా ఉంటారు. కేసును దాఖలు చేయడానికి ఎలాంటి ఫీజు ఉండదు. న్యాయవాది అవసరం అంతకంటే ఉండదు. ఒకవేళ తెచ్చుకున్నా అభ్యంతరమేమీ ఉండదు.

**ప్రజా న్యాయ పీఠం** (లోక్‌అదాలత్)లో అర్జీలు తెలుగులో సమర్పించవచ్చు. అవార్డు ఉత్తర్వులు, ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో నిర్వహిస్తారు.

చైర్మన్, ఫోన్ : 24610327, పెన్షనర్ల శాశ్వత లోక్ అదాలత్, 4-5-958,959, రెండో అంతస్తు, సుల్తాన్ బజార్, హైదారాబాద్-95, (ఎ.జి. ఆఫీస్ హెల్ప్‌లైన్ - 040-23231212, అకౌంటెంట్ జనరల్.

క్రైమ్ స్టాపర్ స్వచ్ఛంద సంస్థ - జరగబోతున్న నేరాల సమాచారం అజ్ఞాతంగా అందజేయవచ్చు. ఫోన్ ద్వారా 040-23390999,
ఫాక్స్ : 040-23390888, మొబైల్ : 9490690333,
ఎస్ఎమ్మెస్ : 9490690222 టోల్ ఫ్రీ నెం. 1-800-425-5333
ఈ మెయిల్ crimestoppersindia@yahoo.co.in
లేఖలద్వారా పోస్ట్ బ్యాగ్ నెం. 1001, బంజారాహిల్స్, హైదరాబాద్ 500034.
ఫౌండేషన్ వెబ్‌సైట్ www.crimestoppersindia.in
స్కాలర్‌షిప్ వివరాలు : www.sbms.ap.gov.in
రాజీవ్ ఆరోగ్యశ్రీ : 1800-425-7788.

బాల కార్మికుల గురించి సమాచారం కోసం చైల్డ్‌లైన్ 1098కు ఫోన్ చేయవచ్చు. హైదరాబాదు, విశాఖపట్టణంలో, విజయవాడ, కాకినాడలలో ఈ సౌకర్యం అందుబాటులో ఉన్నది.
హైదారాబాదులో మరో ఫోన్ : 040-23233550. వీరు వెంటనే బాలురను రక్షించడానికి చర్యలు తీసుకుంటారు. వైద్య సహాయం కూడా అందిస్తారు.

ఇంటి పనులకు, దాబాలు, హోటళ్లు, రోడ్డు పక్కన టీ దుకాణాలు, ఇతర వినోద కేంద్రాల్లో బాలలతో పని చేయించడం నేరం (భారత గెజిట్ ప్రకటన తేది. 10-10-2006). 3-12 నెలల జైలుశిక్ష, రు.10,000 - 20,000 జరిమానా విధించవచ్చు.
ఉచిత చైల్డ్‌లైన్ : 18004252933

# ప్రాణదాతలకు గుర్తింపు

**రోడ్డు ప్రమాద బాధితులను సకాలంలో ఆస్పత్రిలో చేర్చితే సత్కారం ప్రోత్సాహించడానికి రూ.5,000 నగదుతో పాటు జాతీయ స్థాయి సర్టిఫికెట్**

**గుడ్ సమారిటన్ పేరుతో పథకాన్ని తీసుకొచ్చిన కేంద్రం ఈ నెల 15వ తేదీ నుంచి అమల్లోకి.. విస్తృత ప్రచారం కల్పించాల్సిందిగా అన్ని రాష్ట్రాలకు కేంద్రం సూచనలు**

**హ్యూమన్ రైట్స్,కాకినాడ,డిశంబర్,2024:-** రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఎంత వీలయితే అంత వేగంగా అస్పత్రిలో చేర్చితే ప్రాణ నష్టాన్ని నివారించవచ్చు. అయితే మనకెందుకులే అనే ధోరణి. పోలీసులతో ఇబ్బందులు ఉంటాయేమో అనే భయాలతో పౌరులు చూసీ చూడనట్లు వెళ్లిపోతుంటారు. దీన్ని నివారించి, రోడ్డు ప్రమాదాల్లో మృతుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా సాధారణ ప్రజల్లో స్ఫూర్తిని కలిగించడానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ సమారిటన్ అనే పథకాన్ని తీసుకొచ్చింది. ప్రాణ దాతలకు జాతీయ స్థాయిలో గుర్తింపు ఇవ్వనుంది. ఇందులో భాగంగా రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో(గోల్డెన్ అవర్-గంటలోగా) ఆస్పత్రికి చేర్చినా లేదా పోలీసులకు సమాచారం ఇచ్చి క్షతగాత్రుల ప్రాణాలను కాపాడిన వారిని గుడ్ సమారిటన్‌గా గుర్తించి రూ. 5,000లు నగదుతో పాటు జాతీయ స్థాయి ప్రశంసాపత్రంతో సత్కరించనున్నట్లు కేంద్రం ప్రకటించింది. సాధారణ ప్రజలపై కేసులు, వేధింపులు ఉండకుండా ఈ పథకాన్ని రూపొందించింది. ఈ నెల 15వ తేదీ నుంచి అన్ని రాష్ట్రాల్లో ఈ పథకం అమల్లోకి రానుండి. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు విస్తృత ప్రచారం కల్పించాల్సిందిగా అన్ని రాష్ట్రాలకు కేంద్రం సూచించింది.

**పథకం అమలు ఇలా..** ప్రాణాంతక రోడ్డు ప్రమాదంలో మెదడు గాయాలు, వెన్నుపూస గాయాలకు సంబంధించిన బాధితులను లేదా శస్త్ర చికిత్స, చికిత్స కోసం కనీసం మూడు రోజులు ఆస్పత్రిలో ఉండాల్సిన పరిస్థితి కలిగిన క్షతగాత్రులను గంటలోగా ఆస్పత్రికి చేర్చిన వారిని గుడ్ సమారిటన్‌గా గుర్తించి మొదటగా రూ. 5 వేల నగదుతోపాటు ప్రశంసా పత్రం అందిస్తారు. పలు ప్రమాదాల్లో క్షతగాత్రులను కాపాడిన ఒక్కో వ్యక్తికి ఏడాదిలో గరిష్టంగా ఐదు సార్లు గుడ్ సమారిటన్‌గా గుర్తించి అవార్డులను ఇస్తారు. మొత్తం ఏడాదిలో గుడ్ సమారిటన్‌ల నుంచి జాతీయ స్థాయిలో పది మందిని ఎంపిక చేసి ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల చొప్పున నగదు అవార్డును కేంద్రం ఇవ్వనుంది. ఈ పథకాన్ని అమలు చేయడానికి వీలైనంత త్వరగా రాష్ట్రాలు ప్రత్యేక బ్యాంకు ఖాతాను తెరిచి వివరాలను పంపిస్తే ముందస్తుగా ఐదు లక్షల రూపాయల గ్రాంటును మంజూరు చేస్తామని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.



**డా. విజయకుమార్**

జిల్లా చైర్మన్, అరుకు

హెచ్.ఆర్.పి.సి.ఐ.

# రాజ్యాంగం ఇచ్చిన మతస్వాతంత్ర్య హక్కు

**హ్యూమన్ రైట్స్,కాకినాడ,డిశంబర్,2024:-** ఆర్టికల్ 25 ప్రకారం భారతదేశ పౌరులకు మతస్వాతంత్రపు హక్కు మన రాజ్యాంగం కల్పించింది.

అంత:కరణ స్వాతంత్ర్యం మరియు మతాన్ని స్వీకరించి, ఆచరించి,ప్రచారం చేసుకునే హక్కు ఆర్టికల్ 25 కల్పించింది. ప్రతి వ్యక్తికి అందరితోపాటు సమానమైన మతస్వాతంత్ర్య హక్కు ఉంది. అందరికీ అంత:కరణ స్వాతంత్ర్య హక్కులు, ఇష్టమైన మతాన్ని స్వీకరించి,ఆచరించి ప్రచారం చేసుకునే హక్కులు వుంటాయి.

**ఈ ఆర్టికల్ ప్రకారం ఏ శాసనాలు రూపొందించవచ్చు:-** 1.మత సంబంధమైన విషయాలతో సంబంధంవున్న ఆర్థిక,విత్త రాజకీయ లేక సెక్యులర్ విషయాలని క్రమబద్ధీకరించే,నిరోధించే శాసనాలను. 2.సాంఘిక సంక్షేమాన్ని సమకూర్చే శాసనాలని. 3.ప్రజా సంబంధమైన ప్రజలకి సంబంధించిన మత సంబంధమైన సంస్థలు అన్ని వర్గాల హిందువులకి అందుబాటులో వుండేట్టు లేక సంస్కరించేట్టు చేసే శాసనాలు.

**దేవాలయాలలోకి ప్రవేశించే అర్హత :-** దేవాలయాలలోకి ప్రవేశించడం గురించి హిందువులంటే సిక్కు,జైన్,బౌద్ధ మతాలన్నీ కూడా అని అర్ధం. అదేవిధంగా హిందుమత సంప్రదాయంతో సంబంధమున్న సంస్థలంటే ఈ మతాలన్నింటితో సంబంధంవున్న సంస్థలని అర్ధం.

ఆర్టికల్ 26 అభయం ఇచ్చిన హక్కులు:- మతపరమైన వ్యవహారాన్ని నిర్వహించే అధికారం ఈ ఆర్టికల్ ఇచ్చింది. ప్రతి మత సంప్రదాయానికి చెందిన లేక తరగతి చెందిన వారికి ఈ హక్కులు వుంటాయి అవి: 1.మతపరమైన ధార్మిక సంస్థలను మరియు దానధర్మాలకు సంబంధించిన సంస్థలను స్థాపించడానికి నిర్వహించడానికి 2.మతపరమైన వ్యవహారాలను నిర్వహించడానికి. 3.స్థిర చరాస్తులను కలిగివుండడాన్ని, కొనడాన్నికి. 4.శాసనం ప్రకారం ఆ ఆస్తులని పరిశీలించడానికి.

**మైనారిటీల ప్రయోజాలకి రక్షణ:-** సాంస్కృతిక మరియు విద్యాపరమైన హక్కులు....భారతదేశంలో నివశిస్తున్న ఏ తరగతికి చెందిన పౌరుడికైనా విశిష్టమైన భాష,లిపి లేక సంస్కృతి స్వంతంగా వుంటే వాటిని పరిరక్షించుకునే హక్కు అతనికి వుంటుంది.(1)

ప్రభుత్వం నిర్వహిస్తున్న విద్యాసంస్థగానీ, ప్రభుత్వం ఇస్తున్న నిధులతో నిర్వహించబడుతున్న విద్యా సంస్థలలో మతం,జాతి,కులం లేక భాషల కారణంగా మాత్రమే అడ్మిషన్ని నిరాకరించడానికి వీల్లేదు.



**శ్రీ రాజా రమేష్ బాబు**

స్టేట్ చైర్మన్

హెచ్.ఆర్.ఎవేర్‌నెస్ కమిటీ

# మానవహక్కుల చరిత్ర

మానవ హక్కులు (హ్యూమన్‌రైట్స్) అనేవి "మానవులకు సంక్రమించే హక్కులు మరియు స్వేచ్ఛలు" ఈ భావనను ప్రతిపాదించిన వారు సాధారణంగా ప్రతి ఒక్కరు వారు కేవలం మానవులు అయిన కారణంగానే కొన్ని హక్కులకు అర్హులని పేర్కొన్నారు. కాబట్టి మానవ హక్కులు అనేవి ఒక సార్వత్రిక మరియు సమసమాజ శైలికి చెందినవి. వాస్తవ మానవ నైతికత యొక్క భాగంగా మాత్రమే అటువంటి హక్కులు ఉంటాయి. ఎందుకంటే న్యాయబద్ధ నైతిక సూత్రాలు లేదా సహజ హక్కులు బలమైన కారణాలచే లభిస్తాయి.లేదా అంతర్జాతీయ చట్టం పరిధిలో లేదా జాతీయ స్థాయిలో చట్టబద్ధమైన హక్కులుగానో లభిస్తాయి. కానీ, పైన చెప్పిన భావనలలో ఎందులోనూ దేనిని మానవహక్కుగా పరిగణించాలో, పరిగణించకూడదో అనే విషయంపై ఏకాభిప్రాయం లేదు మరియు మానవ హక్కుల అమూర్తభావన అనేది ఎప్పుడూ తీవ్ర వేదాంత చర్చ మరియు విమర్శకు దారితీస్తూనే ఉంది. మానవ హక్కుల ఉద్యమాన్ని తీర్చిదిద్దిన ఎన్నో మౌలిక భావనలు రెండవ ప్రపంచ యుద్ధం పరిణామ ఫలితంగా అభివృద్ధి చెందాయి. "మానవ హక్కులు" అనే పదం సాపేక్షంగా ఆధునికమైనది. అయినప్పటికి, ఈ ఆధునిక భావన యొక్క సైద్ధాంతిక పునాదులు వేదాంత చరిత్రలో పురాతన గ్రీస్ నగరం మరియు రోమన్ చట్టం అభివృద్ధి సమయంలో సహజ న్యాయ హక్కులు మరియు స్వేచ్ఛలు మొదలయ్యాయని చెప్పవచ్చు. మానవ చరిత్రలో ఎక్కువ కాలం హక్కులు మరియు స్వేచ్ఛ వంటి భావాలు ఉన్నప్పటికీ, వాటిని ఏ స్థాయి వరకూ ఆధునిక భావనలో "మానవహక్కులు"గా చెప్పవచ్చునేది అస్పష్టం. హక్కులు అనే భావన తప్పకుండా ఆధునిక-పూర్వ సంస్కృతులలో ఉండేది. అరిస్టాటిల్ వంటి ప్రాచీన తత్వవేత్తలు పౌరులకు సంపద మరియు ప్రజా వ్యవహారాలలో భాగస్వామ్యంలో హక్కులపై విస్తారంగా రచనలు చేశారు. (పురాతన గ్రీకులో తో దికాయియన్, స్థూలంగా 'న్యాయబద్ధ హక్కు') కానీ, గ్రీకులు లేదా రోమన్లకు (హీబ్రూలకు సైతం) ఎటువంటి విశ్వజనీన మానవహక్కుల భావన ఉండేది కాదు. ఉదాహరణకు బానిసత్వం అనేది ప్రాచీన కాలంలో సహజ పరిస్థితిగా చెప్పబడేది. ఇంగ్లీష్ మాగ్న కార్టా వంటి స్వేచ్ఛకు చెందిన మధ్యయుగ శాసనపత్రాలు మానవహక్కుల శాసనపత్రాలు కావు, సాధారణ హక్కుల శాసనపత్రాలు అసలే కావు. బదులుగా అవి నిర్దిష్ట రాజకీయ పరిస్థితులలో తయారైన పరిమిత రాజకీయ మరియు చట్టబద్ధమైన ఒప్పందాల రూపంగా ఆవిర్భవించాయి. మాగ్న కార్టా అటుపై హక్కుల గురించి ఆధునిక చర్చల ప్రారంభ సమయంలో పౌరాణిక గాథగా రూపొందింది. చాలా వరకూ ఆధునిక చట్టబద్ధమైన మానవహక్కుల వ్యాఖ్యానాలకు ఆధారంగా పన్నెండు నిబంధనలు (క్రీ.శ1525) యూరోప్‌లో మానవ హక్కుల మొట్టమొదటి లిఖిత రూపంగా భావిస్తారు. అవి కర్షకుల కోరికలలో భాగంగా మొదలై,జర్మనీలో జర్మన్ కర్షకుల యుద్ధంలో స్వాబియన్ లీగ్ ఆవిర్భావానికి దారితీశాయి. స్పెయిన్‌లో క్రీ.శ1542లో ప్రసిద్ధ వల్లడాలిడ్ చర్చలో జువాన్ గినెస్ దే సెపుల్వేదాకు ప్రతిగా బర్తోలోమే దే లాస్ కాసాస్ వాదించాడు, ఇందులో సెపుల్వేడా మానవ జాతి విభిన్న విలువల ఆధారంగా వర్గాలుగా విభజించబడిందన్న అరిస్టాటిల్ దృక్కోణాన్ని బలపరచగా,లాస్ కాసాస్ మానవులు తెగ లేదా మతంతో సంబంధం లేకుండా బానిసత్వం నుండి విముక్తి పొందేందుకు సమాన హక్కులు కలిగి ఉన్నారని వాదించాడు. బ్రిటన్లో క్రీ.శ.1683లో,ఇంగ్లీష్ హక్కుల బిల్లు (లేదా "వ్యక్తి యొక్క హక్కులు మరియు స్వేచ్ఛల ప్రకటన మరియు సింహాసన వారస్వత నిర్ధారణ") మరియు స్కాటిష్ హక్కు అర్హత రెండూ ఎన్నో అణచివేత ప్రభుత్వ చర్యలను చట్ట విరుద్ధం చేశాయి. రెండు ప్రధాన విప్లవాలు 18వ శతాబ్దంలో సంభవించాయి, ఇవి వరుసగా సంయుక్త రాష్ట్రాలు (1776) మరియు ఫ్రాన్సు (1789)లో సంయుక్త రాష్ట్రాల స్వాతంత్ర్య ప్రకటన మరియు ఫ్రెంచ్ పురుషుడు మరియు పౌరుల హక్కుల ప్రకటనకు దారితీశాయి. ఈ రెండూ కొన్న చట్టబద్ధమైన హక్కులను ఏర్పరచాయి. అదనంగా, వర్జీనియా హక్కుల ప్రకటన 1776లో ఎన్నో ప్రాథమిక పౌర హక్కులు మరియు పౌర స్వేచ్ఛలను చట్టం పరిధిలోనికి చేర్చింది. వీటి తరువాత థామస్ పైన్, జాన్ స్టువర్ట్ మిల్ మరియు జి.డబ్ల్యూ.ఎఫ్ హెగెల్ వంటి తత్వవేత్తలు 18వ మరియు 19వ శతాబ్దాలలో మానవహక్కుల తత్వాన్ని అభివృద్ధి చేశారు. మానవ హక్కులు అనే పదం బహూశా పైన్ యొక్క ది రైట్స్ ఆఫ్ మాన్ మరియు 'మానవహక్కుల గొప్ప కారణం"లో తన పాఠకులను వివరిస్తానని చెప్పిన విలియం లాయ్డ్ గారిసన్ యొక్క 1831 రచనలు ది లిబరేటర్ మధ్య ఉపయోగానికి వచ్చి ఉండవచ్చు. 19వ శతాబ్దంలో, మానవహక్కులు బానిసత్వం సమస్య కారణంగా అందరి దృష్టినీ ఆకర్షించాయి. బ్రిటన్‌లో విలియం విల్బర్‌ఫోర్స్ వంటి ఎందరో సంస్కర్తలు, బానిసత్వ నిర్మూలనకై పాటుపడ్డారు. దీనిని బ్రిటిష్ రాజ్యంలో బానిసల మార్పిడి చట్టం1807మరియు బానిసత్వం నిర్మూలన చట్టం 1833 ద్వారా సాధించారు. సంయుక్త రాష్ట్రాలలో,అన్ని ఉత్తరాది రాష్ట్రాలు 1777 మరియు 1804 మధ్యకాలంలో బానిసత్వ వ్యవస్థను నిర్మూలించగా, దక్షిణాది రాష్ట్రాలు మాత్రం ఈ "విచిత్ర వ్యవస్థ"ను కొనసాగించాయి. బానిసత్వం క్రొత్త ప్రాంతాలకు విస్తరించడంపై వివాదం మరియు చర్యల కారణంగా చివరికి దక్షిణాది రాష్ట్రాల వేర్పాటు మరియు అమెరికన్ పౌర యుద్ధం సంభవించాయి. యుద్ధం తరువాత వెనువెంటనే సంభవించిన పునర్నిర్మాణ వ్యవధిలో సంయుక్త రాష్ట్రాల రాజ్యాంగం ఎన్నో మార్పులకు గురైంది. వీటిలో 13వ సవరణ, బానిసత్వం నిషేధం,14వ మార్పు, సంయుక్త రాష్ట్రాలలో జన్మించిన అందరికీ పూర్తి పౌరసత్వం మరియు పౌర హక్కులు ప్రధానం చేయడం మరియు 15వ మార్పు, ఆఫ్రికన్ అమెరికన్లకు నోటు హక్కు ప్రదానం చేయడం ఉన్నాయి. ఎన్నో

సమూహాలు మరియు ఉద్యమాలు మానవహక్కుల పేరిట 20వ శతాబ్ధంలో కాలక్రమేణా బలీయమైన సామాజిక మార్పులను సాధించాయి. పశ్చిమ యూరోప్ మరియు ఉత్తర అమెరికాలలో, కార్మిక సంఘాలు కార్మికులకు సమ్మె చేసే హక్కు లభించేలా చట్టాలను ఏర్పరచాయి. దీంతో కనీస పని పరిస్థితులు కల్పించడం మరియు బాల కార్మికత్వం నిషేదించడం లేదా నియంత్రించడం మొదలైంది. స్త్రీ హక్కుల ఉద్యమం ఎందరో స్త్రీలకు ఓటు వేసే హక్కు కల్పించింది. జాతీయ స్వాతంత్ర్యం ఉద్యమాలు ఎన్నో దేశాలలో వలస శక్తులను వెళ్ళగొట్టడంలో విజయం సాధించాయి. వీటిలో అత్యంత ప్రభావవంతమైన ఒకటి మహాత్మాగాంధీ తన స్వదేశమైన భారతదేశానికి బ్రిటీష్ పాలన నుండి విముక్తికై చేసిన ఉద్యమం. ఎంతో కాలంగా అణచబడ్డ తెగలు మరియు మతపరమైన బలహీనవర్గాల ఉద్యమాలు ప్రపంచంలో ఎన్నో చోట్ల విజయం సాధించాయి. వాటిలో ఆఫ్రికన్ అమెరికన్ పౌర హక్కుల ఉద్యమం, మరియు ఇటీవలే జరిగిన భిన్నత్వ అస్తిత్వ రాజకీయ ఉద్యమాలు, సంయుక్త రాష్ట్రాలలో స్త్రీలు మరియు బలహీన వర్గాల తరుపున జరిగిన ఉద్యమాలు ఉన్నాయి. అంతర్జాతీయ రెడ్ క్రాస్ సమితి స్థాపన, 1864 లీబర్ కోడ్ మరియు 1864లో మొట్టమొదటి జెనీవా సమావేశాలు అంతర్జాతీయ మానవత్వ చట్టం పునాదుల్ని ఏర్పరచాయి, ఇవి రెండు ప్రపంచ యుద్ధాల తరువాత మరింతగా వృద్ధి చెందాయి. ఈ ప్రపంచ యుద్ధాలు, మరియు అవి జరిగిన సమయంలో సంభవించిన అధిక ప్రాణ నష్టం మరియు మానవహక్కుల తీవ్ర ఉల్లంఘటనల వలన ఆధునిక మానవ హక్కుల సాధనాలు అభివృద్ధికి దారితీసాయి. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత వెర్సైల్లెస్ ఒడంబడికలో జరిగిన చర్చల ఫలితంగా 1919లో నానాదేశ సమితి స్థాపించబడింది. ఈ సమితి లక్ష్యాలు నిరాయుధీకరణ, సామూహిక భద్రత ద్వారా యుద్ధ నివారణ,దేశాల మధ్య వివాదాల్ని చర్చలు మరియు రాయబారం ద్వారా పరిష్కరించడం,మరియు ప్రపంచ సంక్షేమాన్ని అభివృద్ధిపరచడం,ఆ సమితి శాసనపత్రంలో ఎన్నో హక్కులను ప్రోత్సహించే అధికార పత్రం ఉండేది. అవి తరువాత మానవహక్కుల సార్వత్రిక ప్రకటనలో పొందుపరచబడ్డాయి. 1945 యాల్టా సమావేశంలో,మిత్ర రాజ్యాలు సదురు సమితి పాత్రను కొనసాగించేందుకు కొత్త సంస్థను సృష్టించేందుకు సమ్మతించాయి. ఇది ఐక్యరాజ్యసమితిగా రూపొందింది. ఐక్యరాజ్యసమితి ఏర్పాటైన సమయం నుండి అంతర్జాతీయ మానవహక్కుల చట్టం మరియు అంతర్జాతీయ మానవ హక్కులు చట్టంగా చలామణీ అవుతున్న చట్టం యొక్క భావనలు మరియు విభాగాలను అభివృద్ధి చేశాయి.




**శ్రీ పి. బాలసుందరం**

డిస్ట్రిక్ చైర్మన్ : మైనార్టీ సెల్

హెచ్.ఆర్.పి.సి.ఐ.

నెల్లూరు


## అంతర్జాతీయ సంస్థలు - ఐక్యరాజ్యసమితి

ఐక్యరాజ్యసమితి (యుఎన్) ఒక ప్రభుత్వానుసంధాన సంస్థగా సార్వత్రిక మానవ హక్కుల చట్టం కొరకు అంతర్జాతీయ పరిధిని అన్వయించాలని భావిస్తుంది. యుఎన్ యంత్రాంగంలో అంతర్గతంగా,మానవహక్కుల సమస్యలు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి మరియు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండిలి యొక్క ప్రాథమిక వ్యవహారంగా ఉంటాయి. మరియు యున్‌లో అంతర్గతంగా వివిధ మానవ హక్కుల ఒడంబడికలను కాపాడే బాధ్యత కలిగిన ఎన్నో సమితులు ఉన్నాయి. మానవ హక్కుల రంగంలో యున్ యొక్క అత్యంత ఉన్నత సంస్థ మానవ హక్కుల హై కమిషనర్ కార్యాలయం.ఐక్యరాజ్యసమితి ఒక అంతర్జాతీయ విధి కలిగిఉంది.

మానవ హక్కుల మండలి :-ఐక్యరాజ్యసమితి మానవహక్కుల మండలి **2005** ప్రపంచ సమావేశంలో ఐక్యరాజ్యసమితి మానవమక్కుల కమిషన్‌ను భర్తీ చేసేందుకు స్థాపించబడింది. ఇందులో మానవహక్కుల ఉల్లంఘనలను పరిశోధించే అధికార పత్రం ఉంది. ఈ మానవహక్కుల మండలి అనేది జనరల్ అసెంబ్లీ యొక్క ఉప సంస్థ మరియు నేరుగా దానికే నివేదిస్తుంది. ఇది ఐక్యరాజ్యసమితి శాసనపత్రం అర్ధ నిర్దారణలో సంపూర్ణ అధికారం కలిగిన భద్రతా మండలి తరువాతి స్థానంలో ఉంటుంది. నూట తొంభై ఒక్క సభ్యదేశాలలో నలభై ఏడు దేశాలు ఈ మండలిలో సభ్యులు ఇవి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ యొక్క రహస్య ఎన్నికలో సరళ అదిపత్యంతో ఎన్నికవుతాయి. సభ్యదేశాలు గర్ష్ఠింగా ఆరు సంవత్సరాలు ఉండవచ్చు మరియు వారి సభ్యత్వం తీవ్రమైన మానవహక్కుల దుర్వినియోగాల ఫలితంగా తొలగింపబడవచ్చు. ఈ మండలి జెనీవాలో ఉంటుంది. మరియు సంవత్సరానికి మూడు సార్లు సమావేశమవుతుంది. మరియు అత్యవసర పరిస్థితులలో అదనపు సమావేశాలకు పిలుపునిస్తుంది. స్వతంత్ర నిపుణులు (నివేదకులు) :-ఈ మండలిచే మానవహక్కుల దుర్వినియోగాల ఆరోపణలను పరిశోధించేందుకు మరియు మండలికి నివేదికలు సమర్పించేందుకు వినియోగింపబడతారు. మానవహక్కులు ఉల్లంఘనలు సంభవించినప్పుడు భద్రతా మండలిని చర్య తీసుకోవాలని ఈ మానవహక్కుల మండలి అభ్యర్ధించవచ్చు. ఈ చర్యలు అనేవి ప్రత్యక్ష చర్యలు కావచ్చు. జారీలు కలిగి ఉండవచ్చు, మరియు ఈ భద్రతా మండలి ఐసిసి సాధారణ పరిధిలో లేని వ్యాజ్యాలను సైతం అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం (ఐసిసి)దృష్టికి తీసుకురావచ్చు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి యొక్క ప్రాథమిక బాధ్యత అంతర్జాతీయ శాంతి మరియు భద్రతలను నిర్వహించడం మరియు ఇది యున్‌కు సంబంధించి బలప్రయోగం ఉపయోగించగల ఏకైక సంస్థ. మానవహక్కుల దుర్వినియోగాలను నివారించడం దీని ప్రథమ కర్తవ్యమ్.




**శ్రీమతి పి. సుజాత**

స్టేట్ చైర్‌పర్సన్, ఎ.పి.

హెచ్.ఆర్.పి.సి.ఐ.

# కూర్చునే హక్కు



పనివేళకు కూర్చునే హక్కు కోసం కేరళ చిల్లర దుకాణాల ఉద్యోగులు ఏడేళ్ళుగా చేస్తున్న పోరాటం విజయవంతమైంది. వారు కూర్చునే హక్కును సాధించుకున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న రిటైల్ సంస్థల్లో మాదిరిగానే కేరళలోని రిటైల్ దుకాణాల ఉద్యోగులు కూడా పని వేళల్లో నిలుచుని ఉండాల్సిందే. ఆ ఉద్యోగుల్లో ఎక్కువమంది స్త్రీలు. రోజుకు 12 గంటల పని. రోజుకు రెండుసార్లే 'టాయిలెట్ బ్రేక్'. అదీ సణుగుతూ అనుమతించడం. కూర్చోవడానికి అసలు వీల్లేదు. ఇదీ వారి దుస్థితి.

చిల్లర దుకాణాలలో పని పరిస్థితులు మెరుగుపరిచేందుకు కేరళ మంత్రివర్గం కేరళ దుకాణాలు వాణిజ్య సంస్థల చట్టానికి సవరణను ఆమోదించింది. ఈ సవరణ ప్రకారం అమ్మకాలు జరిపే సిబ్బందికి కూర్చునే వసతి కల్పించడం ప్రధానమైంది. పనిచేసే చోట లైంగిక వేధింపులు లేకుండా నిరోధిం చడం, మహిళా ఉద్యోగులు రాత్రి విధులకు హాజరైనప్పుడు వారి భద్రతకు, రవాణాకు సౌకర్యాలు కల్పించడానికి సంస్థ యాజమాన్యం చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ మహిళా ఉద్యోగులు జరిపిన పోరాటం దేశవ్యాప్తంగా రిటైల్ రంగంలో ఉద్యోగులు అమానుష పరిస్థితులలో పనిచేయడం, రాజకీయ పార్టీలకు, ప్రధాన స్రవంతిలోని కార్మిక సంఘాలకు అనుబంధంగా లేని అసంఘటిత రంగాలలో కూడా మహిళా కార్మికుల సంఘాలు ఏర్పాటు కావడం వంటి రెండు అంశాలను తెరపైకి తెచ్చింది.

పనిచేసే చోట మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కోజికోడ్ వాణిజ్య కేంద్రంలోని ఎస్ ఎం స్ట్రీట్ రిటైల్ సంస్థలకు చెందిన మహిళా ఉద్యోగులు ప్రధానంగా సేల్స్ ఉమన్, క్లీనర్లు, స్వీపర్లు 2010లో అసంఘటిత మేఘల తొళిలాలి యూనియన్ (ఏ ఎం టి యు) నేతృత్వంలో ఏకమయ్యారు. పై ఉద్యోగుల అనుమతితో ఒకటి, రెండుసార్లు 'బ్రేక్' తీసుకొని ఆ మహిళలు దగ్గరలోని రెస్టారెంట్ల లోని టాయిలెట్లను ఉపయోగించేవారు. అప్పుడు వారు పోకిరి కస్టమర్ల కొంటె వ్యాఖ్యలు వినవలసి వచ్చేది. ఈ నేపథ్యంలో త్రిస్సూర్ కళ్యాణ్ సారీస్ కు చెందిన మహిళా ఉద్యోగులు 2014లో కూర్చునే హక్కు కోసం సమ్మె చేసి జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించారు. ఎక్కువ గంటలు నిల్చోవడం, టాయిలెట్లు లేకపోవడం వల్ల మహిళలకు వెన్నునొప్పి, కీళ్ళ నొప్పులు, పాదాలు వాయడం, కిడ్నీ సంబంధిత వ్యాధులు, నరాలు ఉబ్బడం వంటి సమస్యలు వస్తాయి.

వారి డిమాండ్లకు స్పందించిన యాజ మాన్యాలు ఎలాంటి నోటీసు లేకుండా బదిలీలు చేశాయి. పని వేళల్లో కూర్చోవాలనుకుంటే ఇంట్లోనే కూర్చోవాలని యాజమాన్యాలు బదులిచ్చాయి. మహిళా ఉద్యోగుల పోరాటానికి మద్దతిచ్చిన ఏ ఎం టి యు నాయ కులు కేరళ రాష్ట్ర మహిళా హక్కుల కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్ కు పిటీషన్లు దాఖలు చేశారు. కర్కషంగా వ్యవహరించే యాజమాన్యాలతో యూనియన్ నాయకులు ఒకవైపు చర్చలు జరుపుతూనే మరోవైపు ఎప్పటికప్పుడు మీడియాకు సమాచారం అందించేవారు. దేశవ్యాప్తంగా ఫాన్సీ స్టోర్స్, మాల్స్ వంటి రిటైల్ సంస్థల ఉద్యోగులు కూడా అత్యంత దుర్భరమైన పరిస్థితుల్లో పనిచేస్తూ నెగ్గుకు రావాల్సి వస్తోంది. ఇండియాలో రోజురోజుకు ఆన్ లైన్ షాపింగ్ పెరుగు తున్నప్పటికీ వ్యవస్థీకృత రిటైల్ కూడా రోజు రోజుకు విస్తరిస్తోంది. మధ్యతరగతి వర్గం, పట్టణీకరణ పెరుగుదల, ఇప్పటివరకు మార్కెట్లోకి వచ్చి కొనుగోలు చేయని వినియోగ వర్గాలను కూడా ఆకర్షించడానికి సంస్థలు ప్రయత్నించడం రిటైల్ విప్లవానికి దారితీస్తోంది.

రిటైల్ రంగంలో పనిచేసే ఉద్యోగులలో అధికశాతం యువతులు వారికి విద్యార్హతలు, నైపుణ్యం చాలా తక్కువ. వినియోగదారులకు 'మర్యాద' ఇవ్వడాన్ని సాకుగా చూపి రిటైల్ అవుట్లెట్ల యజమానులు తమ ఉద్యోగులు ఎప్పుడు నిలబడే ఉండాలని అంటున్నారని మీడియా వెల్లడించింది. వినియోగదారులను ఆకర్షించడం పేరుతో వినూత్న మార్కెటింగ్, విక్రయ వ్యూహాలను సంస్థలు అనుసరి స్తున్నాయి. అదే సమయంలో కార్మిక శాఖకు చెందిన నియమ నిబంధనలను ఉపేక్షిస్తున్నాయి. నిజానికి రిటైల్ యజమానులు కార్మిక శాసనాలలో 'సడలింపు' ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. తదనుగుణంగా చాలా రాష్ట్ర ప్రభుత్వాలు వారికి అనుకూలంగా చర్యలు తీసుకున్నాయి.

ఉదాహరణకు మహారాష్ట్రలోని సంస్థలు సంవత్సరం పొడవునా 365 రోజులు రోజుకు 24 గంటలు పనిచేసేందుకు మూడు షిఫ్ట్ లలో అమ్మకాలు జరిపేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అంతేకాక దేశవ్యాప్తంగా నిరుద్యోగుల సంఖ్య చాలా ఎక్కువగా ఉండటం వల్ల యువత జీతభత్యాల విషయంలో ఇచ్చినకాడికి సరిపెట్టుకోవాల్సి వస్తోంది. కార్మిక సంఘాలలో చేరేందుకు కానీ, సంక్షేమ సంఘాలు ఏర్పాటు చేసుకునే ధైర్యం కానీ చేయలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో మహిళా కార్మికులు ప్రధాన స్రవంతిలోని యూనియన్లు, పురుషాధిక్య కార్మిక సంఘాల జోలికి వెళ్లకుండా తమంతట తాము వ్యవస్థీకృతం కావడం ప్రారంభించారు. ఇటీవలి ఒక ఉదాహరణ తేయాకు తోటల్లో పనిచేసే మహిళా కార్మికులు వేతనాల పెంపు, పని పరిస్థితుల మెరుగుదల కోసం వీరోచిత పోరాటం చేశారు.

కేంద్ర ప్రభుత్వం భవిష్యనిధి నియమ నిబంధనలు మార్చడాన్ని నిరసిస్తూ బెంగు ళూరులో దుస్తుల తయారీ సంస్థల్లో పనిచేసే మహిళా కార్మికులు వీధుల్లోకి వచ్చారు. నియ మావళి మార్పు తమపై ప్రత్యక్ష ప్రభావం చూపుతోందని, ప్రయోజనాలకు భంగకరమని వారు వ్యతిరేకించారు. అసంఘటిత రంగంలో మహిళా ఉద్యోగులు అధిక

సంఖ్యలో పనిచేసే వివిధ సంస్థల్లో ఏ ఎం టి యు మహిళా ఉద్యోగులతో కలిసి వారి సమస్యలపై పోరాటం చేస్తోంది . ఇక కేరళలో ఏ ఎం టి యు ఆధ్వర్యంలో జరిగిన పోరాటం విషయానికి వస్తే రాష్ట్ర ప్రభుత్వం సవరించిన బిల్లులో వాడిన భాష చాలా అస్పష్టంగా, యజమా నులకు మేలుచేసేలా ఉందని సంఘ నాయకులు కుండ బద్దలుకొట్టారు. సవరణకు ముందున్న శాసనం ప్రకారం ప్రతి నాలుగు గంటలకు ఒక 'బ్రేక్' ఇవ్వాలని ఉంది. అయితే ఈ నిబంధనను ఎన్నడూ అమలు చేయలేదు ఇప్పుడు సవరించిన బిల్లు ప్రకారం వినియోగదార్లు లేనప్పుడు మహిళా ఉద్యోగులు కూర్చోవచ్చా లేదా అనే విషయం స్పష్టంగా లేదు లేక వారు కేవలం బ్రేక్ టైంలోనే కూర్చోవాలా అనేది కూడా స్పష్టం కాలేదు. ఎందుకంటే వినియోగదార్లు ఎవరూ లేనప్పుడు కూడా ఎన్నడూ వారిని కూర్చోడానికి అను మతించేవారు కాదు. ఏడు సంవత్సరాలుగా కూర్చునే హక్కు కోసం మొక్కవోని ధైర్యంతో పోరాటం చేసిన ఉద్యోగులు ఇప్పుడు ఆ శాసనం కచ్చితంగా అమలు జరిగేలా చూసుకోవాలి.



**శ్రీమతి మాలతి**
నేషనల్ ప్రెసిడెంట్
హెచ్.ఆర్.పి.సి.ఐ.

# సమాచారం ఇవ్వని అధికారులపై పోలీసు కేసు పెట్టవచ్చు


## రాష్ట్ర సమాచార కమిషన్

హ్యూమన్ రైట్స్,కాకినాడ,డిశంబర్,2024:- ఆర్టీఐ దరఖాస్తు ద్వారా సమాచారం అడిగిన తరువాత మా దగ్గర ఇంతే సమాచారం ఉంది అంటూ కొంత సమాచారం ఇచ్చి మిగిలింది మా వద్ద లేదని ఇస్తున్నారు. ఉద్యోగులు అలా లేదు అనే ముందు అట్టి ఫైళ్లు ఏమైయ్యాయి. కనబడని ఫైళ్ళు పోయిన ఫైళ్ళు గురించి పోలీస్‌కు ఫిర్యాదు చేశారా..? లేదా చేయకపోతే ఎందుకు చేయలేదు..? అంత నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరించారు. ఉద్యోగ బాధ్యతల్లో తమ వంతు కర్తవ్యం నిర్వర్తిస్తున్నారా..? లేదా..? అలా పోలీసు కంప్లైంట్ ఇవ్వని అధికారిపై ఆర్టిఐ దరఖాస్తు దారుడు కేసులు పెట్టవచ్చునని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. ఫైళ్ళు పోయినా ఎందుకు అంత నిర్లక్ష్యం..? ఫైళ్ళు పోయినా చర్యలు లేవా..? ఉంటే ఎటువంటి చర్యలు తీసుకుంటారు..?అంటే స్వయంగా సమాచార కమిషన్ వారు తెలిపిన వివరాల ప్రకారం ఇకపై ఆర్టీఐ కార్యకర్తలు ఆర్టీఐ దరఖాస్తు ద్వారా సోదరా...సోదరీలు అడిగిన సమాచారం కొంత ఇచ్చి మిగిలిన సమాచారం వారి వద్ద లేదని భావించి ఇవ్వకపోతే వెంటనే వారిపై పోలీస్‌కు ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు.

# పిల్లల్లో అనారోగ్యానికి కారణం పోషకాహార లోపమే. : ఖండవల్లి లక్ష్మి

**(ఆంధ్ర,తెలంగాణలో..వేల మంది చిన్నారుల్లో తీవ్రమైన పోషకాహార సమస్య)**

హ్యూమన్ రైట్స్,విజయవాడ,డిశంబర్,2024:- పిల్లల్లో అనారోగ్యానికి కారణం పోషకాహార లోపమే. దానిని అధిగమించడమే మనముందున్న ప్రధాన కర్తవ్యం. దీనిని నిర్లక్ష్యం చేస్తే కరోనా థర్డ్‌వేవ్ పిల్లలను బలితీసుకుంటుంది. విపత్తును నుండి మన పిల్లలను రక్షించుకోవడానకి ప్రతి తల్లిదండ్రులు కృషి చేయాలి. అలాగే మన పిల్లలతోపాటు తల్లితండ్రులు లేని పిల్లల విషయంలో కూడా జాలి చూపించి పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉండేలా ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని,అది ప్రభుత్వ ఆధీనంలో ఉన్న పిల్లలు కావచ్చు,శరణాలయాల్లో ఉన్న పిల్లలు కావచ్చు ఎవరైనా పిల్లలు ఆరోగ్యంగా ఉండాలన్నదే మన బాధ్యత అని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ స్టేట్ ఎస్.సి. సెల్ చైర్మన్ ఖండవల్లి లక్ష్మీ అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని గర్వంగా చెప్పుకోవాలంటే పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. పిల్లలు ఎత్తుకు తగిన బరువు లేకుండా చాలా బలహీనంగా ఉంటే తీవ్రమైన పోషకాహార లోపంగా(ఎస్ఏఎం) ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నిర్వచించింది. ఈ సమస్యతో బాధపడుతున్న చిన్నారులు ఉండాల్సిన దానికంటే చాలా తక్కువ బరువు ఉంటారు. వారిలో రోగనిరోధక శక్తి బలహీనంగా ఉంటుంది. అందువల్ల సాధారణ ఆరోగ్యవంతులతో పోలిస్తే అలాంటి వారికి ఏదైనా వ్యాధిసోకితే మరణించే అవకాశాలు 9 రెట్లు అధికంగా ఉంటాయి. కరోనా వ్యాప్తి కొనసాగుతున్న నేపథ్యంలో తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్న బాలల సంఖ్య ఇంకా పెరగుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. దేశంలో కరోనా మహమ్మారి వల్ల చాలామంది ఉద్యోగాలు,ఉపాధి కోల్పోతున్నారు. నిరుద్యోగ సమస్య వేగంగా పెరుగుతోంది. ఆర్థిక సంక్షోభం ఇప్పటికే మొదలయ్యింది. ఫలితంగా ఆకలి రక్కసి కాటేస్తోంది. ఆకలి ఉన్నచోట పోషకాహార సమస్య కచ్చితంగా ఉంటుంది. ఈ సమస్యను అధిగమించడానికి తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలను వేగవంతం చేయాలని అరుణతార రమేష్ సూచించారు. కేంద్ర మహిళా,శిశు అభివృద్ధి శాఖ గణాంకాల ప్రకారం 2020 నవంబర్ నాటికి ఆరు నెలల నుంచి ఆరేళ్లలోపు చిన్నారుల్లో తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నవారు ఆంధ్రప్రదేశ్‌లో 11,210, తెలంగాణలో9.045. దేశవ్యాప్తంగా ఉన్న 10 లక్షలకు పైగా అంగన్‌వాడీ కేంద్రాల నుంచి ఈ సమాచారం సేకరించారు. పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించడంలో అంగన్‌వాడీ కేంద్రాలదే కీలక బాధ్యత అని అరుణతార చెప్పారు. చిన్నారులు, కౌమార బాలికలు, మహిళల్లో పోషకాహార సమస్యను నివారించడానికి కేంద్ర ప్రభుత్వం 2018లో పోషన్ అభియాన్ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకాలను ఉపయోగించుకుని తెలుగు రాష్ట్రాలలో ఉన్న పోషకాహార సమస్యల నుండి చిన్నారులను కాపాడాలని ఆమె పేర్కొన్నారు.



**శ్రీమతి ఖండవల్లి లక్ష్మి**
ఏ.పి. స్టేట్ చైర్‌పర్సన్
హెచ్.ఆర్.పి.సి.ఐ.

# తెలుగు రాష్ట్రాలలో ప్రైవేట్ హాస్పిటల్‌ల ఇష్టారాజ్యాం

**పబ్లిక్‌కు వాడిన వాహనాల్లోనే హాస్పిటల్ వ్యర్థాలు రవాణా**
**హాస్పిటల్‌ల్లో వాడిన సిరంజులు,ఇతరత్రా వ్యర్థాలను తీసుకొని పోయే ఏజెన్సీ వారు ఎక్కడ...?**
**పట్టించుకోని అధికారులు,రోగాల బారిన పడుతున్న ప్రజలు.**

**హ్యూమన్‌రైట్స్,డిశంబర్,2024:** దేశంలోను..రాష్ట్రంలోను కరోనా, బ్లాక్ ఫంగస్,డెల్లా ప్లస్‌ల పేరుతో మార్కెట్‌లో కొత్త రకం వైరస్‌ల మూలంగా ఆరోగ్యం విషయంలో ప్రతి అంశాన్ని అందరూ సూక్ష దృష్టితో చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కరోనా సమయంలో ప్రతిఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తుంటే కొన్ని ఆసుపత్రులు మాత్రం బయో మెడికల్ వేస్టేజిని ఇన్సులేటర్‌కు తరలించకుండా నిబంధనలు గాలి కొదిలేసి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల తీరుపై సర్వత్రా ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

**మున్సిపల్ డంపింగ్ యార్డుకే బయో వేస్టేజీ...:** తెలుగు రాష్ట్రాలలో ఎక్కువ శాతం తెలంగాణా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రయివేటు ఆసుపత్రులు. రోజువారీగా వందల సంఖ్యలో రోగులకు ట్రీట్‌మెంట్లు, పదుల సంఖ్యలో సర్జరీలు ఆ ఆసుపత్రుల్లో జరుగుతున్నాయి. ఈ క్రమంలో కొన్ని ఆసుపత్రుల నుంచి వచ్చే బయో వేస్టేజీ అంతా మున్సిపాలిటీ చెత్త బండిలోనే డంపింగ్ యార్డుకు చేరుతోంది. ఆసుపత్రి యాజమాన్యాలు వేస్టేజీ వేరు చేయకుండా, అలాగే చెత్త బండిలో వేయడంతో ఆ బండి కాలనీల్లో తిరిగినప్పుడు ప్రజలకు ప్రమాదకర రోగాలు వచ్చే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఆసుపత్రి యాజమాన్యాలు,అధికారులు స్పందించి, ఆ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**కేటగిరీలుగా డివైడ్ చేయుడం లేదు...**: హాస్పిటల్‌ల్లో ఉపయోగించిన బయో మెడికల్ వేస్టేజీని రెడ్,వైట్,ఎల్లో,బ్లూ కేటగిరీలుగా వేరు చేయాలి. రెడ్ కేటగిరీల్లో సూదిలేని సిరంజీలు,గ్లౌజులు,బాటిల్స్,యూరిన్ బ్యాగులు ఉంటాయి. వైట్ కేటగిరల్లో నీడిల్స్,సిరంజీలు,బ్లేడ్లు,సర్జరీలకు వాడే పరికరాలుంటాయి. ఎల్లో కేటగిరీల్లో ఇన్ఫెక్షన్ ఉన్న అవయవాలు, రక్తంతో తడిసిన వస్తువులు,బ్యాండేజీలు,కాటన్ క్లాత్‌లు ఉంటాయి. కాగా వ్యర్థాలను తరలించడానికి కొన్ని ఆసుపత్రులు ఏజెన్సీతో సమన్వయం కాకపోవడంతో ఆసుపత్రి సిబ్బందికి చెత్త వేరుచేయడంపై అవగాహన ఉండటం లేదని స్వయంగా ఆసుపత్రి వర్గాలవారే ఆరోపిస్తున్నారు.

**ఇన్సులేటర్‌తో సమన్వయం కావడం లేదు..:** మెడికల్ బయో వేస్టేజీని తరలించడానికి పట్టణంలోని అన్ని ఆసుపత్రులు ఓ ఇన్సులేటర్‌తో సమన్వయం కావాలి. బెడ్ల సంఖ్య ఆధారంగా సదరు ఏజన్సీ ఛార్జ్ చేసి, స్పెషల్ వెహికల్ ద్వారా వ్యర్థాలను బయో మెడికల్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు తరలిస్తోంది అక్కడ 800 డిగ్రీల ఉష్ణోగ్రతలో వాటిని కాలుస్తారు. కొన్నింటీని పూడుస్తారు. తెలంగాణాలో స్థానికంగా కొన్ని ఆసుపత్రులు మాత్రమే రంగారెడ్డి జిల్లాకు చెందిన రోమా బయో మెడికల్ వేస్టేజ్ మేనేజ్‌మెంట్‌తో సమన్వయం సమాచారం. కోవిడ్ సమయంలో ఉపయోగించిన గ్లౌజులు,సిరంజీలు,వాడేసిన పీపీఈ కిట్లను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా జాగ్రత్తగా ప్లాంట్లకు తరలించి దహనం చేయాలి. కానీ స్థానికంగానే వాటిని డంప్ చేయడం వల్ల రోగాలు వచ్చే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

**నోటీసులు పంపించాం :** మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్పెషల్ ఆటో ద్వారా ఆసుపత్రుల బయో వేస్టేజీని తరలిస్తున్నాం.ఏజెన్సీతో సమన్వయం కావాలని గతంలో అన్ని ఆసుపత్రులకు నోటీసులు పంపిస్తామని, అయినా వినకపోతే సమావేశం ఏర్పాటుచేసి,నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిక చేస్తామంటున్న అధికారులు.ఇదే పరిస్థితి అన్ని జిల్లాలలో కొన్ని హాస్పటల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీనిపై మున్సిపల్ మరియు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్లు దృష్టి పెట్టి ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా ఆసుపత్రులపై గట్టి నిఘా పెట్టి,నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**డా. బి. గిరిబాబు**
నేషనల్ ఛైర్మన్
హ్యూమన్ రైట్స్ ఎవేర్‌నెస్ కమిటీ



# మనుషులు మాయమైపోతున్నారు..? రక్షణ ఏది..?

కరోనా వచ్చిన తర్వాత మనిషి ఆయుష్షుకాలం ఎంతో..? ఎంత కాలం మనిషి జీవించి ఉంటాడో తెలియక, ఎప్పుడు చనిపోతామా అని ప్రాణం అరిచేతుల్లో పెట్టుకొని జీవిస్తున్న కాలంలోకి వచ్చేసాము. ఇప్పుడే కదా, కనబడ్డాడు,నిన్ననే కదా కలిసాము,రాత్రే కదా ఫోన్ మాట్లాడాము ఇంతలో ఎలా మనిషి మాయమైపోయాడు..? భయంతో ప్రపంచం వణికిపోతుంది..? ఎలా దీనికి పరిష్కారం..? మనిషి నిండు నూరేళ్ళు బ్రతికే పరిస్థితి లేకపోవడంతో దైవం దగ్గరకు మనిషి ఇప్పుడు ఇప్పుడే వస్తున్నాడు. జాగ్రత్తగా ఉండాలని,ఏ పాపం చేయకుండా ఉండాలని,నీతిగా ఉండాలని,అందరితో మంచిగా ఉండాలనే ఆశ కలిగి వున్నాడు. బైబిల్ చెప్తుంది...ప్రతీ మనిషి ఈ భూమి మీద జీవించే కాలం 70సం॥రాలు అధిక బలం ఉంటే 80 సంవత్సరాలు అది కూడా ఆయాసమే, దుఖమే. ఎంత కాలం ఈ భూమి మీద బ్రతికేద్దామన్న ఖచ్చితంగా మనిషి ఏదో ఒక రోజు ఈ భూమిని విడిచిపెట్టాల్సిందే..! కానీ ఈ భూమిని విడిచేలోపు ప్రతీ మనిషికి రక్షణ అనేది చాలా అవసరం.అది ఎలా,ఎక్కడ, దొరుకుతుంది..?ఎలా తెలుసుకోవాలి...? అది పాపములను నుండి విడిపించగల పాపంలేని వాని దగ్గర ఆ మార్గం తెలుస్తుంది.?లేదా మరణాన్ని జయించిన వానిని విశ్వసించాలి. అలా ఈ భూ ప్రపంచంలో ఉన్న ఏకైక వ్యక్తి దేవుని కుమారుడు యేసుక్రీస్తు మాత్రమే. ఆయనే మనలను రక్షించడానికి ఈ భూమి మీదకు వచ్చిన మహా పురుషుడు. ఈయన మరణాన్ని జయించి తిరిగి 3వ దినమున పునరుద్ధానుడై లేచాడు. ఇది చరిత్ర సత్యం. యేసుక్రీస్తును క్రైస్తవులు నమ్మడానికి ఇదే ఒక్కటే కారణం. ఎందుకంటే చనిపోతే తిరిగి లేపబడతామనే నిరీక్షణ,విశ్వాసము కలిగి క్రీస్తును రక్షకుడిగా నమ్మతారు. ఇందుకు ఇంకొక కారణం ఉంది. అదేమిటంటే ఆయన పరిశుద్ధుడు, నీతిమంతుడు,ఏ పాపంలేనివాడు మనుషుల కొరకు,వారి పాపముల కొరకు చనిపోయినవాడని నమ్ముతారు. ఒకవేళ ఇది నిజమైతే పరిశీలిద్దాము.ఒకసారి ట్రై చేద్దాం. ఎందుకంటే ఈ భూమి మీద ఏది పొందాలన్నా అర్హత ఉండాలి.ప్రయాణం చెయ్యలంటే టికెట్ కొనాలి,రేషన్ తీసుకోవాలంటే కార్డు ఉండాలి,ఉద్యోగం కావాలంటే అర్హత ఉండాలి. మన దేశంలో స్వేచ్ఛగా బ్రతకాలంటే పౌరసత్వం ఉండాలి. మరీ భగవంతుడు ఏ అర్హత లేని మనిషిని చనిపోయిన తరువాత మోక్షానికి చేర్చుకోవాలంటే అర్హత ఉండనక్కర్లేదా..? ఆ అర్హతను ఇవ్వడానికి మనుష్యులను రక్షించడానికి యేసుక్రీస్తు దేవుని కుమారుడిగా ఈలోకానికి వచ్చారు. ఎందుకు వచ్చారు అంటే ఆయనను మనం వెతకలేనంత బిజీగా ఉన్నాము కాబట్టి ఆయనే మనలను వెతుకుకుంటూ ఈ లోకానికి రక్షకుడిగా మన మధ్యలోనికి వచ్చారు.ఆయనను నమ్మిన వారికి మోక్షాన్ని ప్రసాదిస్తారు. నమ్మని వారు నరకానికి పాత్రులైపోతారు. ఇది బైబిల్ చెప్పిన సత్యం. ఎందుకు కంటే యేసుక్రీస్తు వారు ఇలా చెప్పారు. నేనే మార్గం,నేనే సత్యం,నేనే జీవం నా ద్వారా తప్ప తండ్రి యొద్దకు ఎవ్వరు చేరలేరని. ఒక్కసారి ఆయన యొద్దకు వస్తే చాలు, లేదా ఆయనను నీ హృదయంలోనికి ఆహ్వానిస్తే చాలు,నీ నోటితో యేసయ్య నన్ను రక్షించు అని అంటే చాలు .నీకు రక్షణ వస్తుంది. పోయేది ఏముంది..?ఒక్కసారి నీ హృదయంలోనికి ఆహ్వానించు నీ హృదయానికి నెమ్మది,ఆదరణ,రక్షణ,స్వస్థత కలుగుతుంది. అప్పుడు నీవే ఆయనను అంగీకరిస్తావు. ఇదే అనుకూల సమయం రక్షణ దినం. ఈ అవకాశం మళ్ళీరాదేమో ఇప్పుడే నీ హృదయంలోనికి ఆహ్వానించు. నీకోసం,నిన్ను రక్షించడానికి యేసుక్రీస్తు పాపములేని వాడిగా పరిశుద్ధాత్మ ద్వారా కన్యక గర్భమున ఉద్భవించారు. కాబట్టి నీలాంటి వారందరూ ఆయనను విశ్వసించి ఈనెలంతా క్రిస్మస్‌ను పండుగగా జరుపుకుంటున్నారు. ఆ ఆనందం మీరు పొందుకోవాలని కోరుతూ.... మీ అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు.....

**డా. యం.వి. ప్రసాద్**

మీడియా ఇన్‌ఛార్జ్, ఎ.పి.

హెచ్.ఆర్.పి.సి.ఐ.



## మొసలి కన్నీరు అంటే అర్థం ఇదే...!

**హ్యూమన్ రైట్స్:- ఏదైనా జంతువులను మొసలి తిన్నప్పుడు ఆ జంతువుల లవణాలు మొసలి కడుపులో చేరుతాయి. మొసలి చర్మం గట్టి కవచంవలె ఉండి స్వేధ రంధ్రాలు లేనందున అధిక లవణాలను విసర్జించడానికి కంటి ద్వారా నీటిని కారుస్తుంది. ఈ నీటి ద్వారా మొసలి శరీరానికి అవసరంలేని లవణాలు బయటకు పోతాయి. అంటే మొసలి కన్నీరు కారిస్తే జాలిపడాల్సిన అవసరం లేదు. అది ఏదో జంతువుని స్వాహ చేసి కన్నీరు కారుస్తుంది. అందుకే ఎవరైనా తప్పు చేసి అమాయకంగా నటిస్తూ ఏడ్చినప్పుడు 'చూడరా మొసలి కన్నీరు కారుస్తున్నాడు ' అంటారు. ఇదే మొసలి కన్నీటి వెనుక ఉన్న కారణం.**


## అసలు సెక్షన్ 124A అంటే ఏమిటీ..?

చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం పట్ల మాటలతో కానీ, చేతులతో కానీ, సంకేతాలతో కానీ, ప్రదర్శనలతో, మరే విధంగానైనా అసంతృప్తి, విద్వేషం, శత్రు భావనలు, ప్రేరేపించిన, ప్రయత్నించిన అది సెక్షన్ 124 **A** ప్రకారం దేశద్రోహం కిందకి వస్తుంది. ఇది నాన్ బెయిలెబుల్ క్రైమ్, దీనికి మూడేళ్ల జైలు శిక్ష నుంచి జీవితఖైదు విధించే అవకాశం ఉంది. కేసు నమోదు అయితే ప్రభుత్వ ఉద్యోగం పొందలేరు. పాస్పోర్ట్ అప్పగించాలి. అవసరమైనప్పుడు కోర్టులో హాజరు అవ్వాలి.

# ఇంటి చెత్త సేకరణ 3 విధాలుగా లేకపోవడంతో....
# కోట్లలో ప్రభుత్వానికి నష్టం

ఇంటి చెత్త సేకరణ 3విధాలుగా లేక పోవడంతో తెలుగు రాష్ట్రాలలో కోట్లలో ప్రభుత్వానికి నష్టం చేకూరుతుంది. చెత్తేకదా అని వదిలేస్తే అది రాష్ట్రానికి ఎంతో నష్టాన్ని తీసుకువస్తుంది. ఈ ప్లాస్టిక్‌ను సపరేట్ చేసి సేకరించడం వల్ల పొల్యుషన్ నుంచి కూడా మనం తప్పించుకోవచ్చు. ఈ చిన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు విస్మరించాయో తెలియదు కాని ఇది నిజం, ఇది మాత్రము అక్షర సత్యం. చెత్తతో కోట్లు పడగలెత్తినవారు వేలల్లో ఉన్నారు. చెత్తతో ప్రతీ పట్టణంలో అనేక యార్డ్స్ పనిచేస్తున్నాయంటే అతిశయోక్తికాదు. కార్పోరేషన్,మున్సిపాలిటీల కమీషనర్లు చెత్తను రెండు రకాలుగా విభజించారు.

1.పొడిచెత్త. 2. తడిచెత్త దీనివల్ల ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తుంది అని నేను ప్రశ్నించలేను. కానీ 3వది ప్లాస్టిక్ అంటే మండే వస్తువులు. దీని విషయంలో ప్రభుత్వం ఎందుకు అశ్రద్ధ చేస్తుంది...? ప్రతీ రోజు మునిసిపాలిటీ వారు రావడానికి ముందే ఉదయానే చెత్త ఏరుకునే వారు భుజాన్న ఒక సంచి వేసుకుని నీళ్ళు త్రాగి పడేసిన వాటర్ బాటిల్ దగ్గర నుంచి డ్రింక్ బాటిల్ వరకు ఏరుకుని వెళ్తారు. ఇందులో కూడా పోటీ తత్వమే ఉంది. ఒకవేళ మునిసిపాలిటి చెత్త ఎత్తేవాళ్ళు చాలామంది ట్రాక్టర్‌కి ఒక సంచి తగిలించి కనబడిన ప్లాస్టిక్ సామానులన్నింటిని సంచిలో వేసి డ్యూటీ అయిన తరువాత వాటిని చెత్త కొనే వాళ్ళకు అమ్మేసి రోజుకి కనీసం ఎంత లేదన్న 500వందలు సంపాదిస్తున్నారంటే ఆశ్చర్యం లేదు. ఇలా ఊరకనే వస్తున్న డబ్బుతో రోజు సంతోషంగా జీవితాన్ని గడుపుతున్నారు. ఇక్కడ గుర్తించాల్సిన విషయం ఏమిటంటే దీనికి కష్టపడే అవసరం లేదు. ఏలాగు తడి,పోడి చెత్తలను సేకరిస్తూన్నారు. దానితోపాటు మండే వస్తువులైన ప్లాస్టిక్‌ను కూడా ప్రత్యేకంగా సేకరిస్తే దానివల్ల ప్రభుత్వానికి కోట్లల్లో డబ్బు వస్తుంది. క్రింది స్థాయి ఉద్యోగులకు ఎక్కువ సెలరీలు ఇచ్చి వారిని ప్రోత్సహించవచ్చు కదా...? ప్రతీ ఇంట్లో ప్లాస్టిక్ వాడకం ఇప్పుడున్న పరిస్థితుల్లో చాలా ఎక్కువ. వాటిని చక్కగా భద్రపరచి ప్రతీ ఉదయం పొడి,మరియు తడి చెత్తతో కలిసి వేరుగా ప్లాస్టిక్‌ను కూడా సేకరిస్తే రోజుకి ప్రభుత్వానికి రాష్ట్ర వ్యాప్తంగా 50కోట్ల నుంచి 100కోట్ల వరకు ఆదాయం వస్తుంది. దీనివల్ల ప్రభుత్వం పెద్దగా కష్టపడవలసిన అగత్యం ఏమిలేదు. ప్లాస్టిక్ ఐటమ్స్‌కి ఇంకొక తొట్టి ఉపయోగిస్తే చాలు. ఇలా అభివృద్ధి చెందిన దేశాలు,యూరోపియన్ కంట్రీస్ లాంటి దేశాలు ప్లాస్టిక్ ద్వారా కోట్లాది డాలర్లు ఆర్జిస్తున్నారంటే ఆశ్చర్యం లేదు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడి ఉన్న తరుణంలో ఈ చెత్త కోట్ల రూపాయలు ఆర్జించిపెడుతుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి,తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ ఇరువురు చేస్తున్న సేవలు, వారు ప్రజలకు అందిస్తున్న పథకాలు ఇంకా ఎక్కువ సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజల పథకాలకు ఈ చెత్త ద్వారా వచ్చిన డబ్బు,ప్రజల ఉపాధికి ,రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇలా చక్కని ఆలోచన చెప్పితే బహుమతులు ఇస్తారని కాదు. అభిమాన నాయకులు కలకాలం ప్రజలకు మేలు చేయడం వల్ల పేద విద్యార్థులు,మహిళలు వృద్ధి చెందుతారని ఆశ. మునిసిపల్ మంత్రిగారు వెంటనే దీనిపై ఒక జివో ప్రవేశపెట్టి ప్లాస్టిక్ చెత్తకు ప్రత్యేక యార్డులు ఏర్పాటుచేసి,పొడి,తడి చెత్తతోపాటు ప్లాస్టిక్ వస్తువులను కూడా సేకరించేలా చర్యలు తీసుకోండి. ఇలా చేయడం వల్ల ప్రభుత్వ రాబడిని పెంచమని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ ఛైర్మన్ మరియు ఈ పత్రిక ఎడిటర్‌గా మీకు తెలియజేస్తున్నాను.




**శ్రీ జనార్థన్**
రీజనల్ ఛైర్మన్
ఎ.పి. & టి.ఎస్.
హెచ్.ఆర్.పి.సి.ఐ.

## జీరో ఎఫ్.ఐ.ఆర్ అంటే ఏమిటో తెలుసా....?

జీరో ఎఫ్.ఐ.ఆర్..ఇదొకటుందనే విషయం చాలామందికి తెలియదు. నిజానికి చాలా మంది పోలీసులకే తెలీదు. ఎందుకు ఈ విషయం భయటకు వచ్చిందంటే ప్రియాంకరెడ్డి తల్లిదండ్రులు పోలీసుల దగ్గరికి వెళ్ళితే అది మాపరిధి కాదు అని శంషాబాద్ పరిధి అని కాదు కాదు శంషాబాద్ రూరల్ పరిధి అని తిప్పారని తెలిసి ఇది మీకు తెలియపరుస్తున్నాము. ఈ సమస్య ఇప్పుడే కాదు. ప్రతి పోలీసు స్టేషన్‌లోనూ జరిగే సమాన్య విషయమే. పోలీసులు చాలా సందర్భాలలో బాధ్యత నుంచి తప్పుకోవడానికి మా పరిధి కాదు అనే ఆయుధాన్ని వాడుతుంటారు. నిజానికి అది తప్పు. మనమొక ఫిర్యాదుతో ఏ పోలీస్ స్టేషన్‌కు వెళ్ళినా వారు తప్పకుండా ఆ ఫిర్యాదు తీసుకోవాలి. మా పరిధి కాదు అని వాళ్ళు అంటూ జీరో ఎఫ్.ఐ.ఆర్. చెయ్యండి అని మనం అడగాలి అప్పుడు జీరో ఎఫ్.ఐ.ఆర్. చెయ్యాల్సిందే. ఇంతకూ జీరో ఎఫ్.ఐ.ఆర్.అంటే ఏమిటి...? మన ఫిర్యాదు ఏ స్టేషన్ పరిధిలోదో తేలనప్పుడు మనం ఎక్కడైతే ఫిర్యాదు చేసామో అక్కడ జీరో ఎఫ్.ఐ.ఆర్.గా నమోదు చేసి తరువాత సంబంధిత స్టేషన్ ఏదో తెలుసుకొని ఆ ఎఫ్.ఐ.ఆర్.ను ఆ స్టేషన్‌కు పోలీసులు బదిలీ చేయాలి. ఇంకా చెప్పాలంటే ఏ పరిధిలోతో తెలిసినా సరే మనం ఫిర్యాదును వేరే స్టేషన్‌లో చేసి జీరో ఎఫ్.ఐ.ఆర్. చేయండి అని అడిగితే అక్కడ నమోదు చేయాల్సిందే. ఇది నియమం. మాపరిధి కాదు. అని ఏ పోలీసు స్టేషనూ అనడానికి వీలులేదు. విచిత్రం ఏమిటంటే జీరో ఎఫ్.ఐ.ఆర్. గురించి నిజానికి ప్రజల కంటే ముందు పోలీసు ఆఫీసర్లే తెలుసుకోవాలి.

**శ్రీ నిస్సి జాన్‌పాల్**
మండల ఛైర్మన్,
పులివెందుల
హెచ్.ఆర్.పి.సి.ఐ.



# తెలుగు రాష్ట్రాలలో అవినీతి కేంద్రాలు ఇవే...? జాగ్రత్త...!

తెలుగు రాష్ట్రాలలో అవినీతి కేంద్రాలు పోలీసు,రెవెన్యూ, మునిసిపాలిటీలే ఎక్కువ అవినీతి కేంద్రాలు. తెలుగు రాష్ట్రాలలో అవినీతి తారా స్థాయికి చేరిపోయింది. కాని దానిని పట్టించుకొనే నాదుడు లేదు. అవినీతిని నిరోధించే కార్యక్రమాలు ఎక్కడ జరగడం లేదు.ఎక్కడ అవినీతి కోసం స్పందించండి.లంచం అడిగితే మాకు ఫోన్ చెయ్యండి అనే బోర్డులు కానీ, అవగాహన కార్యక్రమాలు గాని తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ కనిపించవు. ఎవరైనా కంప్లైంట్ ఇస్తే తప్ప పట్టించుకోని పరిస్థితిలో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. దాని వల్ల ప్రతీ డిపార్ట్మెంట్ అవినీతి కేంద్రాలుగా మారిపోయాయి. ప్రతీ గవర్నమెంట్ ఆఫీసులో పెద్ద పెద్ద తిమింగలాలు కోరలు తీరి ఉన్నాయి. కానీ వాటిని నియంత్రించే పరిస్థితి,శక్తి,సామార్థ్యం ప్రభుత్వ నియంత్రణ సంస్థలకు లేదు. దీనివల్ల పెద్దవారు,దనవంతులు సంతోషంగానే ఉన్నారు. ఇప్పుడున్న కరోనా కష్ట కాలంలో డబ్బులు చెల్లించలేక ,వారికి కావలసిన దానిని పొందుకోలేక పేదలు నిట్టూర్పు విడుస్తున్నారు. ఉదా:-ఎంఆర్వో ఆఫీసులో లీగల్ హైర్ సర్టిఫికేట్ పొందాలంటే కనీసం 2వేల నుండి 5వేలు ఇస్తే గాని అది పొందడం చాలా కష్టం. ఇక తెలంగాణలో చెప్పనవసరం లేదు. 2.పోలీసు స్టేషన్లలో మరి దారుణం.సి.ఐ నుంచి క్రింది కేడర్కు సంబంధించిన వారి వల్లనే దోపిడి విపరీతం జరుగుతుంది. (ఇందులో కొంతమంది మాత్రమే అందరూ కాదు) సరిహద్దుల గొడవల దగ్గర నుండి ఫ్యామిలి కేసుల వరకు అంతా డబ్బే. ఎవరు డబ్బు ఎక్కువ ఇస్తే వారికి న్యాయం లేదా వారిపై చర్యలు. ఇక ట్రాఫిక్ అంతా ఒక ఆట. వాహనదారుడికి తన వాహనం ఎక్కడ పెట్టాలో తెలియదు. ఎందుకంటే ఎక్కడ నో పార్కింగ్ బోర్డులు ఉండవు. బోర్డులు పెట్టరు. కానీ వాహనం ఎక్కడ పెట్టినా పోలీసు తన చేతిలో ఉన్న సెల్ఫోన్తో ఫోటో క్లిక్ మనిపించి వెళ్ళిపోతాడు. ఒకవేళ ప్రశ్నిస్తే ఇక్కడ పార్కింగ్ చెయ్యకూడదు అంటాడు. ఇక్కడ పార్కింగ్ చేయ్యకూడదని బోర్డు లేదు కాబట్టి ఇక్కడ పార్క్ చేసాను అంటే వెళ్ళి నీ పనిచూసుకో అంటాడు. ఇలా అన్యాయంగా ఫైన్వేయుట ద్వారా రోజుకి వేలలో వాహదారులు జేబులు లూటీ అయిపోతున్నాయి. అంతేకాదు బళ్ళు ఆపుతారు హెల్మెట్ లేదు,ఇన్సూరెన్సులేదు, పొల్యూషన్లేదు అన్ని ఉంటే 100 ఇచ్చి వెళ్ళు ఇదే ట్రాఫిక్ రూల్స్. అలాగే మునిసిపాలిటీలలో హెల్త్,ప్లానింగ్ సెక్షన్లలో అవినీతి తిమింగలాలు ఎక్కువైపోయాయి. ప్రశ్నించేవారులేక, ఒకవేళ ప్రశ్నించిన దానిపై స్పందించేవారులేక, ఎవరికి చెప్పుకోలేక, ఏమిచేయ్యలేక, అవసరాన్ని అసరాగా చేసుకుని వసూళ్ళకు పాలుపడుతున్నారు. కష్టపడిన కష్టార్జితం ఊరకనే లంచాల రూపంలో అవినీతిపరుల జేబులు నింపుకొని, పేదల జీవితాలను కొల్లగొడుతున్నారు. దీనిపై ఎక్కడ సరైనా నిర్దేశాలు లేవు.మార్గదర్శాలు లేవు.చర్యలు అంతకన్న లేవు. దేనికి బిల్లు ఉండదు. బిల్లు అడిగితే 500 రూ. కట్టాలి. లేదంటే 100 కట్టాలి. ఇది నేటి సమాన్యుడు ఎదుర్కొంటున్న దయనీయ పరిస్థితి దయచేసి రాష్ట్ర మంత్రులు,పోలీసు అధికారులు, దీనిపై సరియైన రీతిలో చర్యలు తీసుకొని కట్టడి చేయకపోతే లేక,అవినీతి నిరోధక శాఖ దీనిపై దృష్టి సారించకపోతే పేదలు వారి జీవితాలు అంధకారంలోకి పోతాయి. ప్రభుత్వం ఎన్ని పథకాలు,ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు చేసిన పొందుకున్నది 30శాతం. లంచలా రూపంలో పోగొట్టుకుంటుంది 70శాతం. రాష్ట్రాలలో అవినీతిని రూపుమాపకపోతే దానివల్ల ప్రజల మనుగడ ప్రశ్నర్ధాకంగా మారిపోతుంది.



**శ్రీమతి వాసిరెడ్డి ప్రసన్న రాధిక**

నేషనల్ చైర్పర్సన్

ఉమెన్ & చైల్డ్ ప్రీవేనషన్ సెల్

# సంకెళ్ళు ఎప్పుడు వేస్తారు..?

**కాకినాడ,హ్యూమన్ రైట్స్,డిశంబర్,2024 :-** ఎవరినైనా అరెస్టు చేసినప్పుడు విచారణలో ఉన్న ముద్దాయిని కోర్టుకి తీసుకువచ్చినప్పుడు సాధారణంగా సంకెళ్ళు వేస్తారు. సంకెళ్ళు అసాధారణ పరిస్థితుల్లో తప్ప వేయకూడదు. అదే విధంగా అరెస్టు అనేది కూడా అత్యవసరమైనప్పుడు మాత్రమే వేయాలని సుప్రీంకోర్టు జోగిందర్కుమార్ కేసులో స్పష్టం చేసింది. అరెస్టు చేసే అధికారం ఉండటం ఒక ఎత్తు. దానికిగల కారణాలను చూపించడం మరో ఎత్తు. అధికారముందని అరెస్టు చేయడం కాదు. దాన్ని సమర్థించుకునేందుకు న్యాయబద్ధత కూడా ఉండాలి. వ్యక్తిని అరెస్టు చేసి బంధించడం అనేది ఆ వ్యక్తి ప్రతిష్టకి ఎంతో భంగం కలిగిస్తుంది. కాబట్టి ఆరోపణ రాగానే అరెస్టు చేయడం కాకుండా వివేచనతో ఆలోచించి తగు కారణాలు ఉన్నప్పుడు మాత్రమే అరెస్టు చేయాలి. రోటీన్ వ్యవహారం లాగా ఆరోపణ రాగానే వ్యక్తులని అరెస్ట్ చేయకూడదు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడటంలో పోలీసుల బాధ్యత ఎంతో ఉంది. సంతృప్తికరమైన కారణాలు ఉన్నప్పుడు హీనమైన నేరాలకు పాల్పడినప్పుడు మాత్రమే అరెస్టు చేయాలి.

# చట్టం ముందు అందరూ సమానమే అనే భావన ఇంగ్లీషు వాళ్ళ దగ్గరుండి వచ్చింది..!

**సమానత్వపు హక్కు - చట్టం ముందు అందరూ సమానులే :-** చట్టం ముందు అందరూ సమానులే. చట్టం అందరికీ ఒకే రకమైన రక్షణని కల్పించాలి. భారత భూభాగంలో ఏ వ్యక్తికీ ఈ హక్కుని రాజ్యం నిరాకరించడానికి వీల్లేదు. భారతదేశంలోని ప్రతి వ్యక్తికి సమానత్వపు హక్కుని రాజ్యాంగంలోని ఆర్టికల్14-18 అభయం ఇస్తున్నాయి. చట్టం ముందు అందరూ సమానులే అన్న సాధారణ సూత్రాన్ని ఆర్టికల్ 14విశరీకరిస్తుంది. అంతేకాదు వ్యక్తుల మధ్య సముచితంగాలేని వివక్ష వుండకూడదని కూడా చెప్తుంది. రాజ్యాంగంలోని భూమికలో పేర్కొన్న సమానత్వ భావనకి రూపకల్పన ఇచ్చే ఆర్టికలే 14,15 నుంచి 18 వరకు వున్న ఇతర ఆర్టికల్స్,ఆర్టికల్ 14లో వున్న సాధరణ సూత్రానికి ప్రత్యేకమైన భావనలు. మతం,జాతి,కులం,సెక్స్,జన్మించిన స్థలం కారణంగా ఎలాంటి వివక్ష వుండడాన్ని ఆర్టికల్ 15 నిషేదిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగాలలో సమాన అవకాశాలకి అభయం ఇస్తుంది. ఆర్టికల్ 16. అంటరానితనాన్ని రద్దుచేసి దాన్ని నేరంగా గుర్తిస్తుంది. ఆర్టికల్ 17. ఎలాంటి టైటిల్స్ వుండకుండా రద్దు చేస్తుంది ఆర్టికల్ 18. ఆర్టికల్ 14లోని చట్టం ముందు అందరూ సమానులే అన్న భావనని ఇంగ్లీషు వాళ్ళ దగ్గర నుంచి తీసుకోవడం జరిగింది. చట్టం అందరికీ ఒకే రకమైన రక్షణని కల్పించాలి. అనే భావన అమెరికన్ల నుంచి తీసుకోవడం జరిగింది. ఇవి రెండూ కూడా ఒకే రకంగా వున్నాయని అన్పిస్తుంది. కానీ వాస్తవానికి రెండు వేరువేరు అర్థాలనిస్తాయి. స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ వర్సెస్ డిమోమెన్ ఉపాధ్యాయ్ కేసులో న్యాయమూర్తి సుబ్బారావు ఈ విధంగా పేర్కొన్నారు. చట్టం ముందు అందరూ సమానులే అనే భావన వ్యతిరేకార్థంలో ఉన్నది. చట్టం అందరికీ ఒకే రకమైన రక్షణని కల్పించాలి. అనే భావన స్థిరమైన భావనలో ఉన్నది. మొదటి భావన ప్రకారం చట్టం ముందు అందరూ సమానులే అన్న అర్థాన్ని ఎవరూ కూడా ఎలాంటి ప్రత్యేకమైన విశేషాధికారాలు లేనవి అందరూ కూడా సాధారణ చట్టాల ప్రకారం అందరిని సమానంగా చూడడం జరుగుతుందని ప్రకటిస్తుంది. రెండవ భావన ప్రకారం ఒకే రకమైన స్థాయిలో ఉన్న మనుషులకి ఒకే రకమైన పరిస్థితులలో ఒక రకమైన రక్షణని కల్పించాల్సి వుంటుంది.(ఎఐఆర్1960సుప్రీంకోర్టు1134). సమానత్వపు హక్కు అనే భావన భారత పౌరులకి మాత్రమేకాదు. భారతదేశంలో వున్న ప్రతి వ్యక్తికీ వర్తిస్తుంది. వ్యక్తుల మధ్య సంపూర్ణమైన సమానత్వం అనేది భౌతికంగా సాధ్యంకాదు. ఒకే వర్గానికి చెందిన వ్యక్తులకి ఒకేరకమైన చట్టాన్నివ్వడమే ఈ చట్టంలో పేర్కొన్న సమానత్వానికి హక్కు. సమానంగా వున్న వ్యక్తుల మధ్య ఎలాంటి వివక్ష వుండకూడదన్నది ఈ ఆర్టికల్ ఉద్దేశ్యం. శ్రీ క్రిష్ణ వర్సెస్ దత్తా (ఎఐఆర్1953 నాగ్‌పూర్15)కేసులో నాగ్‌పూర్ హైకోర్టు ఈ విధంగా పేర్కొంది.

చట్టం ముందు అందరూ సమానులే అనే దానికి అర్థం - సమానులకి చట్టం సమానంగా వుండాలి. సమానంగా అందించాలి.

సముచితమైన వర్గీకరణని ఆర్టికల్ 14 ఆమోదిస్తుంది. అయితే ఆ వర్గీకరణ ఏకపక్షంగా లేక అస్పష్టంగా వుండకూడదు.



**శ్రీ హరికృష్ణ**
సౌత్ ఇండియా ఛైర్మన్
హెచ్.ఆర్.పి.సి.ఐ.

## లంచగొండి అధికారులకు శిక్ష పడాల్సిందే: సుప్రీంకోర్టు

హ్యూమన్ రైట్స్,న్యూఢిల్లీ,డిశంబర్,2024 :-అవినీతిమయ, లంచగొండి ప్రభుత్వ అధికారులను చట్టం ముందు బోనులో నిలబెట్టేందుకు మరింత కృషి జరగాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. లంచగొండి అధికారికి వ్యతిరేఖంగా నేరుగా సాక్ష్యాలు లేని సందర్భాల్లో ఇతరాత్ర సాక్ష్యాధారాలతో శిక్ష ఎలా ఖరారు చేయాలనే వాదనల సందర్భంగా సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాశనం పై విధంగా స్పందించింది. లంచం తీసుకున్న కేసులో అవినీతి ప్రభుత్వ అధికార అక్రమంగా లబ్ధి పొందాడనే బలమైన సాక్ష్యాలు, డాక్యుమెంట్లు లేకున్నా ఆ నేరంలో అతడికి ప్రమేయముందని తెలిపే నమ్మదగ్గ సాక్ష్యాలుంటే సరిపోతుందని, అతనిని దోషిగా నిర్ధారిస్తామని జస్టిస్ ఎస్ఏ నజీర్, జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ ఏఎస్ బోపన్న, .జస్టిస్ వి.సుబ్రమణియన్, జస్టిస్ బీవీ నాగరత్నల రాజ్యాంగ ధర్మాసనం వ్యాఖ్యానించింది. అవినీతి అధికారులకు శిక్ష పడేలా చేసేందుకు ఫిర్యాదుదారులు, ప్రభుత్వ లాయర్లు అంకింతభావంతో కృషిచేయాలని కోర్టు సూచించింది. లంచగొండి అధికారులను పక్కకు తప్పిస్తేనే అవినీతిరహిత పాలన సాధ్యమవుతుందని ధర్మాసనం పేర్కొంది. 'ప్రాథమిక, బలమైన సాక్షాలు, ఆధారాలు లేని పక్షంలో, ఫిర్యాదుదారులు, బధితుడు మరణించినా లేదా భయంతో ఫిర్యాదుదారు విచారణ సమయంలో సాక్ష్యం చెప్పలేకపోయినా నిందుతుడికి నేరంలో ప్రమేయముందని తెలిపే మౌఖిక, నమ్మదగ్గ ఇతరాత్ర సాక్షాలు ఉన్నా సరిపోతుంది. ఆ అధికారిని దోషిగా తేలుస్తాం. కేసు విచారణలో ప్రభుత్వ అధికారిని శిక్షించకుండా వదిలిపెట్టే ప్రసక్తే లేదు' అని కోర్టు వ్యాఖ్యనించింది. 'ఆ అధికారి లంచం అడగడానికి, లబ్ది పొందడానికి పూర్తి అవకాశం ఉందనేది మొదట నిరూపించగలిగితే చాలు' అని కోర్టు పేర్కొంది.


# సమాజంలో ప్రతి పౌరుడికి కొన్ని హక్కులు ఉంటాయి

**ప్రభుత్వ అధికారులు సక్రమంగా పౌరుల అవసరాలు తీర్చకపోతే అందుకు తగ్గ చర్యలు పౌరులే తీసుకోవచ్చు**

**ఒక్కసారి ఇది చూడండి**

ఈ మధ్య కొంత మంది మేము పలానా సర్టిఫికెట్ కోరుతూ రెవిన్యూకి పిర్యాదు చేసాం. పలునా డిపార్ట్మెంట్‌కి పిర్యాదు చేసాం కానీ పట్టించుకోవడం లేదు అని చెబుతున్నారు. అందుకే మీ అందరికి ఒక ముఖ్యమైన చట్టం కోసం చెబుదామనుకుంటున్నాను.

పౌర సేవా హక్కు పత్రం అనే చట్టం మనకు ఒకటి ఉంది. ఇది చాలా చాలా విలువైనది. ఉదాహరణకు మన విధిలో లైట్ వెలగడం లేదు. అప్పుడు మనం ఏం చేస్తాం అధికారులు కు చెబుతాం. వారు వినకపోతే కౌన్సిలర్‌కో చైర్మన్‌కో చెబుతాం. ఆయనా పట్టించుకోకపోతే ఎమ్మెల్యే కో, కలెక్టర్ కో, మంత్రికో చెప్పుకుంటాం. మరి వాళ్ళు కూడా పట్టించుకోకపోతే? అప్పుడు ఎమ్ చేయాలి. మన ఖర్మ ఇంతే అని సరిపెట్టుకోవాలా? అలాగే కొన్ని సమస్యలు చిన్నవిగా ఉంటాయి. ఇబ్బంది మాత్రం ఎక్కువగానే ఉంటుంది. ఎవరూ పట్టించుకోకపోతే ఏ కలెక్టర్ దృష్టికో తీసుకువేళదం అనిపిస్తుంది. మరలా అంతలోనే ఇంత చిన్న విషయం కలెక్టర్ వరకు తీసుకువెళ్లాలా అనిపిస్తుంది. అలాంటప్పుడు ఎమ్ చేయాలో అర్థం కాదు. వీటన్నింటికి ఒక పరిష్కారం ఉంది. అదే పౌర సేవా హక్కు పత్రం. ఈ చట్టాన్ని మనం వినియోగించుకోవాలంటే మనమంతా ఒక ముఖ్యమైన విషయాన్ని అలవాటుగా చేసుకోవాలి. మనం నోటి మాటగా పిర్యాదు చేయడం మానుకోవాలి. కాగితంపై సమస్యను రాసి దాన్ని అధికారులకు ఇచ్చేటప్పుడు స్వీకృతి రసీదు తీసుకోవాలి. జిల్లా ఆఫీస్ మ్యానువల్ పేరా26 (ఏ) ప్రకారం ఏ ప్రభుత్వ ఉద్యోగికి అయినా మనం పిర్యాదు చేసినప్పుడు మనం కోరితే వారు తప్పనిసరిగా స్వీకృతి రసీదు ఇవ్వాలి. పోలీస్ వారైనా సరే ఇవ్వవలసి ఉంటుంది. అంటే మనం పిర్యాదు రాసిన తరువాత దాన్ని ఒక జిరాక్స్ తీసి అసలు కాగితాన్ని అధికారులకు ఇచ్చి జిరాక్స్ పేపర్‌పై ఐ రిసీవ్డ్ దిస్ కాపీ అని వారితో రాయించుకుని అధికారి/గుమస్తా ఎవరైతే వారితో సంతకం పెట్టించుకుని వారి హోదా వివరంగా రాసి రౌండ్ స్టాంప్ వేసి ఇవ్వమని అడగాలి. ఇప్పుడు మీరు అధికారికంగా ఒక పిర్యాదు చేసినట్లు లెక్క. నోటి మాటగా చెప్పినా లేదా కాగితంపై రాసి రిసీవ్డ్ కాపీ తీసుకోకపోయినా మీరు పిర్యాదు చేయనట్టే లెక్క.



**శ్రీ గురుమూర్తి**
ఎ.పి. స్టేట్ ప్రెసిడెంట్
హెచ్.ఆర్.పి.సి.ఐ.

# వ్యాక్సిన్ వేయించుకున్నారా..? మీ ప్రాణాలు ప్రమాదంలో ఉన్నట్లే..?

## వెంటనే డి-డైమర్ టెస్ట్ చేయించుకోండి

**హ్యూమన్ రైట్స్,లండన్,జూలై,2024:-**వ్యాక్సిన్ వేయించుకున్నారా..? మీ ప్రాణాలు ప్రమాదంలో ఉన్నట్లే..? ప్రస్తుతం ఈ వార్త ఇన్‌స్టాగ్రామ్‌లో,ఫేస్‌బుక్‌లో వైరల్‌గా మారింది. అవునండి..! కంగారు పడవలసిన అవసరం లేదు కానీ మీరు ప్రమాదంలోనైతే ఉన్నారు. కాబట్టి వెంటనే బ్లడ్ టెస్ట్ చేసే వారి దగ్గరకు వెళ్ళి డి-డైమర్ అనే టెస్ట్ చేయించుకుని మీ రక్తం యొక్క సాంద్రత ఎలా ఉంది..? పలుచగా ఉందా..? చిక్కబడిపోయిందా..? తెలుసుకుని వెంటనే డాక్టర్‌ని సంప్రదించండి. ఒకవేళ మీరు కనుక నిర్లక్ష్యం వహిస్తే దాని వలన మీరు మీకుటుంబ సభ్యులు చాలా నష్టపోయే పరిస్థితి ఉంది. కోవిడ్ వల్ల దాదాపు 7 లక్షల మంది చనిపోయారని అంచనా. అదే కోవిడ్ (కోవిషీల్డ్)వ్యాక్సిన్ వేసుకోవడం వల్ల 7శాతం మందిలో బ్లడ్ క్లాట్స్ ఏర్పడి హార్ట్‌ఎటాక్స్,వచ్చే ప్రమాదం ఉందని కోవిషీల్డ్ తయారి సంస్థ ఆస్ట్రాజెనెకా స్వయంగా కోర్టుకు తెలియజేసింది. నిజానికి యుకె కన్నా ఇండియాలో కోవిషీల్డ్ వ్యాక్సిన్ దాదాపు 90శాతం ప్రజలు వేసుకున్నారు. కానీ భారతప్రభుత్వం ఈ వ్యాక్సిన్ వలన ప్రమాదం లేదని చెప్తుంది. కానీ ఇండియాలో కోవిషీల్డ్ వేసుకున్న వారిలో అనేకమంది యువకులు బ్లడ్‌క్లాట్స్ అయి చనిపోయినవారు,బ్లడ్ బ్రెయిన్ క్లాట్స్ అయి హాస్పటల్ చికిత్స పొందినవారు, పొందుతున్నావారు అనేకమంది. కోవిషీల్డ్ వేసుకున్నవారిలో 7శాతం అంటే అందులో మీరు ఉంటే..? దయచేసి నిర్లక్ష్యం వద్దు. వెంటనే బ్లడ్ టెస్ట్ చేసుకుని డాక్టర్‌ని సంప్రదించండి. లేదంటే అది మీ ప్రాణాలకే ప్రమాదం.

# ఇటివలి జీవాయుధ దాడులు

ఇరవయ్యేళ్ల కిందట అల్-కాయిదా ఉగ్రవాద సంస్థ 2001 సెప్టెంబర్ 11న అమెరికాలోని ప్రపంచ వాణిజ్య కేంద్రం జంట సౌధాలను కూల్చివేసిన కొద్ది రోజులకే,అమెరికాలోని ఇద్దరు సెనేటర్లకు, కొన్ని వార్తాసంస్థలకు 'ఆంత్రాక్స్' సూక్ష్మజీవులతో కూడిన లేఖలు అందాయి. వాటి ప్రభావానికి ఐదుగురు మరణించగా, మరో పదిహేడు మంది తీవ్ర అస్వస్థులై ఆస్పత్రుల పాలయ్యారు. ఆ తర్వాత చికిత్సతో కోలుకున్నారు. దాదాపు ముప్పయ్యేళ్ల కిందట జపాన్‌లోని 'అవుమ్ షిన్రిక్యో' అనే ముఠా ఆంత్రాక్స్, బోటులినమ్ క్రిములను ఆయుధాలుగా వాడి తీవ్ర ప్రాణనష్టం కలిగించింది. ఈ సంఘటనల తర్వాత ఉగ్రవాద సంస్థలు జీవాయుధాలను ప్రయోగించిన దాఖలాలు ఇప్పటికైతే లేవు గాని, భవిష్యత్తులో ప్రయోగించబోవనే భరోసా మాత్రం ఏదీ లేదు. ఎవరైనా జీవాయుధాలను ఉద్దేశ్యపూర్వకంగా ప్రయోగించినా, భవిష్యత్తులో ప్రయోగించే ఉద్దేశ్యంతో వాటిపై జరిపే ప్రయోగాలు వికటించినా, 'కరోనా' వంటి మహమ్మారి రోగాలు ప్రపంచాన్ని ముంచెత్తే అవకాశాలు లేకపోలేదు.

# మహిళలు ఈ చట్టాలు మీ కొరకే....!

**గుంటూరు,హ్యూమన్ రైట్స్,డిశంబర్, 2024:–**సమాజంలో మహిళలు ఏదో ఒక సమస్యలతో సతమతమవుతుంటారు. భార్యభర్తల నుంచి ఉద్యోగి వరకు ఇలా ప్రతి విభాగంలో మహిళలపై కొందరు చిన్న చూపు చూడటం, మరికొందరు అవహేళన చేయడం, ఇంకొందరూ వేదింపులు గురిచేయడం వంటి రకరకాల వాటిబారిన పడి లోలోపల ఇబ్బందులు పడుతుంటారు. ఇలాంటి బాధిత మహిళలకు మన రాజ్యాంగం ఎన్నో చట్టాలు, ఐపిసి సెక్షన్లను కల్పించింది. వాటిపై సరైనా అవగాహన లేకపోవడం,ధైర్యంగా ఫిర్యాదు చేయకపోవడంతో నేటికి ఎందరో మహిళలు లోలోపల బాధపడుతూ మనోవేదనకు గురవుతున్నారు. మహిళలకు అండా ఉన్న చట్టాలు సెక్షన్లలో కొన్ని మీ కోసం.....

**సెక్షన్ 100:–** ఆత్మరక్షణ కోసం ఎదుటి వారిపై దాడి చేస్తే తప్పులేదు. ఆ సమయంలో సదరు వ్యక్తి చనిపోయినా శిక్షపడదు.

**సెక్షన్ 166(బి):–** ఈసెక్షన్ ప్రకారం బాధితురాలికి ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స ఇవ్వకపోతే సిబ్బంది యాజమాన్యం మీద కేసు వేయవచ్చు.

**సెక్షన్ 354 :–** స్త్రీ శరీరాన్ని లైంగిక ఉద్దేశ్యంతో చూసినా,తాకినా,అవమాన పరిచినా, అనుమతి లేకుండా ఫోటో,వీడియో తీసినా ఈ సెక్షన్లు కింద ఫిర్యాదు చేయవచ్చు.

**సెక్షన్ 376 :–**18ఏళ్ళలోపు ఉన్న యువతితో సెక్స్‌లో పాల్గొంటే నేరం, ఒకవేళ ఆమె ఇష్ట ప్రకారమే చేసినా సదరు పురుషుడికి ఈ సెక్షన్ కింద ఏడేళ్ళు కఠిన కారాగారశిక్ష పడుతుంది.

**సెక్షన్ 376:–** వైద్యం కోసం వచ్చిన మహిళను లైంగికంగా వేదిస్తే ఈ సెక్షన్ కింద కేసు నమోదు చేయవచ్చు.

**సెక్షన్ 494 :–** భార్య ఉండగా మరోకరిని పెళ్ళి చేసుకోవడం నేరం. ఇందుకుగాను సంబంధిత వ్యక్తికి ఏడేళ్ళు జైలు ఖాయం.

**సెక్షన్ 498(ఎ):–** వివాహితను ఆమె భర్తగానీ, భర్త బందువులుగానీ శరీరకంగా, మానసికంగా హింసించినా, అందుకు ప్రేమించినా, ప్రోత్సహించినా ఈ సెక్షన్ కింద కేసు వేయవచ్చు కనీసం మూడేళ్ళు జైలు శిక్షతో పాటు జరిమానా కట్టాల్సి వస్తుంది.

**సెక్షన్ 509 :–** మహిళలతో అవమానంగా మాట్లాడినా, వేధించేలా సైగలు చేసినా ఈ చట్టం ప్రకారం శిక్షకు అర్హులు.

**సెక్షన్ 294 :–**రోడ్లు మీద నడుస్తుంటే, బస్టాఫ్ లు ఇంకెక్కడైనా ఒంటిరిగా ఉన్నప్పుడు అసభ్యంగా పాటలు పాడుతూ ఎవరినైనా ఇబ్బంది పెడితే ఈ సెక్షన్ ప్రకారం వారిపై కేసు నమోదు చేయవచ్చు. జరిమానతోపాటు కనీసం మూడు నెలలు జైలుశిక్ష కూడా పడుతుంది.

**సెక్షన్ 499:–** ఫోటోలు మార్ఫింగ్ చేసి ఇబ్బందికరంగా ఇంటర్నెట్‌లో పెడుతున్న ఘటనలు ఈ మధ్య బాగా వెలుగు చూస్తున్నాయి. ఇలాంటివి మీకు ఎదురైతే ఈ సెక్షన్ ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నేరం రుజువైతే సదరు వ్యక్తికి రెండేళ్ళు జైలు శిక్ష పడుతుంది.

**సెక్షన్ 366:–** స్త్రీలు బాలికలను బలవంతంగా ఎత్తుకెళ్ళి పెళ్ళి చేసుకుంటే పదేళ్ళు జైలు శిక్షతోపాటు జరిమానా కూడ పడుతుంది.




**శ్రీమతి శైలజరెడ్డి**
ఎ.పి. స్టేట్ చైర్‌పర్సన్ ఉమెన్ సెల్
హెచ్.ఆర్.పి.సి.ఐ.


# జీవాయుధాలు కలిగించే నష్టాలు

- జీవాయుధాలు మనుషులకు మాత్రమే కాదు. భూమ్మీద నివసించే పశుపక్ష్యాదులకు, వృక్షజాతులకు తీరని నష్టాన్ని కలిగించగలవు.
- జీవాయుధ ప్రయోగం జరిగాక, అదేమిటో గుర్తించే లోగానే జరగరాని నష్టం జరిగిపోతుంది.
- జీవాయుధ ప్రయోగాల వల్ల తీవ్రస్థాయిలో ప్రాణనష్టం జరగడమే కాకుండా, ఆర్థిక వ్యవస్థలు కోలుకోలేని రీతిలో దెబ్బతింటాయి.
- జీవాయుధాల వల్ల సంభవించే పర్యావరణ నష్టాలు కరువు,కాటకాలకు దారితీస్తాయి. శాస్త్ర పరిశోధనల సాయంతో వాటిని నిర్వీర్యం చేసినా, పర్యావరణానికి అప్పటికే వాటిల్లిన నష్టాన్ని భర్తీ చేయడానికి దశాబ్దాలు పట్టినా ఆశ్చర్యపొనక్కర్లేదు.
- మనుషులకు, పశుపక్ష్యాదులకు తీవ్రస్థాయిలో ప్రాణనష్టం కలిగించే ఉద్దేశంతో జీవాయుధాలతో జరిపే దాడులను 'సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) బయోటెర్రరిజం' గా నిర్వచించింది.
- బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ వంటి సూక్ష్మజీవులు, అవి కలిగించే రోగాలు మానవాళికి కొత్త కాదు. అయితే, ఆధునిక శాస్త్రపరిజ్ఞానాన్ని ఆసరా చేసుకుని,వీటికి కృత్రిమంగా జన్యుఉత్పరివర్తనలు జరిపే అవకాశాలు ఉండటం అందోళనకరం. మరింత నష్టాన్ని కలిగించేలా వీటికి జన్యుఉత్పరివర్తనలు జరిపి ప్రయోగిస్తే, అప్పుడు జరగబోయే నష్టం అంచనాలకు అందదు..

# ఎస్.సి,ఎస్.టి. ఎట్రాసిటి కేసులను ఎలా నమోదు చేయాలి...?

**కాకినాడ,హ్యూమన్‌రైట్స్,డిశంబర్,2024:-**ఎస్.సి, ఎస్.టిలపై జరిగే అత్యాచారాలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. పల్లెల్లోనే కాదు పట్టణాలలో విద్యార్థులు, ఉద్యోగులు,వ్యాపారులు మరియు సామాన్య ప్రజలు ఎంతో వివక్షకు, ఎన్నో అవమానాలకు గురవుతున్నారు. అటువంటి అన్యాయానికి, దోపిడికి,దాడులకు గురైనవారు మీకు తెలిసినా... లేక మీరే అత్యాచారాలకు,అవమానాలకు గురై స్థానికంగా పోలీసుల నుండి,కానీ న్యాయవ్యవస్థ నుండి సత్వర న్యాయం జరుగకపోయినా వెంటనే జాతీయ ఎస్సి కమీషన్ వారి ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయండి. 1800118888. ఇది ఉచితం. (గమనిక: ఇది జాతీయ ఎస్సి కమీషన్ ఢిల్లీ. కనుక ఇక్కడకు ఫోన్ చేయ్యలంటే ఇంగ్లీషు కాని,హిందీలో కాని మాట్లాడవలసి ఉంటుంది.) తరువాత ఈ క్రింద చెప్పిన విధంగా చెయ్యండి.

ముందుగా ఒక లాయర్ ద్వారా మీ సమస్యను వివరించి, లాయర్‌చేత కేసు రాయించి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సి,ఎస్టి ఎట్రాసిటి కేసు పెట్టి, రసీదు తీసుకోవాలి. కేసు కట్టినా, కట్టకపోయినా రసీదు ఉండాలి. ఇంటర్‌నెట్ ద్వారా ఎస్సి,ఎస్టి ఎట్రాసిటిస్ ట్రాకింగ్ అండ్ మైనారిటి సైట్‌ను ఓనెన్ చేయగా.. ఇది న్యూ కేస్ లేక పాత కేసు అని వివరాలు అడుగుతుంది. ఆవిధంగా మీరు టిక్ పెట్టుకుంటూ వెళ్ళాలి. మీరు పెట్టిన కేసు రిసీప్ట్ మరియు ప్రతిని కూడా అప్ లోడ్ చెయ్యాలి. ఎవరెవరికి ఈ కేసు పంపాలో అడుగుతుంది. డి.జి.పి,ఎస్.పి,కలెక్టర్ అవన్నీ మీరు ఎంచుకొని ఆన్‌లైన్‌లో మీ కేసుని నమోదు చేయాలి. ఆన్‌లైన్‌లో మీరు పెట్టిన కేసు ప్రతిని నెంబర్ సేవ్ చేసి ప్రింట్ తీసి జాగ్రత్తగా ఉంచాలి. అప్పుడు మీ కేసుని జాతీయ మీడియా చూస్తుంది. నేషనల్ ఎస్సి,ఎస్టి కమీషన్‌తో బాటు,జాతీయ మానవహక్కుల సంఘం, జాతీయ దళిత సంఘాలు స్పందించి, వివరణ అడుగుతాయి. అప్పుడు మీ రాష్ట్ర డిజిపి,ఎస్పీ, మీ పోలీస్ స్టేషన్ ఎస్.ఐని వివరణ అడిగి మీ కేసు విచారణ స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, మీ కేసు విచారణను వేగవంతం చేస్తారు. ఈ విధంగా ఖచ్చితంగా వివక్షకు,అన్యాయనికి గురైన బాధితులు మాత్రమే మీకు రాజ్యాంగం కల్పించిన ఈ యాక్ట్‌ను ఉపయోగించుకోగలరు.



**శ్రీ పి. రామచంద్రరాజు**
సౌత్ ఇండియా చైర్మన్
పబ్లిక్ రిలేషన్ సెల్
హెచ్.ఆర్.పి.సి.ఐ.

# మతం,జాతి,కులం,సెక్స్ జన్మించిన స్థలాల కారణంగా వివక్ష చూపడం నిషేధం..!

### ఏ కారణాలవల్ల దేశ పౌరుల పట్ల వివక్ష చూపడానికి వీల్లేదు

మతం,జాతి,కులం,సెక్స్ జన్మించిన స్థలాల కారణంగా రాజ్యం దేశ పౌరులకి వ్యతిరేకంగా వివక్ష చూపడానికి వీల్లేదు (1). మతం,జాతి,కులం,సెక్స్ జన్మించిన స్థలం కారణంగా భారతదేశ పౌరునికి ఈ క్రింది విషయాల్లో ఎలాంటి అనర్హత,నష్టం, పరిమితులుగానీ వుండటానికి వీల్లేదు. 1).పాపుల్లోకి, పబ్లిక్ రెస్టారెంట్లలోకి, హోటల్లోకి మరియు పబ్లిక్ వినోద స్థలాల్లోకి. 2).బావులను చెరువులను,స్నానాల ప్రదేశాలను,రోడ్లని,పబ్లిక్ ప్రదేశాల ఉపయోగించడంలో. అయితే అవి మొత్తంగానీ కొంతమేరకుగానీ రాజ్యం సొమ్ముతో నిర్వహిస్తున్నవైగానీ, సాధారణ ప్రజలకి అంకితమైనవిగానీ అయివుండాలి. స్త్రీలకుగానీ పిల్లలకుగానీ ఏవైనా ప్రత్యేక నియమాలను రాజ్యం రూపొందిచడాన్ని ఈ ఆర్టికల్‌లోని ఏ అంశం నిరోధించదు (3). సాంఘికంగా మరియు విద్యావిషయాలలో వెనుకబడిన తరగతులకి చెందిన పౌరులకిగానీ లేక షెడ్యూల్డ్ కులాల, తెగలకు చెందిన పౌరులకీ వాళ్ళ అభివృద్ధికోసం ఏమైనా ప్రత్యేకమైన నిబంధనల్ని రాజ్యం రూపొందించడాన్ని ఈ ఆర్టికల్‌గానీ లేక ఆర్టికల్ 29లోని ఉపనిబంధన(2)గానీ నిరోధించదు(4). ఆర్టికల్14లో పేర్కొన్న సాధారణ నియమానికి ఒక ప్రత్యేకమైన విషయానికి వర్తించే ఆర్టికల్.మతం,జాతి,కులం,సెక్స్ జన్మించిన స్థలాల కారణంగా వివక్ష చూపడాన్ని మాత్రమే ఈ ఆర్టికల్15లోని సబ్‌క్లాజ్1,2లు నిషేదిస్తాయి. క్లాజ్3,4లు పెరెండింటిలో చెప్పిన వాటికి మినహాయింపుని ఇస్తాయి. స్త్రీలకి, పిల్లలకి,సాంఘికంగా,ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకి షెడ్యూల్డు కులాలకి, తెగలపట్ల కొన్ని ప్రత్యేకతల్ని ఇవ్వడాన్ని ఆమోదిస్తుంది. ఈ హక్కులని ప్రతి వ్యక్తికి కాకుండా,భారతదేశ పౌరులకి మాత్రమే ఆర్టికల్ 15 అభయం ఇస్తుంది. స్త్రీలకి,పిల్లలకి ప్రత్యేకమైన రక్షణలకి ఆర్టికల్15(3) అభయం ఇస్తుంది. ఈ రకమైన రక్షణల్ని విశ్వజనీనంగా ఆమోదించారు. సాంఘికంగా మరియు విద్యా విషయాలలో వెనుకబడిన తరగతులకి చెందిన పౌరులకిగానీ షెడ్యూల్డ్ కులాల తెగలకు చెందిన పౌరులకి వాళ్ళ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన నిబంధనల్ని రూపొందించడాన్ని ఆమోదిస్తుంది. 1951లో రాజ్యాంగానికి చేసిన సవరణల్లో ఆర్టికల్‌ని పొందుపరిచారు. మిగతా వర్గాలతో సమానంగా ఈ వర్గాలు రావడానికి ఈ సబ్‌క్లాజ్ ఉపయోగపడుతుందని, ఇది జత చేయనట్లయితే వాళ్ళకి సమానత్వం రావడమనేది కలగానే మిగిలిపోతుందని భావించి ఈ నిబంధనని జతచేశారు.



**శ్రీ వై.వి. జగన్నాథరావు**
ఎ.పి. స్టేట్ చైర్మన్
హెచ్.ఆర్.పి.సి.ఐ.

# ఆర్థిక,సామాజిక మరియు సాంస్కృతిక హక్కుల వర్గీకరణ

1.ఆశావహం:,దీని అర్థం ఇవి ప్రభుత్వం ద్వారా కార్యశీలక హోదా పొందడం అవసరం ప్రభుత్వం కేవలం హక్కుల అతిక్రమణను నివారించాలి అనడానకి వ్యతిరేకంగా)2.వనరు - ప్రధానం - అంటే ఇవి ఖరీదైనవి మరియు అందించడం కష్టమైనవి. 3.ప్రగతిశీలం- అంటే ఇవి అమలు కావడానికి గణనీయమైన సమయం పడుతుంది.4.అస్పష్టం-అంటే వీటిని పరిమాణాత్మకంగా కొలవడం అసాధ్యం,మరియు ఇవి తగినతంగా లభించాయా అన్నది నిర్ణయిండం కష్టం. 5.సిద్ధాంతపరంగా విభాజ్యం..,రాజకీయం- అంటే దేనిని హక్కుగా చెప్పవచ్చు అన్న విషయంపై ఏకాభిప్రాయం ఉండదు. సామ్యవాదం,పెట్టుబడిదారీతనానికి విరుద్ధం.6.న్యాయపరిధిలో లేనివి - అంటే అవి అందించడం,లేదా వాటి అతిక్రమణను ఒక న్యాయస్థానంలో నిర్ణయించడం అసాధ్యం. 7.ఆశయాలు లేదా లక్ష్యాలు:-నిజమైన 'చట్టబద్ధమై' హక్కులకు విరుద్ధంగా చేసిన వర్గీకరణ ఇది.

## పౌర మరియు రాజకీయ హక్కుల వర్గీకరణ

1.నిరాశాజనకం-అంటే ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోకపోవడం ద్వారా వాటిని కాపాడుతుంది. 2.మూల్య రహితం, 3. తక్షణం-అంటే ప్రభుత్వం నిర్ణయించిన తక్షణమే అందించడం సాధ్యం. 4.నిర్దిష్టం - అంటే అవి అందించడం గురించి తెలుసుకోవడం మరియు వాటిని కొలవడం సులభం 5. సైద్ధాంతికం కానివి,మరియు రాజకీయం కానివి. 6.పెట్టుబడిదారీ. 7.న్యాయపరిధిలోనివి, 8.నిజమైన 'చట్టబద్ధమైన'హక్కులు.

## భావి తరాలకు కల్పించాల్సి మానవహక్కులు

1997లో యుఎన్ఈఎస్‌సిఓ భావితరం పట్ల ప్రస్తుత తరం యొక్క బాధ్యతల ప్రకటనను స్వీకరించింది. ఈ ప్రకటనలో పర్యావరణ రక్షణ, మానవ జన్యునిర్మాణం, జీవవైవిధ్యం,సాంస్కృతిక వారసత్వం,శాంతి,అభివృద్ధి,మరియు విద్య వంటి వివిధ రకాల విషయాలు ఉన్నాయి. ఈ పీఠికలో ప్రపంచ సాంస్కృతిక మరియు సహజ వారసత్వ పరిరక్షణ సమావేశం (యుఎన్ఈఎస్‌సిఓ 1972), వాతావరణ మార్పుపై ఐక్యరాజ్యసమితి నిర్మాణ సమావేశం మరియు జీవవైవిధ్యంబీపై సమావేశం (1992), పర్యావరణం మరియు అభివృద్ధిపై రియో ప్రకటన (పర్యావరణం మరియు అభివృద్ధిపై యున్ సమావేశం 1992). వియన్నా ప్రకటన మరియు కార్యాచరణ ప్రణాళిక (మానవహక్కులపై ప్రపంచ సమావేశం,1993). లాంటివి పొందుపరచబడ్డాయి. వర్తమాన మరియు భవిష్యత్తు తరాల కొరకు ప్రపంచ పర్యావరణ పరిరక్షణకు సంబంధించి 1990వ సం. నుండి స్వీకరించిన ఎన్నో యున్ జనరల్ అసెంబ్లీ నిర్ణయాలతో పాటుగా వివిధ అంతర్జాతీయ సాధనాలలో చెప్పబడిన భవిష్యత్తు తరాల పట్ల ప్రస్తుత తరాల బాధ్యతలను ఈ పీఠిక గుర్తు చేస్తుంది. కొన్ని ప్రత్యేక హక్కులను కూడా ఈ డిక్లరేషన్‌లో ప్రస్తావించడం జరిగింది. అవి 1.లెస్బియన్,గే,బైసెక్సువల్, ట్రాన్స్జెండర్(ఎల్‌జిబిటి) హక్కులు 2.వాణిజ్యం 3.నీరు, 4.నేరము శిక్ష, 5.భ్రూణ హక్కులు, 6.ప్రత్యుత్పత్తి హక్కులు, 7.ఐసిటి మరియు మానవహక్కులు.

## మీరు తెలుసుకోవాలని

# లెస్బియన్,గే,బైసెక్సువల్,ట్రాన్స్జెండర్ (ఎల్‌జిబిటి) హక్కులు

ఎల్‌జిబిటి హక్కులు అనేవి లైంగిక ధోరణి,లింగ ఆస్తిత్వం,లేదా లింగ వ్యక్తీకరణకు సంబంధించిన హక్కులు. 77 దేశాలలో స్వలింగ సంపర్కం అనేది నేరం, ఇందుకు వీటిలోని ఏడు దేశాలలో మరణశిక్ష విధిస్తారు. ముఖ్యంగా శారీరక లేదా మరణ దండన ఉండే దేశాలలో వ్యక్తిగత, అంగీకార, వయస్కుల లైంగిక సంబంధాలను చట్టబద్ధం చేయడం అనేది ఎల్‌జిబిటి మానవహక్కుల సమర్ధకుల ప్రధాన లక్ష్యం. ఇతర సమస్యలు ఈ క్రింద చెప్పబడ్డాయి. కానీ వీటికి మాత్రమే పరిమితం కావు. స్వలింగ సంబంధాలకు ప్రభుత్వ గుర్తింపు, ఎల్‌జిబిటి అమలు, లైంగిక ధోరణి మరియు సైన్యసేవ, వలస సమానత్వం, తారతమ్య- వ్యతిరేక చట్టాలు, ఎల్‌జిబిటి ప్రజలకు ప్రతిగా హింసతో కూడిన నేర చట్టాలు, స్త్రీ- స్వలింగ సంపర్క వ్యతిరేక చట్టాలు,మరియు స్వలింగ-కార్యకలాపాలకు సమాన అంగీకార వయస్సు. ఎల్‌జిబిటి హక్కులపై ఒక ప్రపంచ శాసనపత్రం 'యోగ్యకర్త విధానాలు ' 29 సూత్రాల పథకంగా చెప్పబడింది. దీని రచయితలు తాము అంతర్జాతీయ మానవహక్కుల చట్టం విధానాలను ప్రయోగిస్తారని, మరియు ఎల్‌జిబిటి ప్రజల అనుభవాలకు అనుగుణమైన పరిస్థితుల నుండి స్ఫూర్తిని పొందుతామని చెప్పారు. ఈ విధానాలను ఒక ఐక్యరాజ్యసమితి సభలో న్యూయార్క్‌లో నవంబర్ 7, 2007నాడు అర్జెంటినా, బ్రెజిల్ మరియు ఉరుగ్వే సహ-సమర్పణలో ప్రతిపాదించడం జరిగింది. ఈ విధానాలు హింస,నేర దృక్కోణం మరియు మరణ దండనపై దృష్టిపెట్టే ఫ్రెంచ్ ప్రతిపాదిత లైంగిక అస్తిత్వంపై యున్ ప్రకటనలపై ప్రభావం చూపాయని చెబుతారు, మరియు ఇందులో స్వలింగ వివాహం లేదా ఒక కుటుంబాన్ని ప్రారంభించే హక్కు గురించి వివరించలేదు. ఈ ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితి యొక్క 192 సభ్యదేశాలలో 67 అంగీకరించాయి. వీటిలో అన్ని ఈయు దేశాలు మరియు సంయుక్త రాష్ట్రాలు ఉన్నాయి. ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ఒక ప్రత్యామ్నాయ వాదనను సిరియా ప్రారంభించింది. మరియు అరబ్ సమాఖ్యలోని అన్ని 27 దేశాలు, అంతేకాక ఇరాన్ మరియు ఉత్తర కొరియాతో పాటుగా,దీనికి 57 సభ్యదేశాలు అంగీకారం తెలిపారు.

# మానవ హక్కుల కోర్టులు అవసరమా...?

కాకినాడ,హ్యూమన్ రైట్స్,డిశంబర్,2024 :-సుప్రీంకోర్టు కేసులు తెలుసుకోవడానికి ముఖ్యంగా మానవహక్కులకి సంబంధించిన వాటికి సంబంధించి న్యాయాధికారులకి ప్రత్యేకమైన కోర్సులను కూడా నడపాలని వివిధ హైకోర్టులని సుప్రీంకోర్టు ఆదేశించింది. అప్పుడే మానవహక్కులకి రక్షణ ఏర్పడుతుంది. మానవహక్కుల పరిరక్షణ గురించి పోలీస్ అధికారులకి కూడా కోర్సులను ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది.

## సంకెళ్ళు వేయడం రాజ్యాంగ విరుద్ధం

సంకెళ్ళు వేయడం రాజ్యాంగ విరుద్ధం. అది మానవహక్కుల ఉల్లంఘనే అవుతుంది. ఈ విధంగా సంకెళ్ళు వేసినప్పుడు మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చినప్పుడు ఆ వ్యక్తి మేజిస్ట్రేట్‌కి తెలియజేసి తగు చర్య తీసుకొమ్మని ఆదేశించవచ్చు. మానవహక్కుల కోర్టులలో కేసు దాఖలుచేయవచ్చు. మానవ హక్కుల కమిషన్‌కి ఫిర్యాదు చేయవచ్చు. హైకోర్టు సుప్రీంకోర్టులలో క్లెయిమ్ కోసం రిట్ దాఖలు చేయవచ్చు. అదే విధంగా సివిల్ కోర్టులలో నష్టపరిహారం కోసం దావా కూడా వేయవచ్చు. ఈ మానవహక్కులని న్యాయ వ్యవస్థ కాపాడుతుంది. సంకెళ్ళు వేయబడిన వ్యక్తి అతని గౌరవానికి భంగం కలిగిందని,అతని ప్రతిష్ట సంఘంలో దిగజారిందని ఆ వ్యక్తి కోర్టును ఆశ్రయిస్తే రాజ్యాంగ ప్రసాదించిన 14,19,21,ఆర్టికల్లోని హక్కుల భంగం వాటిల్లిందని కోర్టు ఖచ్చితంగా పోలీసుల దగ్గర నుండి నష్టపరిహారం ఇప్పిస్తుంది. 1992మార్చి2వ తేదీన నిలోలి గుప్తా విషయంలో హైకోర్టు పోలీసులకు 15వేలు నష్టపరిహారం ఇప్పించింది.

### అరెస్టు చేయాలంటే సంకెళ్ళు తప్పసరిగా వేయాల్సి వుంటుందా..?

అరెస్టు చేసినప్పుడు సంకెళ్ళు వేయాలని చట్టంలో ఎక్కడా పేర్కొనలేదు. ఇంతకీ అరెస్టు అంటే ఏమిటి..? అరెస్టు ఎలా చేస్తారు..? అరెస్టు అంటే ఏమిటో చట్టంలో ఎక్కడా నిర్వచించలేదు. ఒక వ్యక్తిని శారీరకంగా నిర్బంధించడం అతని కదలికలను నిలుపుదల చేయడాన్ని అరెస్టు అంటారు. అయితే ఈ అరెస్టు ఏదైనా నేరాన్ని చేశాడన్న బలమైన ఆరోపణలు ఉన్నప్పుడు గానీ లేక ఏదైనా ఖ్వాసీ నేర స్వభావం ఉన్న నేరాన్ని చేసినప్పుడు గానీ మాత్రమే చేయాల్సి ఉంటుంది. అప్పుడు మాత్రమే అది అరెస్టు అవుతుంది. (ఎఐఆర్1953 సుప్రీంకోర్టు10). అరెస్టు అంటే ఒక వ్యక్తి స్వేచ్ఛని నిలుపుదల చేయడం. అది కోర్టు ఉత్తర్వుల వల్ల కావొచ్చు. లేక అతని మీద ఆరోపించబడిన నేరానికి జవాబు చెప్పడానికి కావొచ్చు. అరెస్టు ఉద్దేశ్యం రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి అతనిపై ఉన్న క్రిమినల్ ఆరోపణలకు కోర్టులో జవాబు చెప్పడానికి,రెండు అతను ఏదైనా నేరం చేయకుండా నిరోధించడానికి. అరెస్టు శరీరాన్ని తాకడం ద్వారా నిర్బధించడం ద్వారా చేయవచ్చు. అయితే నిన్ను అరెస్టు చేస్తున్నాను అని మాటల ద్వారా చెప్పాల్సి ఉంటుంది. మాటల ద్వారా గానీ చర్యల వల్లగానీ అధీనతని ఒప్పుకున్నప్పుడు అరెస్టు పూర్తయినట్లు భావించబడుతుంది.


**శ్రీమతి అన్నపురెడ్డి రేణమ్మ**
కన్సల్‌టెన్సీ ఛైర్‌పర్సన్,
ఉమెన్ సెల్,
వైఎస్సార్ కడప జిల్లా
హెచ్.ఆర్.పి.సి.ఐ.



# సమాచార హక్కు మరియు ప్రజా సంస్థల బాధ్యతలు

సమాచార హక్కు చట్టం 2005 సంవత్సరపు 22వ చట్టం. సమాచార హక్కు:- ఈ చట్టంలోని నియమాల ప్రకారం పౌరులందరికి సమాచార హక్కు ఉంటుంది. దాదాపు 70దేశాల్లో సమాచార హక్కు చట్టాలున్నాయి. అందులో 27 దేశాల్లో సమాచార హక్కు ప్రాథమిక హక్కు. వాటి రాజ్యాంగాలలోనే సమాచార హక్కును పొందుపర్చారు. దాదాపు అన్ని రాజ్యాంగాలలో 'భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ'తోపాటే 'సమాచార స్వేచ్ఛ' కూడా చేర్చబడి ఉంటుంది. అయితే ఈ విషయం స్పష్టంగా వ్రాయబడి ఉంటుంది. ఉదా:- ఫిన్లాండ్ రాజ్యాంగంలోని 12వ సెక్షన్ ఇలా ఉంటుంది. "ప్రతి పౌరునికి భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఉంటుంది. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ అంటే ఏ ఆటంకం లేకుండా సమాచారం చెప్పే హక్కు, పంచుకొనే హక్కు తీసుకొనే హక్కు". భారత రాజ్యాంగంలోని 19వ అధికారణం భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను ప్రసాదించింది. కానీ 'సమాచారం తీసుకొనే హక్కు' అనే పదాలు స్పష్టంగా వ్రాయబడలేదు. దాంతో 55 సంవత్సరాలు మనం సమాచార హక్కును ఉపయోగించలేకపోయాము. నిజానికి అలా వ్రాసినా, వ్రాయకపోయినా ప్రపంచంలోని రాజ్యాంగాలలో "భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ"అంటే అర్థం సమాచారం తీసుకొనే హక్కు అని కూడా భావించబడింది. దురదృష్టవశాత్తు నిరక్షరాస్యులైన ప్రజలు కాగితాలపై వ్రాయబడిన చట్టాలనే ఉపయోగించలేకపోయారు. ఇక వ్రాయని హక్కును ఇతర దేశాల, రాజ్యాంగాలతో పోల్చుకొని ఉపయోగించడం కలలోని మాట. సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని "సమాచార హక్కు రాజ్యాంగం ఇచ్చిన భావ వ్యక్తీకరణ స్వేచ్ఛలోని ముఖ్యమైన భాగం అని తెలిపింది.

**శ్రీ కె. రామ్‌కుమార్**
స్టేట్ జనరల్ సెక్రటరీ,
తెలంగాణా
హెచ్.ఆర్.పి.సి.ఐ.





# చరిత్ర చెప్పిన సత్యాలు

1 నిన్ను నిన్నుగా ప్రేమించే వ్యక్తిని ఎన్నటికి వదలకు
ఎందుకంటే.... ఏదో ఒకరోజు నికే తెలుస్తుంది
రాళ్ళను పోగుచేస్తూ వజ్రాన్ని కొల్పోయావని....!
2 నిన్ను నిన్నుగా నమ్మేవారికి ప్రాణం ఇచ్చేయ్
నిన్ను వదిలిపోయే వాళ్ళకి దారిని ఇచ్చేయ్
3 ఒక్క నిమిషంలో జీవితం ఏమి మారదు...
కాని...
ఆ ఒక్క నిమిషం ఆలోచించి తీసుకున్న నిర్ణయం
జీవితాన్నే మార్చేస్తుంది...!
4 జీవితమనే ఆటలో గెలుపుబాటన
సాగాలంటే...సంతోషంగా ఉన్నప్పుడు వాగ్ధానాలు
చెయ్యకు.
కోపంగా ఉన్నప్పుడు సమాధానం చెప్పకు.
5 నిరాశలో ఉన్నప్పుడు నిర్ణయాలు తీసుకోకు..!
తాళంతో పాటే తాళం చెవి కూడా తయారు
చేయబడుతుంది. ఒకటి లేకుండా రెండోది తయారు
కాబడదు.
అలాగే పరిష్కారం లేకుండా ఒక సమస్యను దేవుడు
6 సృష్టించే అవకాశమే లేదు.
తూటా కంటే శక్తివంతమైనది మాట ఒక్క మాటతో
సంబంధం తెంచుకోవచ్చు, ఒకే మాటతో లేని
7 బంధాన్ని పంచుకోవచ్చు.
మనిషి సమాజంలో సూదిలా బ్రతకాలి, కత్తెర లాగ కాదు.
సూది పని ఎప్పుడూ జోడించడమే, కత్తెర పని ఎప్పుడూ
విడదీయడమే, అందరిని కలుపుకుంటూ బ్రతకాలి.
8 కత్తెరలాగా విడదీస్తూ కాదు....
నీవు సంతోషంగా ఉన్నావంటే నీకు సమస్యలేవని
కాదు, వాటిని ఎదుర్కోగల శక్తి ధైర్యం నీకున్నాయని....

# నమ్మలేని నిజం

1. అడవి జంతువుల్లోకెల్ల ఒక్క ఏనుగు మాత్రమే తల మీద నిలబడగలగడం నేర్పవచ్చును.
2. ఏవిధంగా ఒక మనిషి చేతి వేలి ముద్ర మరో వ్యక్తితో సరిపోదో అలాగే రెండు జీబ్రాల శరీరంపైన ఉండే మచ్చలు ఒకేలా ఉండవు. ప్రతీ జీబ్రాకు మచ్చలు వేరువేరుగా ఉంటాయి.
3. శరీరంలోని కొన్ని నరాలు సెకనుకు 300 అడుగుల వేగంతో సందేశాలను ప్రసారం చేస్తే మరి కొన్ని సెకన్లకు 11-2 అడుగు చెప్పున మంద్రగతితో ప్రసారం చేస్తాయి.
4. మన శరీరం పెరిగే వయస్సుతోపాటు కాకుండా రోజు లెక్కన మారుతుంది. రాత్రంత విశ్రమించిన పిదప ఉదయం నిద్రలేవగానే మన శరీరం పొడవు పెరుగుతుంది. ఉదయం మొదలుకొని సాయంత్రం లోగా అంగుళంలో మూడు వంతులు ఒకొక్క పర్యయం అంతకంటే ఎక్కువ సంకోచిస్తుంది. ఒకవేళ పగలు ఎక్కువగా నడిస్తే అంగుళంలో రెండు, మూడు లేక నాలుగు వంతులకు సమానమైన ఎత్తు తరుగుతుంది. ఎత్తు తగ్గడం అన్నది వెన్నుముకలోని ఉపాస్థి సంకోచము.
5. వయస్కుడైన వ్యక్తి చర్మాన్ని ఒలిచి నేలమీద పరిస్తే అది 18 చ.అడుగుల స్థలాన్ని ఆక్రమిస్తుంది.
6. పరీక్షలలో తేలిందేమంటే నలుపు, పసుప్పచ్చ రంగుల మేళవింపు కన్నులకింపుగా వుంటుంది, త్వరగా దృష్టి నాకర్షిస్తుంది. తెలుపులో నలుపుది రెండవ స్థానం.
7. మొట్టమొదటి గడియారంలో 'హెయిర్ స్ప్రింగ్'ను పంది వెంట్రుకలతో తయారు చేసారు.
8. ఒక పెద్ద నీలం రంగు వేల్ (బ్లూ వేల్ ) చేప క్రొవ్వు నుండి 120 బ్యారల్స్ తైలాన్ని తీయవచ్చును.

# సూక్తులు :

స్నేహితుడిని నీ దు:ఖ సమయంలోను, యోధుడిని యుద్ధంలోను, భార్యను పేదరికంలోను, గొప్ప వ్యక్తిని అతని వినయంలోను పరీక్షించాలి.

ఓటమి లేనివాడికి అనుభవం రాదు, అనుభవం లేనివాడికి జ్ఞానం రాదు, గెలిచినప్పుడు పాఠాన్ని స్వీకరించు, ఎలా నిలదొక్కుకున్నావన్నది కావల్సింది. ఓడిపోయి విశ్రాంతి తీసుకుంటు నప్పుడు ఆ ఓటమి నేర్పిన 3 పాఠాన్ని చదువుకో గెలుస్తావు.

ఎవరికైనా ఉండేది రోజుకు 24గంటలే, గెలిచేవాడు ఆ 24గంటలూ కష్టపడుతుంటాడు. ఓడేవాడు ఆ 24గంటలూ ఎలా కష్టపడలా అని ఆలోచిస్తుంటాడు.

## డొమెస్టిక్ వయొలెన్స్ 2005 యాక్ట్ అంటే.....!

హ్యూమన్ రైట్స్,అమరావతి,డిశంబర్,2024: హింసలేని కుటుంబాలలో మహిళలు ఆనందంగా బ్రతకాలని రాజ్యాంగంలో మహిళా హక్కులకు సంబంధించి హామి ఉంది. పెళ్ళి కాని, పెళ్ళి అయ్యిన స్త్రీలు పెళ్ళిలాంటి బంధంలోన్న స్త్రీలకు గృహహింసల నుంచి రక్షణ కల్పించేందుకు ఏర్పాటు చేసిన చట్టమే. డొమెస్టిక్ వయోలెన్స్ 2005 యాక్ట్. (గృహ హింస నుంచి మహిళలకు రక్షణ చట్టం.)మహిళ మీద జరిగే అనేక హింసా రూపాలను గుర్తించిన ఏకైక చట్టం ఇది. శారీరక, మానసిక,ఆర్థిక,లైంగిక హింసల నుంచి స్త్రీలకు రక్షణ కల్పించి తగిన ఉపసమానాలను, పరిష్కారాలను ఇస్తుంది ఈ చట్టం. వీటిలో రాజ్యాంగం కల్పించిన చట్టాలు : వీటిలో సెక్షన్ 18: రక్షణ ఉత్తర్వులు హింసను ఆపాలని,హింసించే పనులు చేయరాదని మహిళ పనిచేసే చోటికి వెళ్ళరాదని, దారి కాచి వేదించరాదని,ఆమె నివసించే ప్రదేశానికి వెళ్ళి వేధించరాదని, ఇచ్చే ఉత్తర్వులే రక్షణ ఉత్తర్వులు. లేక ప్రొటెక్షన్ ఆర్డర్స్. సెక్షన్ 19:- మహిళలను ఇంటి నుంచి వెళ్ళగొట్టకుండా ఇచ్చే ఉత్తర్వులు. వీటినే రెసిడెన్షియల్ ఆర్డర్స్ లేక నివాస ఉత్తర్వులు అంటారు. సెక్షన్ 20:జీవన భృతికి సంబంధించిన ఉత్తర్వులు అంటే మెయిటెనెన్స్ ఆర్డర్స్. సెక్షన్ 21: మైనర్ పిల్లల ఆధీనపు ఉత్తర్వులు అంటే కస్టడీ ఆర్డర్స్. సెక్షన్ 22: నష్ట పరిహారపు ఉత్తర్వులు అంటే మానసికంగా వేధించినందుకు హింసించినందుకు పొందే కాంపెన్‌సేషన్ ఆర్డర్స్ గృహ హింస చట్టం,సివిల్ చట్టం, జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖవారిని సంప్రదించి అక్కడే ఫిర్యాదు నమోదు చేయించుకోవాలి. ప్రొటెక్షన్ ఆర్డర్స్ కేసును నమోదు చేయడంలో సహాయపడే కోర్టుకు పంపి విచారణ ప్రారంభం అయ్యేలా చేస్తారు. కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు దేనినైనా ప్రతివాదులు ఉల్లంగిస్తే అప్పుడు మాత్రమే క్రిమినల్ చర్యలు తీసుకొనేందుకు వీలుంటుంది. జైలు శిక్ష జరిమానా విధించవచ్చు.

**రెండో పెళ్ళి నేరమే...**భార్య బ్రతికి ఉండగానే ఆమెకు విడాకులు ఇవ్వకుండా రెండోపెళ్ళి చేసుకుంటే నేరం. దీనినే ఐపిసి సెక్షన్ 494 ప్రకారం బైగామి అంటారు. ఈ నేరానికి 7ఏళ్ళ జైలు శిక్షపడుతుంది. రెండవ పెళ్ళి చెల్లకుండా పోతుంది. అయితే మొదటి భార్యకు మగ పిల్లవాడు పుట్టలేదని మగ సంతానం కోసం రెండవ పెళ్ళి బలవంతంగా ఆమె దగ్గర అనుమతి తీసుకున్న ఇది బైగామి క్రింద నేరమే అవుతుంది. పైగా ఆ అంగీకారం, అనుమతి చెల్లవు.

## జీవాయుధ దేశాలు

దాదాపు పదహారు దేశాలు జీవాయుధాలను పోగు చేస్తుంటున్నట్లు 'న్యూక్లియర్ థ్రెట్ ఇనీషియేటివ్' (ఎన్‌టీఐ) సహ పలు అంతర్జాతీయ సంస్థలు చెబుతున్నాయి. ఎన్‌టీఐ సమాచారం మేరకు జీవాయుధ ప్రయోగాలు సాగిస్తున్న దేశాలు ఇవీ: కెనడా, చైనా, క్యూబా. ఫ్రాన్స్, జర్మనీ, ఇరాన్, ఇరాక్, ఇజ్రాయెల్, జపాన్. లిబియా, ఉత్తర కొరియా, రష్యా, దక్షిణాఫ్రికా, సిరియా, యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా, ఒకవేళ యుద్ధం ముంచుకొస్తే వీటిలో ఒక దేశం మరో దేశంపై జీవాయుధాలను ప్రయోగించే అవకాశాలను కొట్టిపారేయలేం. ఎన్‌టీఐ లెక్కల ప్రకారం ప్రపంచంలో అణ్వాయుధాలను కలిగి ఉన్న దేశాల కంటే జీవాయుధాలను కలిగి ఉన్న దేశాల సంఖ్యే ఎక్కువ. దేశాల మధ్య జరిగే యుద్ధాల్లో జీవాయుధాల ప్రయోగాల సంగతి ఎలా ఉన్నా, ఇవి ఉగ్రవాద బృందాలకు చేరితే, అవి బాంబులకు బదులుగా వరుసగా జీవాయుధాలతో దాడులకు తెగబడితే పరిస్థితి ఏమిటనేదే ప్రశ్న ! కొన్ని ఉగ్రవాద సంస్థలు ఇప్పటికే జీవాయుధ దాడులు కావడంతో స్వల్పనష్టమే తప్ప పెను ప్రమాదమేమి జరగలేదు.

## డిశంబర్ 10న హ్యూమన్ రైట్స్ దినోత్సవం

యు.ఎన్.ఓ. 10-12-1948న 'మానవహక్కుల ప్రకటన' వెలువరించింది. ఈ ప్రకటనను రూపొందించటంలో నోబెల్ శాంతి బహుమతి విజేత అయిన రీన్ కాసిన్ ప్రధాన పాత్ర పోషించాడు. ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిషన్ ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల అమలు తీరును పర్యవేక్షిస్తుంది. ఈ దినమును పురస్కరించుకొని ప్రతి సంవత్సరం డిసెంబర్10న హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనే సంస్థ తెలుగు రాష్ట్రాలలో స్వచ్ఛంగా పనిచేసిన వ్యక్తులను గుర్తించి వారిని ప్రోత్సహించే క్రమంలో వారి సేవలను కొనియాడుతూ హ్యూమన్ రైట్స్ మానవతా సేవా అవార్డులతో సన్మానిస్తుంది.


**ఎడిటోరియల్ బోర్డు**

**1.శ్రీ.తాళ్ళూరి ప్రసన్నకుమార్**
**ఛీఫ్ ఎడిటర్**
**2.శ్రీ.భమిడిపాటి శ్రీకృష్ణ**
**అసోసియేట్ ఎడిటర్,**
**3.శ్రీ.టి.కిరణ్**
**స్టేట్ బ్యూరో ఛీఫ్, తెలంగాణ**

**లీగల్ ఎడ్వయిజరీ బోర్డు**

**1.శ్రీ.టి.శశికుమార్**
**సుప్రీంకోర్టు అడ్వకేట్, తెలంగాణ**
**2.శ్రీ.నోముల ప్రసన్నకుమార్**
**హైకోర్టు, అడ్వకేట్ తెలంగాణ**
**3.శ్రీ నాగరాజు**
**హైకోర్టు అడ్వకేట్,ఆంధ్రప్రదేశ్**
**4.శ్రీ.రొబ్బా నానిబాబు**
**హైకోర్టు అడ్వకేట్,ఆంధ్రప్రదేశ్**



## Human Rights Protection Council of India

### హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (హెచ్‌ఆర్‌పిసిఐ)

**ఈ సంస్థ** సర్వీస్ ఓరియంటెడ్ వాలంటరీ ఆర్గనైజేషన్. ఈ సంస్థ కార్యకలాపాలు హ్యూమన్ రైట్స్‌పై అవగాహనకు సంబంధించిన సర్టిఫికేట్ కోర్సు, హ్యూమన్ రైట్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది, ఉచిత న్యాయ సలహాను ఇస్తుంది. ఇంకా ప్రజలకు అండగా అందుబాటులో ఉండేలా కృషిచేస్తుంది. ఈ సంస్థ మానవహక్కులపై పనిచేస్తూ సేవా కార్యక్రమాలైన అనాధపిల్లల శరణాలయాలు, బ్లడ్‌బ్యాంక్,కౌన్సిలింగ్ ద్వారా ప్రజలకు చేయూత నిస్తుంది..ఈ సంస్థ ప్రభుత్వానికి,డిపార్టుమెంట్‌కి వ్యతిరేకంగా పనిచేయ్యదు. కానీ న్యాయ కోసం ప్రశ్నించడంలో వెనుకాడదు. చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడదు.

గమనిక: ఈ సంస్థ ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రంలో పూర్తి స్థాయిలో తమ సేవా కార్యక్రమాలు నిర్వహించుటకు,అన్ని జిల్లాలో పనిచేస్తుంది.

ఈ సంస్థ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు హ్యూమన్ రైట్స్ మానవహక్కుల పరిరక్షణ పత్రిక ద్వారా పూర్తి వివరాలతో కూడిన సమాచారం మీకు అందిస్తుంది. **" మీ హక్కులకు భంగం కలిగితే సంప్రదించండి. హ్యూమన్ రైట్స్ అని ఎవరైనా బెదిరించిన,అధికారులు హెచ్‌ఆర్‌పిసిఐ ప్రతినిధులను,కించపరిచి,భయపెట్టిన వెంటనే తెలియజేయండి."**

**సంప్రదించాల్సిన సంస్థ ఫోన్ నెంబర్ 9505554666,WebSite:www.hrpcofindia.org**


# హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాల దృశ్యమాలిక






























# హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాల దృశ్యమాలిక


































# లైఫ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ (లండన్)

మన భారతదేశంలో మన శాస్త్రాల ప్రకారం 64 కళలు ఉన్నాయి. ఈ కళలలో ఎంతో మంది ప్రతిభ, పాండిత్యము, నైపుణ్యత కలిగి ఎంతో ప్రావీణ్యం పొందిన వారు ప్రతి గ్రామంలో వున్నారు. కానీ వారి ఆర్థిక పరిస్థితుల వల్లనో, లేక ప్రోత్సహించేవారు లేకనో ప్రతిభకు గుర్తింపు ఉంటుందని తెలియకనో చాలా మంది ప్రతిభ కలిగి స్త్రీ, పురుషులు వారి యొక్క నైపుణ్యం, ప్రతిభ ప్రపంచానికి తెలియకుండానే వారి ప్రతిభ మరుగున పడిపోతుంది. అటువంటి వారిని దృష్టిలో పెట్టుకుని నైపుణ్యం, ప్రతిభ కలిగిన వ్యక్తులను ప్రపంచం ముందు నిలబెట్టడానికి మీ ముందుకు వచ్చింది మన సంస్థ లైఫ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ (లండన్). మీకు తెలిసిన నైపుణ్యం, ప్రతిభ కలిగిన వ్యక్తులను మాకు తెలియజేయండి. భారతదేశానికి గొప్ప పౌరులను లైఫ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ (లండన్) ద్వారా అందిద్దాం.

WWW.lifebookofinworldrecord.com

Cell : 95055 54666, 82977 77899

# HUMAN RIGHTS

(MONTHLY MAGAZINE)

BHARAT AI TV

మన హ్యూమన్ రైట్స్ పత్రిక ద్వారా, మరియు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ ద్వారా గత 9 సంవత్సరాలుగా తెలుగు రాష్ట్ర ప్రజలకు సేవలందించి, ప్రజలకు హ్యూమన్ రైట్స్‌పై అవగాహన సల్పించి హక్కులు కోల్పోయిన వ్యక్తులకు వారి హక్కులపై అవగాహనతో పాటు న్యాయం జరిగేలా కృషి చేసి రాష్ట్ర ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశ్యంతో నూతనంగా ప్రాంభించబోతున్న మన భారత్ ఎ.ఐ. టి.వి.కి మీ అందరి సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నాము.

నూతనంగా తెలుగు రాష్ట్రాలలో అధికారాన్ని చేపట్టి ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న మన ప్రియతమ, అభిమాన నాయకులు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ **నారా చంద్రబాబు నాయుడు** గార్కి తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ **రేవంత్ రెడ్డి** గార్కి, ఆంధ్రరాష్ట్ర డిప్యూటీ సి.ఎం. శ్రీ **కొణిదల పవన్ కళ్యాణ్** గార్కి, ఆంధ్ర రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ **నారా లోకేష్** గార్కి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

భారత్ ఎ.ఐ. టి.వి.

వ్యవస్థాపకులు : **తాళ్లూరి ప్రసన్న కుమార్**

మరియు

డైరెక్టర్స్ : శ్రీహరికృష్ణ, శ్రీ వి. సుబ్రహ్మణ్యం చౌదరి
శ్రీ కాడి శ్రీనివాస్, శ్రీ అల్లు అప్పలరాజు,
శ్రీ బొద్ది శివకుమార్ వారి అభినందనలతో







www.bharathaitv.com | Bharat AI TV

# హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

## శుభాకాంక్షలు




ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన
చేసిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ
ఆంధ్ర ప్రజల అభిమానాన్ని మరింత పొందుతున్న
మా శ్రీ **నారా చంద్రబాబు నాయుడు** గార్కి
క్రిస్మస్ మరియు నూతన సంవత్సర సందర్భంగా
ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు

**తాళ్లూరి ప్రసన్న కుమార్**
నేషనల్ చైర్మన్ : హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా
మరియు
హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు
హ్యూమన్ రైట్స్ మానవ హక్కుల పరిరక్షణ (మాసపత్రిక)

www.hrpcotindia.org

# హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

## శుభాకాంక్షలు

తెలంగాణా రాష్ట్రంలో అపార రాజకీయ అనుభవం కలిగి
నిత్యం ప్రజలతో మమేకమై, ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి
నిత్యం ప్రజలతో, ప్రజల పక్షాన పోరాటం చేసి ప్రజల నాయకునిగా
గుర్తింపు పొంది ప్రజల మన్ననలతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా
బాధ్యతలు తీసుకున్న మా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఆఫ్ ఇండియా
అభిమాన నాయకులు శ్రీ **రేవంత్ రెడ్డి** గార్కి
తెలంగాణా ప్రజల అభిమాన నాయకునికి
ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు




**తాళ్లూరి ప్రసన్న కుమార్**
నేషనల్ చైర్మన్ : హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా
మరియు
హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు
హ్యూమన్ రైట్స్ మానవ హక్కుల పరిరక్షణ (మాసపత్రిక)

www.hrpcotindia.org